www.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

శనివారం 10- 5 - 2025 | సంపుటి : 21 | సంచిక : 233 | పేజీలు : 12 + 8 | వెల : రూ. 7/-

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## 11న ఎప్‌సెట్ ఫలితాలు



తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాల విడుదలకు ముహూర్తం ఖరారైంది. మే 11వ ఆదివారం ఉదయం 11 గంటలకు TG EAPCET ఫలితాలను సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు.

2వ పేజీలో..

TV3 CHANNEL

### జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇళ్లు..

-పొంగులేటి

2లో.

## శాంతిని కోరుకోవడమంటే..!

### పాక్‌తో ఉద్రిక్తతల వేళ.. నటి రష్మిక పోస్ట్



**హైదరాబాద్, (నినాదం):** శాంతిని కోరుకోవడమంటే.. హానిని అంగీకరించడం కాదని రష్మిక అన్నారు. భారత్– పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమైన నేపథ్యంలో ఆమె పోస్ట్ వైరల్‌గా మారింది. అన్యాయానికి బదులు తీర్చుకునే దేశాన్ని ప్రశ్నించవద్దంటూ తన ఇన్‌స్టా స్టోరీలో రాసుకొచ్చారు.

ఉగ్రవాదం నుంచి మనల్ని రక్షించుకునేందుకు చేసే పోరాటం యుద్ధం కాదు. ఈ పోరాటానికి మద్దతిచ్చే వారిని యుద్ధాన్ని కాంక్షించే వారిగా పేర్కొనొద్దు. దేశ భద్రత, న్యాయం కోసం ఆరాటపడే పౌరులు వారు. దూకుడు ధోరణి, అత్యవసర ఆత్మరక్షణకు మధ్య చాలా నైతిక భేదం ఉంటుంది. కుట్ర పూరితంగా జరిగిన ఉగ్రవాద చర్యల్లో అమాయకులు ప్రాణాలు కోల్పోయినప్పుడు.. దానికి ప్రతీకారం తీర్చుకోవడం అనేది బాధ్యతే అవుతుంది తప్ప.. అవకాశం కాదు. శాంతిని కోరుకోవ డమంటే అర్థం.. జరిగిన హానిని మౌనంగా అంగీ కరించడం కాదు. మనకు జరిగిన అన్యాయానికి బదులు తీర్చుకుంటున్న దేశాన్ని ప్రశ్నిం చొద్దు. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న వారిని ప్రశ్నించండని తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఎప్పుడూ సోషల్ మీడి యాలో యాక్టివ్‌గా ఉండే రష్మిక.. ఏప్రిల్ 22న పహల్గాంలో ఉగ్రదాడి జరిగినప్పుడు కూడా స్పందించారు. ఆవార్త విని తన హృదయం ముక్కలైందని తెలి పారు. బాధిత కుటుంబాలు ధైర్యంగా ఉండాలన్నారు. ఇక మరోవైపు పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకారంతీర్చుకుం టోంది. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో ఉగ్రస్థావరాలపై విరుచుకుపడింది.

## అల్లు అరవింద్ ఉదారత

### రక్షణ దళాలకు విరాళం ఇస్తామని వెల్లడి



**హైదరాబాద్, (నినాదం):** భారత్–పాక్ మధ్య చోటుచేసుకున్న తాజా పరిణామాలపై ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ స్పందించారు. భారత సైన్యానికి తమ మద్దతు ఉంటుందన్న ఆయన.. విరాళం కూడా ప్రకటించారు. తమ బ్యానర్‌లో తెరకెక్కి, శుక్రవారం విడుదలైన 'సింగిల్'సక్సెస్ మీట్‌లో మాట్లాడారు. ఆ సినిమా కలెక్షన్స్‌లో కొంత భాగాన్ని సైనికులకు అందజేస్తామన్నారు. మన సైనికులు దేశం కోసం పోరాడుతుంటే.. సినిమా విషయంలో మేం సెలబ్రేషన్స్ చేసుకోవడం సరికాదు అనిపించింది. సినిమాని ఆదరించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపేందుకే ఈ ప్రెస్‌మీట్ పెట్టాం. ఈ ఉద్రిక్త పరిస్థితులకు ముందు మేం ఈ మూవీ రిలీజ్ డేట్ ప్రకటించాం.

### చొరబాట్లకు యత్నించిన

# ముష్కరులు

### ఏడుగురిని కాల్చివేసిన భద్రతా బలగాలు

భారత సైన్యం కొడుతున్న దెబ్బలకు పాకిస్తాన్‌కు చుక్కలు కనిపిస్తున్నాయి. పాకిస్తాన్ పెంపుడు కుక్కలైన టెర్రరిస్టులను సైన్యం ఏరిపారేస్తోంది. తాజాగా భారత్‌లోకి చొరబడ్డానికి ప్రయత్నించిన 7 గురు టెర్రరిస్టులను బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ అంతం చేసింది. శుక్రవారం పాక్ రేంజర్ల సాయంతో 7 గురు టెర్రరిస్టులు జమ్మూకాశ్మీర్‌లోని సాంబ సెక్టార్‌లోకి చొరబడ్డానికి ప్రయత్నించారు. అప్రమత్తం అయిన బార్డర్ సెక్యూరిటీ- ఫోర్స్ వారిని కాల్చిపడేసింది. ఆపరేషన్ సిందూర్ కారణంగా 100 మంది దాకా -టెర్రరిస్టులు బలయ్యారు. దీంతో పాకిస్తాన్ తట్టుకోలేకపోయింది.

-న్యూఢిల్లీ, (నినాదం):



### ఉగ్రవాదాన్ని సహించేది లేదు

### భారత్, పాక్‌లు సంయమనంతో సాగాలి: చైనా

### భారత్–పాక్ మధ్య ఉద్రిక్తతలు

భారత్‌ను దెబ్బ తీయడానికి ప్రయత్నాలు మొదలుపెట్టింది. 15 చోట్ల సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు చేసింది. చైనా మిస్సైల్స్, డ్రోన్లతో రెచ్చిపోయింది. భారత సైన్యం వాటిని ధ్వంసం చేసి పడేసింది. ఈ నేపథ్యంలోనే మరోసారి లైన్ ఆఫ్ కంట్రోల్ పొడువునా పాకిస్తాన్ రేంజర్లు దాడులకు పాల్పడ్డారు. మిలటరీ స్టేషన్లను ఇతర నగరాలను టార్గెట్ చేస్తూ మిస్సైల్స్, డ్రోన్లను ప్రయోగించారు. భారత సైన్యం వారి ప్రయత్నాలను సమర్థవంతంగా తిప్పికొట్టింది.

4

### ఆర్మీ హెడ్ క్వార్టర్స్.. విమానాశ్రయాలు

## లక్ష్యంగా దాడులు

సరిహద్దుల వెంటనిరంతరంగా కాల్పులు

గురుద్వారాలపైనా దాడులు



02

సివిల్ విమానాల మాటున దాడులు

సామాన్యులు,


ఆధ్యాత్మిక కేంద్రాలే టార్గెట్లు

భారత్ కౌంటర్ దాడి..

ధ్వంసమైన ఓ రాడర్ వ్యవస్థ

### టర్కీ డ్రోన్లతో

## పాక్ టక్కరివేశం



400 డ్రోన్లతో 36 ప్రాంతాలను టార్గెట్

రైతులు, ప్రజలకు గుడ్ న్యూస్..

### ల్యాండ్ రికార్డ్స్ డిపార్ట్మెంట్

## మరింత బలోపేతం

### మంత్రి పొంగులేటి



**హైదరాబాద్,(నినాదం):** తెలంగాణ ప్రజలకు, రైతాంగానికి మెరుగైన సేవలను అందించడానికి రాష్ట్రంలో భూములకు సంబంధించి అనేక పంచా యితీలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో సర్వే, సెటిల్మెంట్, ల్యాండ్ రికార్డ్స్ డిపార్ట్మెంట్‌ను మరింత బలోపేతం చేస్తున్నామని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొ చ్చిన భూభారతి చట్టంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు భూమి సర్వే మ్యాపును జత పరచడం తప్పనిసరి చేసిన నేపథ్యంలో సర్వే విభాగం పాత్ర మరింత క్రియాశీలం కానుందన్నారు. భూభారతి చట్టంలో పేర్కొన్న విధంగా ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే ప్రస్తుతం ఉన్న 402 మంది సర్వేయర్లు సరిపోరని, మరికొంత మంది సర్వేయర్లు అవసరమవుతారన్నారు.

02

### పేదరికం లేని సమాజామే

## నా లక్ష్యం


### పేదలు పైకొచ్చేవరకు పోరాడుతా

అభివృద్ధి చెందిన వారు పేదలకు సాయపడాలి

పేదరికం చదువుకు అడ్డం కారాదన్నదే లక్ష్యం

హంద్రీనీవా పనులను పరిశీలించిన చంద్రబాబు

05



**అనంతపురం, (నినాదం):** పేదవాడు ఆకలితో ఉంటే సమాజానికి మంచిది కాదని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ఆర్థిక అసమానతలు తగ్గించడమే తమ ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు. పేదరికం వల్ల ఎవరికీ చదువుకోలేని పరిస్థితి రాకూడదని అన్నారు. అండదండలు లేక ఎంతో మంది యువత కూలీలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లాలో హంద్రీనీవా పనులను పరిశీలించిన సీఎం.. అక్కడ జరుగుతున్న పనుల తీరును గమనించారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన సభలో మాట్లాడుతూ.. సమాజాన్ని ఆసరా చేసుకొని బాగుపడిన వారు ఆలోచించాలి.

### డిఫెన్స్ ఫండ్‌కు

## నెల జీతం విరాళం

### సిఎం రేవంత్ రెడ్డి, భట్టి నిర్ణయం

### ఆలయాల్లో ప్రత్యేకపూజలకు కొండా ఆదేశం

**హైదరాబాద్, (నినాదం):** పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై సైనిక దాడి నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్ కీలక నిర్ణయం తీసుకుంది. నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు ఒక నెల వేతనం విరాళంగా ఇవ్వాలని నిర్ణయించారు. విరాళం ఇచ్చే విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చర్చించారు. సీఎం సూచన మేరకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీతో చర్చించి ఒక నెల వేతనాన్ని విరాళంగా ప్రకటించనున్నారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఒక నెల వేతనాన్ని విరాళంగా ప్రకటించాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ విజ్ఞప్తి చేసింది.




మన ఆర్మీ బలగాలు సరిహద్దులో పెద్ద ఎత్తున పోరాడుతున్న సమయంలో వారి క్షేమం కోరి అంతా పూజలు చేయడం సందర్భోచితమని మంత్రి కొండా సురేఖ అన్నారు. తీవ్రవాదాన్ని యావత్ భారతమంతా ఉక్కు పిడికిలితో ఎదుర్కొన్నదన్నారు. ఈ సమైక్యత దేశ భద్రత విషయంలో రానున్న రోజుల్లో కూడా ఉంటుందన్నారు. తీవ్రవాదం ఏ రూపంలో ఉన్నా.. ఎక్కడ ఉన్నా కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. మన దేశ పౌరుల మీద ఇటీవల కాశ్మీర్‌లో జరిగిన దాడికి నిరసనగా ఇండియన్ మిలటరీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ అందరూ స్వాగతిస్తున్నామన్నారు. తెలంగాణ మంత్రిగా కాదు, ఇంతటి గొప్ప దేశ పౌరురాలిగా ఈ చర్యపై చాలా సంతోషంగా భావిస్తున్నట్లు తెలిపారు. పుల్వామాలో మనం కోల్పోయిన వీర సైనికులను తిరిగి తీసుకురాలేమని.. వారి త్యాగం శాశ్వతమన్నారు. మనము నంత కాలం వారిని స్మరించుకుంటా మని అన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ తలెత్తి నిలిచిందన్నారు. ఏకత్వంతో, శక్తితో, నిశ్శబ్దమైన సంకల్పంతో మనల్ని ప్రపంచం నిలబెట్టిందని చెప్పుకొచ్చారు. ఇది కేవలం ప్రతిస్పందన కాదని.. ఒక ప్రతి సమాధా నమని వెల్లడించారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో చాలా మర్యాదగా ప్రవర్తించాల్సిన అవసరం ఉందన్నారు. తాము భారత ఆర్మీకి పూర్తి మద్దతుగా ఉన్నామని.. రానున్న రోజుల్లో కూడా ఉంటామన్నారు. అందుకే ఈరోజు తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గుడిలో, దేవాలయాలో ఆర్మీకి మంచి జరగాలని పూజలు చేస్తున్నామని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.



భారత ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావాలని మన రాష్ట్రంలో ఉన్న ప్రతి దేవాలయంలో పూజలు చేయాలని మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. ఇంతటి సంక్లిష్టమైన సమయంలో భారత ఆర్మీకి అంతా అండగా నిలవాల్సిన సందర్భ మన్నారు. పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ రెండో దాడి విజయవంతం అవడం హర్షిం చదగ్గ విషయమని అన్నారు.

### హైదరాబాద్ వేదికగా

## అతివల అందాల పోటీలు

### నేడు గచ్చిబౌలి స్టేడియంలో ప్రారంభం

తెలంగాణ సంస్కృతీ,సంప్రదాయాలకు పెద్దపీట

ఆకట్టుకోనున్న కళారూపాల ప్రదర్శనలు

రామాచారి బృందంతో అందెశ్రీ తెలంగాణ గీతాలాపన

ఇప్పటికే నగరానికి చేరుకున్నసుందరీమణులు

మిస్‌వరల్డ్-2024 క్రిస్టినాకు ఘనంగా స్వాగతం

Miss World 2025

మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ నగరం ముస్తాబైంది. శనివారం గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం వేదికగా పోటీలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన అందాల భామలు నగరానికి చేరుకున్నారు. 'మిస్ వరల్డ్– 2024' విజేతగా నిలిచిన క్రిస్టినా పిస్కోవా (చెక్ రిపబ్లిక్) శుక్రవారం వచ్చారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న క్రిస్టినాకు తెలంగాణ అధికారులు ఘనస్వాగతం పలికారు. కళాకారులు సంప్రదాయ రీతిలో ఆమెను స్వాగతించారు.

-హైదరాబాద్, (నినాదం)

02



### యుద్ధభూమిలో కన్నుమూసిన

## తెలుగువీరుడు

### నేలకు ఒరిగిన సత్యసాయి జిల్లాకు చెందిన మురళీ నాయక్

మురళీ కుటుంబానికి బాబు పరామర్శ

దేశం కోసం వీరమరణం పొందాడని కితాబు

కుటుంబానికి అండగా ఉంటామని భరోసా

తల్లిదండ్రుకలు పవన్ కళ్యాణ్ పరామర్శ



04


**అమరావతి, (నినాదం):** భారత్ – పాకిస్థాన్ యుద్ధ భూమిలో వీరమరణం పొందిన తెలుగు జవాన్ మురళీ నాయక్ కుటుంబాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోన్‌లో పరామర్శించారు. దేశ రక్షణలో పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం కల్లితండాకు చెందిన మురళీ నాయక్ ప్రాణాలు కోల్పోవడంపై ముఖ్యమంత్రి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మురళీ నాయక్ తల్లిదండ్రులు జ్యోతిబాయి, శ్రీరాం నాయక్‌లతో ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు. మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన మురళీ త్యాగాన్ని దేశమంతా గుర్తుపెట్టుకుంటుందన్నారు. 25 ఏళ్ల వయసులోనే దేశం కోసం అమరుడైన మురళీ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

### ఎపి మద్యం కుంభకోణం కేసు

### హైదరాబాద్‌లో

## సిట్ దాడులు

### నిందితుల ఇల్లు సోదా..నోటీసులు



2వ పేజిలో..

**హైదరాబాద్, (నినాదం):** ఏపీ మద్యం కుంభకోణం కేసులో సిట్ దూకుడు పెంచింది. ఒకేసారి హైదరాబాద్‌లో మెరుపు దాడులు చేశారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మాజీ కార్యదర్శి ధనుంజయ్ రెడ్డి, మాజీ పీఏ కృష్ణమోహన్ రెడ్డి, ఆయన కుమారుడు రోహిత్ రెడ్డి, భారతి సిమెంట్స్ డైరెక్టర్ బాలాజీ గోవిందప్ప ఇళ్లు, కార్యాలయాలపై సిట్ అధికారులు దాడులు చేశారు. హైదరాబాద్‌లో ఈ కేసు నిందితులైన కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయరెడ్డి, బాలాజీ గోవిందప్ప నివాసాలు, కార్యాలయాలకు వెళ్లిన సిట్ అధికారులు అక్కడ నోటీసులు జారీ చేశారు.

### కాంగ్రెస్ మాటలు విని

## ప్రజలు మోసపోయారు

### ముగ్గురు మంత్రులున్నా చేసింది శూన్యం

### దివాళాకోరు ముఖ్యమంత్రి రేవంత్

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**ఖమ్మం, (నినాదం):** కాంగ్రెస్ మాటలు విని రాష్ట్ర ప్రజలు మోసపోయారని, ఐదేళ్ల దీని ఫలితం అనుభవించాల్సిందేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లా తల్లాడ మండల పరిధిలోని మిట్టపల్లిలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రాయల వెంకట శేషగిరి కాంస్య విగ్రహావిష్కరణ సందర్భంగా హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. అధికార కాంగ్రెస్ పై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు విని రాష్ట్ర ప్రజలంతా మోసపోయారని, ఇప్పుడిప్పుడే ప్రజలు అర్థం చేసుకుంటున్నారని అన్నారు. మోసపూరిత హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇచ్చిన హామీలు అమలు కోసం నిరంతరం పట్టుబడుతామని స్పష్టం చేశారు.

2లో..

### ఐపీఎల్‌కు

## వార్ ఎఫెక్టు



- ఆటగాళ్ల భద్రతే ముఖ్యం
- లీగ్లో మిగిలిన మరో 12 ఆటలు
- పాక్ పీఎస్ఎల్ దుబాయికి తరలింపు

02

నినాదం
నిఖార్సైన జర్నలిజం
శనివారం । తెలంగాణ
10 మే 2025
www.ninadam.co.in

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
SHRIRAM Finance
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవెల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**లాంఛనప్రాయ స్వాధీనతా నోటీసు**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది: 13.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), భారత కంపెనీల చట్టము 1956 ప్రకారం ఒక కంపెనీగా రిజిస్టర్డ్ చేయబడి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సదరు సంస్థ యొక్క సమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు పరిపాలన కార్యాలయం: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, ఆరమ్ క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె-బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ, ముంబయి-400710 వారు దిగువ సంతకము చేసిన అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసులలోని దిగువ పట్టికలో తెలిపిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను కోరియున్నారు. కానీ సదరు రుణగ్రహీతలు రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు దిగువ వివరించబడిన ఆస్తిని 08.05.2025న లాంఛనముగా స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| 1) సయ్యద్ అబ్దుల్ అక్రమ్, తండ్రి: సయ్యద్ అబ్దుల్ సమద్, వయస్సు: 36 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: చిరునామా-1: ఇం.నెం. 7ఎండిసి/383, ఆర్‌సిఐ రోడ్, మెగా డ్రీమ్ సిటీ, మల్లాపూర్, బాలాపూర్, రంగారెడ్డి జిల్లా-500005, చిరునామా-2: నెం. 64, మెగా డ్రీమ్ సిటీ, మల్లాపూర్, స్ట్రీట్ నెం. 5, బాలాపూర్, రంగారెడ్డి జిల్లా-500005, బి/ఓ: "అక్రం కన్‌స్ట్రక్షన్స్" యొక్క యజమాని, నెం. 39, మెగా డ్రీమ్ సిటీ, బాలాపూర్ క్రాస్ రోడ్స్, సరూర్‌నగర్, రంగారెడ్డి, 9347700790. 2) షాజహాన్ సుల్తానా, భర్త అబ్దుల్ సమద్, వయస్సు: 54 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ప్లాట్ నెం. 7ఎండిసి/383, ఆర్‌సిఐ రోడ్డు, మెగా డ్రీమ్ సిటీ, మల్లాపూర్, బాలాపూర్, కేశవగిరి, రంగారెడ్డి జిల్లా-500005, 7780505763. 3) అబ్దుల్ సమద్, తండ్రి: అబ్దుల్ మదార్, వయస్సు: 65 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: చిరునామా-1: ప్లాట్ నెం: 7ఎండిసి/383, ఆర్‌సిఐ రోడ్, మెగా డ్రీమ్ సిటీ, మల్లాపూర్, బాలాపూర్, కేశవగిరి, సరూర్‌నగర్, రంగారెడ్డి జిల్లా-500005, 9052076039. 4) మొహమ్మద్ సలీం షేక్, తండ్రి: అబ్దుల్ ఖాదిర్ షేక్, వయస్సు: 43 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇం.నెం. 64, మెగా డ్రీమ్ సిటీ, మల్లాపూర్, బాలాపూర్, రంగారెడ్డి-500005, బి/ఓ: "సలీం ఫుట్ వేర్" యొక్క యజమాని, హసన్ నగర్, రాజేంద్ర నగర్, హైదరాబాద్, 9100505294. ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారు/చట్టబద్ధవారసులు | రూ. 34,28,399/- (రూపాయలు ముప్పై నాలుగు లక్షల ఇరవై ఎనిమిది వేల మూడు వందల తొంభై తొమ్మిది మాత్రమే) |

ATTAPTF2310280002 - స్థిరాస్తి యొక్క వివరణ: ఆస్తి యజమాని పేరు శ్రీమతి షాజహాన్ సుల్తానా, తనఖాపెట్టబడిన దస్తావేజు తేది: 28.10.2023, తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 12789/2023, చంపాపేట్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్టర్ చేయబడింది. తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద, బాలాపూర్ (గ్రా॥ & మం॥) వద్ద సర్వే నెం. 97లో 150 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 125.41 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 383లోని జి+1 భవనము, ఇం.నెం. 7ఎండిసి/383 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు వైపు: ప్లాట్ నెం. 384 ప్రస్తుతం: (పొరుగువారి ఇంటి ప్లాట్ 384), పడమర వైపు: ప్లాట్ నెం. 382, ఉత్తరం: ప్లాట్ నెం. 16సి, దక్షిణం: 30.0' వెడల్పు రోడ్డు.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఎస్ఎఫ్ఎల్ వారి అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తిని చట్టపరముగా లాంఛనముగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ నోటీసు స్వీకరణ తరువాత ఎస్ఎఫ్ఎల్ వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసులో రెఫర్ చేయబడిన పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకము ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట మరియు ఇతరత్రా లావాదేవీలు నిర్వహించుట/అన్యాక్రాంతం చేయుట నుండి రుణగ్రహీతలు లేదా ఎవరైన వ్యక్తులు నిషేధించబడినారు.

ప్రదేశం: రంగారెడ్డి
తేది: 09.05.2025
సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
SHRIRAM Finance
హెడ్ ఆఫీస్: లెవెల్-3, వోకార్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రాకుర్ల కాంప్లెక్స్, (బాంద్రా ఈస్ట్), ముంబయి-400051, టెలి: 022 4241 0400, 022 4060 3100, వెబ్‌సైట్: http://www.shriramfinance.in./auction.
బ్రాంచ్ ఆఫీస్ చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, నెం. 1-1-262/5, మొదటి అంతస్తు, ఎ ఎస్ రావ్ నగర్ రోడ్, శ్రీనివాస నగర్ కాలనీ, కుషాయిగూడ, హైదరాబాద్-500062.

**అమ్మకం గురించి తెలియజేస్తూ రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)**
**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8(6)**

దిగువవారికి, రుణగ్రహీతలు/హామీదారుల యొక్క వివరములు: 1. రుణగ్రహీత: నర్సింగ్ రావ్ మేకల తండ్రి మేకల లక్ష్మయ్య, వయస్సు: 55 సంవత్సరాలు, వృత్తి: కేబుల్ టీవి, బి నివాసం: ఇం.నెం. 10-123/1, జి.పి.ఎస్ స్కూల్ వెనుక, ఘట్‌కేసర్ గ్రా॥ & మం॥, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా-501301, ఫోన్: 9000266733. 2. సహ-రుణగ్రహీత/హామీదారు: శ్రీమతి ఎం. సుజాత భర్త నర్సింగ్ రావ్, వయస్సు: 41 సంవత్సరాలు, నివాసం: ఇం.నెం. 10-123/1, జి.పి.ఎస్ స్కూల్ వెనుక, ఘట్‌కేసర్ గ్రా॥ & మం॥, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా-501301, ఫోన్: 9391265551. 3. హామీదారు: శ్రీ జి. జ్ఞానేశ్వర్ యాదవ్ తండ్రి గొర్ల స్వామి యాదవ్, వయస్సు: 61 సంవత్సరాలు, నివాసం: ఇం.నెం. 7-153/8, రాం నగర్ కాలనీ, ఘట్‌కేసర్ గ్రా॥ & మం॥, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా-501301, ఫోన్: 9100752642. 2వ చిరునామా: నివాసం: ప్లాట్ నెం. 88ఎ, సన్‌షైన్ పార్క్, మాధవరెడ్డి కాలనీ, ఫేజ్-2, ఘట్‌కేసర్, మేడ్చల్-మల్కాజ్‌గిరి.

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ కు రావలసిన బకాయి వసూలు చేసుకునే నిమిత్తం ఖాతా నెం. KSHDATF1803200001 కలిగిన నర్సింగ్ రావ్ మేకల (రుణగ్రహీత)కి చెందిన ఆస్తి అమ్మకం.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, కుషాయిగూడ -బ్రాంచ్ వారికి రావలసిన బకాయి రూ. 33,41,641/- (రూపాయలు ముప్పై మూడు లక్షల నలభై ఒక్క వేల ఆరు వందల నలభై ఒక్కటి మాత్రమే)లను నిర్ణీత సమయంలోగా చెల్లించవలసిందిగా కోరుతూ 19.04.2022న డిమాండ్ నోటీసు జారీ చేసియున్నారు, మీరు సదరు నోటీసులో ఇచ్చిన సమయము లోపల చెల్లించడములో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడే చట్టములోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ ఆస్తులను అధీకృత అధికారి తేది: 06.08.2022న లాంఛనముగా స్వాధీనం చేసుకొనియున్నారు. సదరు సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్నప్పటికీ మీరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ కు చెల్లించవలసిన బకాయిలు చెల్లించలేదు. కావున ఆన్‌లైన్ విధానం ద్వారా ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజుల తర్వాత బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా క్రింద తెలిపిన ఆస్తిని అమ్ముటకు తప్పనిసరి అయినది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు మరియు ఆస్తి యొక్క రిజర్వు ధరతో పాటు ఇ-వేలం తేది మరియు సమయములను, ఇ-వేలం నిర్వహించుట గురించి మీకు విడిగా తెలియజేయబడును.

అందుచేత ఒకవేళ అమ్మకం నోటీసు ప్రచురణ తేదీ కంటే ముందుగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు చెందిన బకాయి మొత్తము, తదుపరి వడ్డీ, ధరలు, చార్జీలు మరియు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారిచే ఖర్చు చేయబడిన వ్యయములతో మీరు చెల్లించినచో, ఆస్తి అమ్మకం కొరకు ఎటువంటి తదుపరి చర్యలను చేపట్టరు మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్ణీత గడువులోగా మీ ఆస్తిని విడిపించుకొనవచ్చును.

ఆస్తి యొక్క షెడ్యూల్: (ఆస్తి యజమాని పేరు: నర్సింగ్ రావ్ మేకల, తనఖాపెట్టబడిన దస్తావేజు తేది: 22.03.2018, తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 2445/2018, ఘట్‌కేసర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్టర్ చేయబడింది). షెడ్యూల్-1: ఘట్‌కేసర్ సబ్ జిల్లా, రంగారెడ్డి జిల్లా, ఘట్‌కేసర్ గ్రామము, గ్రామ పంచాయతీ మరియు మం॥ వద్ద హుడాచే ఆమోదించబడిన "మారుతీ నగర్ కాలనీ"గా పిలువబడే లేఅవుట్ నందు సర్వే నెం. 572, 573, 574 భాగములోని బ్లాక్ నెం. 9లో 300 చ॥గ॥లు లేదా 250.83 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 128 తూర్పు భాగము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 135, పడమర: ప్లాట్ నెం. 128, ఉత్తరం: ప్లాట్ నెం. 133 మరియు 134, దక్షిణం: 30 అడుగుల వెడల్పు రోడ్డు.

షెడ్యూల్-2: ఘట్‌కేసర్ సబ్ జిల్లా, రంగారెడ్డి జిల్లా, ఘట్‌కేసర్ గ్రామము, గ్రామ పంచాయతీ మరియు మం॥ వద్ద హుడాచే ఆమోదించబడిన "మారుతీ నగర్ కాలనీ" గా పిలువబడే లేఅవుట్ నందు సర్వే నెం. 572, 573, 574 భాగము లోని బ్లాక్ నెం. 9,లో 94 చ॥గ॥లు లేదా 78.5 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 128 పడమటి భాగము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 128 తూర్పు భాగము, పడమర: ప్లాట్ నెం. 127, ఉత్తరం: ప్లాట్ నెం. 133, దక్షిణం: 30 అడుగుల వెడల్పు రోడ్డు.

గమనిక: "చెన్నైలోని NCLT వారి ఉత్తర్వుల ప్రకారం "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్"ను "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"తో విలీనం చేయబడింది. తదనంతరం 30.11.2022 నాటి పేరు మార్పు సర్టిఫికెట్ ఆఫ్ ఇన్‌కార్పొరేషన్ ప్రకారం 30.11.2022 నుండి "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చబడింది.

తేది: 28.04.2025
ప్రదేశం: మారేడ్‌పల్లి
సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
SHRIRAM Finance
హెడ్ ఆఫీస్: లెవెల్-3, వోకార్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రాకుర్ల కాంప్లెక్స్, (బాంద్రా ఈస్ట్), ముంబయి-400051, టెలి: 022 4241 0400, 022 4060 3100, వెబ్‌సైట్: http://www.shriramfinance.in./auction.
బ్రాంచ్ ఆఫీస్ చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇం.నెం. 23-74/2, 2వ అంతస్తు, మల్లారెడ్డి కాంప్లెక్స్, ఆర్ కె నగర్, రామచంద్ర థియేటర్ ఎదురుగా, మల్కాజ్‌గిరి, హైదరాబాద్-500047.

**అమ్మకం గురించి తెలియజేస్తూ రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)**
**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8(6)**

దిగువవారికి, రుణగ్రహీతలు/హామీదారుల యొక్క వివరములు: 1. రుణగ్రహీత: దయాకర్ రెడ్డి వెంకన్నగారి తండ్రి వెంకట్రాం రెడ్డి, వయస్సు: 54 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, కార్యాలయము: మెస్సర్స్ కామధేను డైరీ ఫామ్, భరత్ నగర్, గజ్వేల్ మం॥, మెదక్ జిల్లా, నివాసం: ఇం.నెం. 10-112/1, భరత్ నగర్, గజ్వేల్ మం॥, మెదక్ జిల్లా-502278, ఫోన్: 9666531166. 2వ చిరునామా: 1-108, దిలాల్‌పూర్, గజ్వేల్ మం॥, మెదక్ జిల్లా-502278. 3వ చిరునామా: నివాసం: కాసన్‌పల్లి గ్రా॥, చేగుంట మం॥, మెదక్ జిల్లా-502247. 2. సహ-రుణగ్రహీత/హామీదారు: వెంకన్నగారి సుధామ భర్త దయాకర్ రెడ్డి, వయస్సు: 47 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఇం.నెం. 10-112/1, భరత్ నగర్, గజ్వేల్ మం॥, మెదక్ జిల్లా-502278, ఫోన్: 9866208708. 2వ చిరునామా: 1-108, దిలాల్‌పూర్, గజ్వేల్ మం॥, మెదక్ జిల్లా-502278. 3వ చిరునామా: నివాసం: కాసన్‌పల్లి గ్రా॥, చేగుంట మం॥, మెదక్ జిల్లా-502247. 3. హామీదారు: కొలన్ లక్ష్మీ భర్త కొలన్ మహేందర్ రెడ్డి, వయస్సు: 50 సంవత్సరాలు, నివాసం: ఫ్లాట్ నెం. 401, సాయి రాం రెసిడెన్సీ, కార్తికేయ నగర్, నాచారం, ఉప్పల్, హైదరాబాద్-500076, ఫోన్: 8008800400.

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ కు రావలసిన బకాయి వసూలు చేసుకునే నిమిత్తం ఖాతా నెం. MALKATF1505290012 కలిగిన దయాకర్ రెడ్డి వెంకన్నగారి (రుణగ్రహీత)కి చెందిన ఆస్తి అమ్మకం.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, మల్కాజ్‌గిరి -బ్రాంచ్ వారికి రావలసిన బకాయి రూ. 1,34,30,243/- (రూపాయలు ఒక కోటి ముప్పై నాలుగు లక్షల ముప్పై వేల రెండు వందల నలభై మూడు మాత్రమే)లను నిర్ణీత సమయంలోగా చెల్లించవలసిందిగా కోరుతూ 10.11.2023న డిమాండ్ నోటీసు జారీ చేసియున్నారు, మీరు సదరు నోటీసులో ఇచ్చిన సమయము లోపల చెల్లించడములో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడే చట్టములోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ ఆస్తులను అధీకృత అధికారి తేది: 23.02.2024న లాంఛనముగా స్వాధీనం చేసుకొనియున్నారు. సదరు సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్నప్పటికీ మీరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ కు చెల్లించవలసిన బకాయిలు చెల్లించలేదు. కావున ఆన్‌లైన్ విధానం ద్వారా ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజుల తర్వాత బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా క్రింద తెలిపిన ఆస్తిని అమ్ముటకు తప్పనిసరి అయినది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు మరియు ఆస్తి యొక్క రిజర్వు ధరతో పాటు ఇ-వేలం తేది మరియు సమయములను, ఇ-వేలం నిర్వహించుట గురించి మీకు విడిగా తెలియజేయబడును.

అందుచేత ఒకవేళ అమ్మకం నోటీసు ప్రచురణ తేదీ కంటే ముందుగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు చెందిన బకాయి మొత్తము, తదుపరి వడ్డీ, ధరలు, చార్జీలు మరియు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారిచే ఖర్చు చేయబడిన వ్యయములతో మీరు చెల్లించినచో, ఆస్తి అమ్మకం కొరకు ఎటువంటి తదుపరి చర్యలను చేపట్టరు మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్ణీత గడువులోగా మీ ఆస్తిని విడిపించుకొనవచ్చును.

ఆస్తి యొక్క షెడ్యూల్: (ఆస్తి యజమాని పేరు: వెంకన్నగారి సుధామ, తనఖాపెట్టబడిన దస్తావేజు తేది: 30.05.2015, తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 2043/2015, రామాయంపేట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్టర్ చేయబడింది). మెదక్ జిల్లా, సంగారెడ్డి రిజిస్ట్రేషన్ జిల్లా, రామాయంపేట సబ్ జిల్లా, సంగారెడ్డి మం॥, చేగుంట, కాసనపల్లి గ్రా॥ ఖాతాలలో సర్వే నెం. 49/ఎఎ2లో ఎ. 0.14 1/2 గుంటలు, సర్వే నెం. 49/ఇ1లో ఎ. 0.07 1/2 గుంటలు, సర్వే నెం. 69/ఎలో ఎ. 0.10 1/2 గుంటలు, సర్వే నెం. 69/ఎఎలో ఎ. 0.29 1/2 గుంటలు మరియు సర్వే నెం. 70/ఎలో ఎ. 0.15 1/2 గుంటల నుండి ఎ. 0.04 గుంటలు, మొత్తం కలిపి ఎ. 1.26 గుంటల విస్తీర్ణము గల భూమి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కొనుగోలుదారు యొక్క వ్యవసాయ భూమి (చౌదరిగారి రాం రెడ్డి), పడమర: వెంకన్నగారి దయాకర్ రెడ్డి యొక్క వ్యవసాయ భూమి, ఉత్తరం: వి. సుధామ యొక్క వ్యవసాయ భూమి & చంద్రాయపేట గ్రా॥ సరిహద్దు, దక్షిణం: కొనుగోలుదారు యొక్క వ్యవసాయ భూమి (చౌదరిగారి రాం రెడ్డి).

గమనిక: "చెన్నైలోని NCLT వారి ఉత్తర్వుల ప్రకారం "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్"ను "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"తో విలీనం చేయబడింది. తదనంతరం 30.11.2022 నాటి పేరు మార్పు సర్టిఫికెట్ ఆఫ్ ఇన్‌కార్పొరేషన్ ప్రకారం 30.11.2022 నుండి "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చబడింది.

తేది: 28.04.2025
ప్రదేశం: మారేడ్‌పల్లి
సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

# టర్కీ డ్రోన్లతో పాక్ టక్కరివేశం

న్యూఢిల్లీ బ్యూరో,మే 09(నినాదం)
శుక్రవారం వార్ లో పాకిస్తాన్ భారత్ పై డ్రోన్లతో దాడికి ప్రయత్నించింది.భారత్ ప్రతిదాడిలో పాక్ అధికంగా నష్టపోయిందని రక్షణ శాఖ తెలిపింది. శుక్రవారం మీడియా సమావేశంలో పై వివరాలను వెల్లడించింది. భారత్‌పై దాడిలో టర్కీకి చెందిన ఆసిస్ గార్డ్ సోంగార్డ్రోన్లను పాకిస్తాన్ ఉపయోగించిందని వెల్లడించారు. కల్నల్ సోఫియా ఖురేషి మాట్లాడుతూ. మే 7వ తేది రాత్రి పాకిస్తాన్ సైన్యం పలుమార్లు భారత గగనంలోకి చొచ్చుకొచ్చిందవి. సర్ క్రీక్ వరకు ఉన్న భారత మిలటరీ స్థావరాలను టార్గెట్ చేస్తూ దాడులు చేసేందుకు ప్రయత్నించందని వ్యోమికా వివరించారు. సుమారు.

టర్కీ డ్రోన్లతో దాడి..

పాక్ టర్కీ డ్రోన్లను ఉపయోగించిందని, భారత ఎయిర్ డిఫెన్స్ పరీక్షించటానికి ఇంటెలెజెన్స్ పెద్ద స్థాయిలో భారత గగనతలంలోకి ఉసిగొల్పిందని రోపియా ఖరేష్ తెలిపారు .ఇది తమ ప్రాథమిక వివాదంలో టాంకేర్ దొంగాక్ టోన్స్ అని తేలిందని ఆమె వివరించారు.

సివిల్ విమానాలను అడ్డుపెట్టుకున్నారు – వ్యోమికా సింగ్

ఇదే సమయంలో భారత్ పై దాడికి తెగబడిన పాకిస్తాన్ భారత వెయిన్ డిపెన్స్ స్పండిమైండర్ సైతం పాక్ వెల్ వెయిన్స్టేటు మూసి యలేదని వింగ్ కమాండర్ పాక్ విమానాలతోపాటు అంతర్జాతీయ విమానాలు సైతం భారత్, పాక్ ల్లో ప్రయాణించాయని, వీరందరి ప్రాణాలను అడ్డుపెట్టుకున్నారని ఆమె స్పష్టం చేశారు.

భారత్ పై పాక్ చేసిన పనికి భారత్ ఎలా స్పందించాలో అలాగే స్పందించిందని విదేశాంగ శాఖ సెక్రటర్ విక్రమ్ మిధీ తెలిపారు. పాకిస్తాన్ కేవలం భారత సైనికుల్నే కాకుండా సామాన్య ప్రజలు, సాధారణ నగరాలను, ఆధ్యాత్మవ కేంద్రంపైనా దాడికి యత్నించిందన్నారు. తనే దాడిచేసి తమపై రుద్దటం వారి తెలివికి నిదర్శణమని తెలిపారు.

భారత్ ప్రతిదాడి.....

పాకిస్తాన్ డ్రోన్ల దాడిని ఇండియన్ ఆర్మీ సమర్థవంతంగా తిప్పికొట్టింది. ఈ దాడికి ప్రతిగా పాకిస్తాన్లోని నాలుగు ఎయిర్ డిఫెన్స్ సైట్లు లక్ష్యంగా దాడి చేశామని వింగ్ కమాండర్ వ్యోమి సంగ్ తెలిపారు. ఈ ప్రతిదాడిలో పాకిస్తాన్లోని ఒక ఏడీ రాడార్ ధ్వంసమైందన్నారు. ఇండియా ప్రతిదాడిలో పాకిస్తాన్ ఆర్మీ నష్టపోయిందని విదేశాంగ మంత్రి విక్రమ్ మిస్త్రీ తెలిపారు.

# ల్యాండ్ రికార్డ్స్ డిపార్ట్మెంట్‌ను మరింత బలోపేతం: మంత్రి పొంగులేటి

హైదరాబాద్, (నినాదం): తెలంగాణ ప్రజలకు, రైతాంగానికి మెరుగైన సేవలను అందించడానికి రాష్ట్రంలో భూములకు సంబంధించి అనేక పంచాయితీలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో సర్వే, సెటిల్మెంట్, ల్యాండ్ రికార్డ్స్ డిపార్ట్మెంట్‌ను మరింత బలోపేతం చేస్తున్నామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి చట్టంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు భూమి సర్వే మ్యాపును జత పరచడం తప్పనిసరి చేసిన నేపథ్యంలో సర్వేవిభాగం పాత్ర మరింతక్రియాశీలం కానుందన్నారు.భూభారతి చట్టంలో పేర్కొన్న విధంగా ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే ప్రస్తుతం ఉన్న 402 మంది సర్వేయర్లు సరిపోరని, మరికొంత మంది సర్వేయర్లు అవసరమవుతారన్నారు.

దీనిని దృష్టిలో పెట్టుకుని ఒకవైపు లైసెన్స్డ్ సర్వేయర్లను తీసుకోవడం, మరో వైపు సర్వే విభాగంలో ఖాళీగా ఉన్న సర్వేయర్ పోస్టులు భర్తీ చేయడం ఇంకో వైపు భూముల సర్వేకు అవసరమైన అత్యాధునిక పరికరాలను అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. శుక్రవారం సచివాలయంలో సర్వే, సెటిల్మెంట్, ల్యాండ్ రికార్డ్స్ శాఖపై మంత్రిసమీక్షించారు.ఈసందర్భంగా మంత్రిమాట్లాడుతూ.. ప్రతి మండలం, పట్టణంలో భూవిస్తరణ, భూలావాదేవీలను బట్టి రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 5 వేల మంది లైసెన్స్ సర్వేయర్లను తీసుకోబోతున్నామని వెల్లడించారు.

అర్హులకు శిక్షణ

లైసెన్స్డ్ సర్వేయర్ల శిక్షణకు అర్హత గలిగిన అభ్యర్థుల నుంచి ఈ నెల 17 వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు మంత్రి తెలిపారు. అభ్యర్థులు ఇంటర్మీడియట్ (గణిత శాస్త్రం) ఒక అంశంగా ఉండి, కనీసం 60% మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఐటిఐ నుంచి డ్రాఫ్ట్స్ మన్ (సివిల్), డిప్లొమా (సివిల్), బి.టెక్ (సివిల్) లేదా ఇతర సమానమైన విద్యార్హత కలిగి ఉండాలన్నారు. శిక్షణ ఫీజు ఓసీ అభ్యర్థులకు రూ.10 వేలు, బీసీ అభ్యర్థులకు రూ.5 వేలు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.2500 చెల్లించవలసి ఉంటుందన్నారు. ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రాలలో 50 పని దినాల్లో తెలంగాణ అకాడమి(ల్యాండ్ ఇన్ఫర్మేషన్ ,మేనేజ్మెంట్) ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. ఈ మొత్తం ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించి వీలైనంత త్వరగా లైసెన్స్డ్ సర్వేయర్ల సేవలను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, కమిషనర్ ఆఫ్ సర్వే, సెటిల్మెంట్, ల్యాండ్ రికార్డ్స్ శాఖ జ్యోతి బుద్ధ ప్రకాష్, సీసీఎల్ఏ సీపీమ్మార్వో ప్రాజెక్టు డైరెక్టర్ మంద మకరండ్ పాల్గొన్నారు.

## ఐపీఎల్‌కు వార్ ఎఫెక్టు



న్యూఢిల్లీ, (నినాదం): ఇండియా పాకిస్తాన్ మధ్య సాగుతున్న వార్ నేపథ్యంలో ఇండియన్ ప్రీమియర్ లీగ్ -2025ను బీసీసీఐ వాయిదా వేసింది. ఆటగాళ్ల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రకటించింది. [illegible]

### ఆటగాళ్ల భద్రతే ముఖ్యం
**లీగ్లో మిగిలిన మరో 12 ఆటలు**
**పాక్ పీఎస్ఎల్ దుబాయికి తరలింపు**

సిందూర్ ఆపరేషన్ తో పాకిస్తాన్ సూపర్ లీగ్-2025 వేదిక మార్పుజరిగింది. యుద్ధం నేపథ్యంలో పాక్ క్రికెట్ బోర్డు ఇప్పటికే కొనసాగిస్తున్న పీఎస్ఎల్ టోర్నీని [illegible]

# ఏపి మద్యం కుంభకోణం కేసు

హైదరాబాద్, (నినాదం): [illegible] మరికొందరి స్టేట్‌మెంట్ల ఆధారంగానూ సిట్ సమాచారం సేకరించింది. పాలసీ రూపకల్పన, ఏ స్థాయిలో ఏ అధికారిని నియమించాలనే విషయంలో ధనుంజయరెడ్డి కీలక పాత్ర పోషించారని సిట్ చెబుతోంది. మద్యం పాలసీ రూపకల్పన, సరఫరాదారుల నుంచి ముడుపుల వసూళ్లు, ఆ సొమ్మును డొల్ల కంపెనీలకు మళ్లించడంలో వీరి పాత్ర ఉందని భావిస్తోంది. పర్సంటేజ్‌ల గురించి చర్చించేందుకు ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి మద్యం కంపెనీ యజమానులతో [illegible] ఇచ్చారు. విచారణకు హాజరు కావాలని నోటీ-సుల్లో సిట్ అధికారులు పేర్కొన్నారు. అలాగే కృష్ణమోహన్ రెడ్డి కూడా ఇంట్లో లేకపోవడంతో ఆయన కుమారుడు రోహిత్ రెడ్డికి సిట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. నోటీసులు జారీ చేసి వారి ఇళ్లల్లో సిట్ ప్రత్యేక అధికారులు దాడులు ప్రారంభించారు. ఒకేసారి హైదరాబాద్‌లో ముగ్గురు కీలక నిందితుల ఇళ్లపై సిట్ అధికారులు దాడులు చేశారు.గత వైసీపీ ప్రభుత్వంలో భారీ మద్యం కుంభకోణం [illegible] హాజరు కావాలంటూ సిట్ అధికారులు నోటీసుల్లో పేర్కొన్నారు. . లిక్కర్ స్కాంలో కృష్ణమోహన్ రెడ్డి కీలకంగా ఉన్నారు. విచారణకు హాజరుకాకుండా కృష్ణమోహన్ రెడ్డి తప్పించుకు తిరుగుతున్నారని అధికారులు తెలిపారు. ముందస్తు బెయిల్ కోసం కృష్ణమోహన్ రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారు. కాగా కృష్ణమోహన్ రెడ్డి సుప్రీంకోర్టులో వేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ డిస్మిస్ అయింది.

## జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇళ్లు.. -పొంగులేటి



హైదరాబాద్, (నినాదం): జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని, ప్రెస్ అకాడమీని తిరిగి ఓపెన్ చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నాంపల్లిలోని ప్రెస్ అకాడమీ లో జర్నలిస్టు కుటుంబాలకు పెన్షన్, ఎక్స్ గ్రేషియా కు సంబంధించిన చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం ఎంపీ రామసాయం రఘురామరెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి సహా పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విధినిర్వహణలో చనిపోయిన, అనారోగ్యం బారిన జర్నలిస్టు కుటుంబాలకు చెక్కులను అందజేశారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. అర్హులైన జర్నలిస్టులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అందించే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేద జర్నలిస్టులకు, చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు ప్రాధాన్యత ఇస్తామని వెల్లడించారు. అలాగే మూతబడిన ప్రెస్ అకాడమిని ఈ నెల చివరిలోగా తిరిగి ప్రారంభిస్తామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు.

## పాక్ చొరబాట్ల వేళ ..

న్యూఢిల్లీ, (నినాదం): 'ఆపరేషన్ సిందూర్'తో భారత్-పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. పాక్ రెచ్చగొట్టే చర్యలకు దీటుగా బదులిచ్చేందుకు కేంద్రం అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. అన్ని అత్యవసర వ్యవస్థల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది. ఈ క్రమంలో వరుస భేటీలు జరుగుతున్నాయి. తాజాగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. డైరెక్టర్ జనరల్ ఆఫ్ బీఎస్ఎఫ్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ సీఐఎస్ఎఫ్, హోం శాఖలోని సీనియర్ అధికారులతో భేటీ అయ్యారు. సరిహద్దుల్లో , విమానాశ్రయాల్లో భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సమావేశానికి జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ కూడా హాజరయ్యారు. కేంద్రమంత్రి నివాసంలో ఈ భేటీ జరిగింది. చొరబాటు ఘటనలు చోటుచేసుకుంటున్న తరుణంలో పాక్‌తో సరిహద్దు పంచుకుంటున్న ఆయా రాష్ట్రాలు ఇప్పటికే కీలక చర్యలు చేపట్టాయి. మన దేశంలోకి చొరబాటుకు యత్నించిన పాకిస్థాన్‌కు చెందిన వ్యక్తిని పంజాబ్ సరిహద్దు వద్ద బీఎస్ఎఫ్‌కు చెందిన జవాన్లు హతమార్చిన సంగతి తెలిసిందే. రాజస్థాన్‌లో 1,037 కిలోమీటర్లున్న పాక్ సరిహద్దును మూసివేశారు. ఎవరైనా సరిహద్దుల వద్ద అనుమానాస్పదంగా వ్యవహరిస్తే.. కాల్చివేసేలా ఉత్తర్వులు జారీ చేశారు.

# కాంగ్రెస్ మాటలు విని ప్రజలు మోసపోయారు

ఖమ్మం,(నినాదం):కాంగ్రెస్ మాటలు విని రాష్ట్ర ప్రజలు మోసపోయారని, ఐదేళ్లు దీని ఫలితం అనుభవించాల్సిందేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లా తల్లాడ మండల పరిధిలోని మిట్టపల్లిలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రాయల వెంకట శేషగిరి కాంస్య విగ్రహావిష్కరణ సందర్భంగా హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. అధికార కాంగ్రెస్ పై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు విని రాష్ట్ర ప్రజలంతా మోసపోయారని, ఇప్పుడిప్పుడే ప్రజలు అర్థం చేసుకుంటున్నారని అన్నారు. మోసపూరిత హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇచ్చిన హామీలు అమలు కోసం నిరంతరం పట్టుబడుతామని స్పష్టం చేశారు.

దివాళాకోరు ముఖ్యమంత్రి రేవంత్..

రేవంత్ రెడ్డి దివాళాకోరు ముఖ్యమంత్రి అని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఢిల్లీ వెళ్తే దొంగల్లా చూస్తున్నారన్న రేవంత్‌ను.. దొంగను దొంగలా చూడకపోతే ఎలా చూస్తారని విమర్శించారు. గుడిలో చెప్పులు ఎత్తుకు పోయేవారిలా చూస్తున్నారనడం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. ఢిల్లీ పార్టీలను నమ్ముకుంటే ఐదేళ్లు శిక్ష అనుభవించక తప్పదంటూ పేర్కొన్నారు. ఉన్న పథకాలను ఎత్తివేస్తున్న ప్రభుత్వం కొత్త స్కీంలను ఎలా అమలు చేస్తుందని ప్రశ్నించారు. కేసీఆర్ కిట్, రైతుబంధు, రుణమాఫీ, పెన్షన్ పెంపు ఇలా ఎన్నో పథకాలు ఆగిపోయాయని విమర్శించారు.

ముగ్గురు మంత్రులున్నా చేసింది శూన్యం..

ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులున్నా చేసింది శూన్యమని, జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు చేయకపోవడం సిగ్గుచేటని కేటీఆర్ విమర్శించారు. పాలేరులో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా భారీ మెజార్టీతో కందాళ ఉపేందర్ రెడ్డి గెలువడం ఖాయమని అన్నారు.

## మే 11న ఎప్‌సెట్ ఫలితాలు

హైదరాబాద్, (నినాదం): తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాల విడుదలకు ముహూర్తం ఖరారైంది. ఆదివారం ఉదయం 11 గంటలకు TG EAPCET ఫలితాలను సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేయనున్నారు. మే 11వ తేదీ ఉదయం 11 గంటలకు విద్యార్థులు సాధించిన ర్యాంకులు, మార్కుల జాబితాను విడుదల చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇటీవల తెలంగాణ ఎప్‌సెట్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్- ఫార్మసీ విభాగాల ప్రిలిమినరీ కీ విడుదల చేసిన అధికారులు.. తాజాగా ఫలితాల విడుదలకు రంగం సిద్ధం చేశారు.తెలంగాణలో ఏప్రిల్ 29 నుంచి మే 4 వరకు ఈఏపీ సెట్ పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా ప్రవేశ పరీక్ష, మే 2 నుంచి 4 వరకు ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష పరీక్షలు నిర్వహించారు. దాదాపు 3లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు.

# హైదరాబాద్ వేదికగా అతివల అందాల పోటీలు



హైదరాబాద్, (నినాదం): మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ నగరం ముస్తాబైంది. శనివారం గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం వేదికగా పోటీలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన అందాల భామలు నగరానికి చేరుకున్నారు. 'మిస్ వరల్డ్- 2024' విజేతగా నిలిచిన చెక్ రిపబ్లిక్ సుందరి క్రిస్టినా పిస్కోవా శుక్రవారం వచ్చారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న క్రిస్టినాకు తెలంగాణ అధికారులు ఘనస్వాగతం పలికారు. కళాకారులు సంప్రదాయ రీతిలో ఆమెను స్వాగతించారు. శనివారం కన్నుల పండువగా మిస్ వరల్డ్ 2025 ప్రారంభ ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా మిస్ వరల్డ్ ఈవెంట్ లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సంస్కృతి, సౌందర్యం రెండింటి మేళవింపుగా నిర్వహించనున్న మిస్ వరల్డ్ - 2025 ఉత్సవాలను తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుంది. తెలంగాణాకు చెందిన వివిధ రకాల జానపద, గిరిజన, శాస్త్రీయ కళలు, హైదరాబాది దక్కని కళారూపాలను ఈ ఉత్సవాలలో సమ్మిళితం చేసి ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ ఖ్యాతిని, సాంస్కృతిక వైభవాన్ని చాటి చెప్పే ప్రయత్నం చేస్తున్నారు .ప్రపంచ దేశాల నుంచి హైదరాబాద్ నగరానికి విచ్చేసే సుందరీమణుల ఆహ్వానం కోసం రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో ఈనెల 3వ తారీఖు నుంచి 9వ తారీఖు వరకు కూచిపూడి, భరతనాట్యం, పేరిణి, కథక్, డప్పులు, బాజాభజంత్రీలు, మంగళ వాయిద్యాల తో కూడిన బృందాలతో స్వాగతం పలికేలా ఏర్పాటు- చేయడం జరిగింది. 24 గంటల పాటు అందుబాటు-లో ఉండి ఈ కళాకారులు ఎయిర్‌పోర్టులో ప్రపంచ సుందరి పోటీలకు విచ్చేస్తున్న సుందరీమణులకు స్వాగతం పలకడం జరిగింది.

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
SHRIRAM Finance
హెడ్ ఆఫీస్: లెవెల్-3, వోకార్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రాకుర్ల కాంప్లెక్స్, (బాంద్రా ఈస్ట్), ముంబయి-400051, టెలి: 022 4241 0400, 022 4060 3100, వెబ్‌సైట్: http://www.shriramfinance.in./auction.
బ్రాంచ్ ఆఫీస్ చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, ప్లాట్ నెం. 6, డి.నెం. 101, 1వ అంతస్తు, భాస్కర ప్లాజా, విక్రమ్‌పూర్ కాలనీ, కార్ఖాన, సికింద్రాబాద్-500008.

**అమ్మకం గురించి తెలియజేస్తూ రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)**
**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8(6)**

దిగువవారికి, రుణగ్రహీతలు/హామీదారుల యొక్క వివరములు: 1. రుణగ్రహీత: అమురాది ప్రవీణ్ అలియాస్ అమ్రాది ప్రవీణ్ తండ్రి అమ్రాది ప్రభాకర్, వయస్సు: 42 సంవత్సరాలు, వృత్తి: మెస్సర్స్ శ్రీ అన్నపూర్ణ పేపర్ ప్లేట్స్, ఇం.నెం. 6-18, రామాలయం దేవాలయం దగ్గర, ప్రజ్ఞాపూర్ గ్రా॥, గజ్వేల్ మం॥, సిద్దిపేట జిల్లా- 502311, నివాసం: ఇం.నెం. 6-13, ప్రజ్ఞాపూర్ గ్రా॥, గజ్వేల్ మం॥, సిద్దిపేట జిల్లా-502311, ఫోన్: 7396103626. 2. సహ-రుణగ్రహీత/హామీదారు: అమ్రాది పద్మ భర్త అమ్రాది ప్రభాకర్, వయస్సు: 64 సంవత్సరాలు, నివాసం: ఇం.నెం. 6-13, ప్రజ్ఞాపూర్ గ్రా॥, గజ్వేల్ మం॥, సిద్దిపేట జిల్లా-502311, ఫోన్: 8096494929. 3. హామీదారు: మొహమ్మద్ ఫకీర్ మొహమ్మద్ తండ్రి మొహమ్మద్ ఖాజా మొయినొద్దీన్, వయస్సు: 52 సంవత్సరాలు, వృత్తి: సివిల్ కాంట్రాక్టర్, నివాసం: ఇం.నెం. 6-201, తిమ్మక్కపల్లి, గజ్వేల్ మం॥, సిద్దిపేట జిల్లా-502311, ఫోన్: 9866838803.

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ కు రావలసిన బకాయి వసూలు చేసుకునే నిమిత్తం ఖాతా నెం. KRKHATF2106250001 కలిగిన అమురాది ప్రవీణ్ అలియాస్ అమ్రాధి ప్రవీణ్ (రుణగ్రహీత)కి చెందిన ఆస్తి అమ్మకం.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, కార్ఖాన -బ్రాంచ్ వారికి రావలసిన బకాయి రూ. 23,08,593/- (రూపాయలు ఇరవై మూడు లక్షల ఎనిమిది వేల ఐదు వందల తొంభై మూడు మాత్రమే)లను నిర్ణీత సమయంలోగా చెల్లించవలసిందిగా కోరుతూ 20.06.2024న డిమాండ్ నోటీసు జారీ చేసియున్నారు, మీరు సదరు నోటీసులో ఇచ్చిన సమయము లోపల చెల్లించడములో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడే చట్టములోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ ఆస్తులను అధీకృత అధికారి తేది: 24.12.2024న లాంఛనముగా స్వాధీనం చేసుకొనియున్నారు. సదరు సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్నప్పటికీ మీరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ కు చెల్లించవలసిన బకాయిలు చెల్లించలేదు. కావున ఆన్‌లైన్ విధానం ద్వారా ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజుల తర్వాత బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా క్రింద తెలిపిన ఆస్తిని అమ్ముటకు తప్పనిసరి అయినది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు మరియు ఆస్తి యొక్క రిజర్వు ధరతో పాటు ఇ-వేలం తేది మరియు సమయములను, ఇ-వేలం నిర్వహించుట గురించి మీకు విడిగా తెలియజేయబడును.

అందుచేత ఒకవేళ అమ్మకం నోటీసు ప్రచురణ తేదీ కంటే ముందుగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు చెందిన బకాయి మొత్తము, తదుపరి వడ్డీ, ధరలు, చార్జీలు మరియు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారిచే ఖర్చు చేయబడిన వ్యయములతో మీరు చెల్లించినచో, ఆస్తి అమ్మకం కొరకు ఎటువంటి తదుపరి చర్యలను చేపట్టరు మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్ణీత గడువులోగా మీ ఆస్తిని విడిపించుకొనవచ్చును.

ఆస్తి యొక్క షెడ్యూల్: (ఆస్తి యజమాని పేరు: అమురాది ప్రవీణ్ కుమార్ అలియాస్ అమ్రాది ప్రవీణ్, తనఖాపెట్టబడిన దస్తావేజు తేది: 26.06.2021, తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 3493/2021, గజ్వేల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్టర్ చేయబడింది). సిద్దిపేట జిల్లా, గజ్వేల్ మం॥, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ, బ్లాక్ నెం. 6, ప్రజ్ఞాపూర్ గ్రా॥ (పటేల్స్ గ్రీన్ లీఫ్స్) వద్ద సర్వే నెంలు. 38/ఎ, 38/ఎ, 46, 44/ఎఎ, 46 లలో 279.57 చ॥గ॥లు లేదా 233.74 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ 38 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 37, దక్షిణం: ప్లాట్ నెం. 39, తూర్పు: పొరుగువారి భూమి, పడమర: 40 అడుగుల రోడ్డు.

గమనిక: "చెన్నైలోని NCLT వారి ఉత్తర్వుల ప్రకారం "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్"ను "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"తో విలీనం చేయబడింది. తదనంతరం 30.11.2022 నాటి పేరు మార్పు సర్టిఫికెట్ ఆఫ్ ఇన్‌కార్పొరేషన్ ప్రకారం 30.11.2022 నుండి "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చబడింది.

తేది: 28.04.2025
ప్రదేశం: మారేడ్‌పల్లి
సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

**Protium ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్**
(పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)
నిర్లాన్ నాలెడ్జ్ పార్క్ (ఎన్‌కెపి), బి-2, ఏడవ అంతస్తు, పహాడి గ్రామం, Off. ది వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, కామా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరెగావ్ (ఈ), ముంబయి, మహారాష్ట్ర-400063.

**స్వాధీనత ప్రకటన**
**(సెక్షన్ 13(4) క్రింద & అనుబంధం- IV ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదువబడు విధంగా)**

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ నెం. 54 ఆఫ్ 2002) (SARFAESI Act) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) (ఇకముందు ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ గా వ్యవహరించబడును) యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు తేది : 22 ఫిబ్రవరి, 2025తో జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం రుణగ్రహీతలు వంశీ రామ్ ప్రింటర్స్ మరియు ప్రొప్రైటర్ మిదిదిడ్డి రామకృష్ణ తండ్రి ఎం.రామ లింగం & సహ-రుణగ్రహీత, 1 మిదిదిడ్డి రామకృష్ణ తండ్రి ఎం.రామ లింగం 2 మిదిదిడ్డి ధనలక్ష్మి భర్త శ్రీ ఎం. రామకృష్ణ, వారికి చెందిన రుణ ఖాతా నెం.GS018EEL2436046 క్రింద నోటీసులో తెలిపిన బకాయి మొత్తం తేది: 17 ఫిబ్రవరి, 2025 నాటికి రూ. 22,12,454.83/- (రూపాయిలు ఇరవై రెండు లక్షల పన్నెండు వేల నాలుగు వందల యాభై నాలుగు మరియు పైసలు ఎనభై మూడు మాత్రమే)ను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

సదరు రుణగ్రహీత(లు) బకాయి మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ 4 క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు తేది : 07 మే, 2025న స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ వారికి చెందవలసిన బకాయి మొత్తం తేది: 17 ఫిబ్రవరి, 2025 నాటికి రూ. 22,12,454.83/- (రూపాయిలు ఇరవై రెండు లక్షల పన్నెండు వేల నాలుగు వందల యాభై నాలుగు మరియు పైసలు ఎనభై మూడు మాత్రమే) మరియు దానిపై తదుపరి వడ్డీ + హెచ్చించిన వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చుల క్రింద వర్తించును.

సెక్యూర్డ్ ఆస్తిని విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది).

**స్థిరాస్తి వివరణ:**

ఆస్తి యొక్క షెడ్యూల్ 'ఎ' - (షెడ్యూల్ ఆస్తి యొక్క వివరణ) - తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, గండిమైసమ్మ-దుండిగల్ మండలం, కొంపల్లి మున్సిపాలిటీ క్రింద దూలపల్లి గ్రామం వద్ద ఉన్న సర్వే నెం. 181లోని 580.55 చ.గ.లు లేదా 485.33 చ.మీ.ల విస్తీర్ణము గల ఖాళీ భూమి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 40'0" రోడ్డు, దక్షిణం: సర్వే నెం.181లోని భూమిలో భాగం, తూర్పు: సర్వే నెం.181లోని భూమిలో భాగం, పశ్చిమం: శ్రీ బాలాజీ డెవలపర్స్ యొక్క సర్వే నెం.179లోని భూమి.

ఆస్తి యొక్క షెడ్యూల్ 'బి' - (షెడ్యూల్ ఆస్తి యొక్క వివరణ) - తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, గండిమైసమ్మ-దుండిగల్ మండలం, కొంపల్లి మున్సిపాలిటీ క్రింద దూలపల్లి గ్రామం వద్ద ఉన్న సర్వే నెం. 181లోని 74.5 చ.గ.ల (మొత్తం 580.55 చ.గ.ల విస్తీర్ణములోనిది) విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటాతో పాటు "లక్ష్మీ ప్రైడ్"గా పిలువబడే భవనములోని 100 చ.అ.ల కార్ పార్కింగ్ మరియు 1790 చ.అ.ల (కామన్ ఏరియాతో కలుపుకొని) ప్లింత్ ఏరియాతో పిటిఐఎన్ నెం.1265103891తో ఇంటి నెం.5-44/20/202లోని రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.202 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: కారిడార్, లిఫ్ట్ మరియు ఫ్లాట్ నెం.201, తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: ఖాళీ ప్రదేశం. మరియు అన్ని ఇతర హక్కులు, భవనాలు, మెరుగుదలలు మరియు అనుభోగ మరియు వాటికి అనుబంధంగా ఉన్న హక్కులతో.

స్వాధీనత తేది: 07 మే, 2025
స్వాధీనత ప్రదేశం: మల్కాజ్‌గిరి, తెలంగాణ
సం/- అధీకృత అధికారి
ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్

**बैंक ऑफ़ इंडिया Bank of India BOI**
కొంపల్లి బ్రాంచ్, ప్లాట్ నెం. 1 & 2, సర్వే నెం. 94/బి, సన్న మల్లేష్ యాదవ్ కాంప్లెక్స్, కొంపల్లి, కుత్బుల్లాపూర్ మం॥, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ-500014, ఫోన్ నెం. 08418-232220, 232221. ఇ-మెయిల్: Kompally.telangana@bankofindia.co.in

Ref No: KOMP\SARFAESI\25-26\1 Date: 30.04.2025

దిగువవారికి, (1) శ్రీ మార్కండేయ రాజు మంతెన (రుణగ్రహీత) తండ్రి శ్రీ భీమరాజు మంతెన, ఫ్లాట్ నెం. 404, బ్లాక్-బి, ఎన్‌సిఎల్ నార్త్, ఎమరాల్డ్ రెసిడెన్సీ, కొంపల్లి, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, హైదరాబాద్-500055, మొబైల్ నెం: 9949046607.
(2) శ్రీమతి ఎం.ఎన్.వి.ఎస్.ఎ.ఎస్.ఎస్. లక్ష్మి, (సహ-రుణగ్రహీత) భర్త శ్రీ మార్కండేయ రాజు మంతెన, ఫ్లాట్ నెం. 404, బ్లాక్-బి, ఎన్‌సిఎల్ నార్త్, ఎమరాల్డ్ రెసిడెన్సీ, కొంపల్లి, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, హైదరాబాద్-500055, మొబైల్ నెం: 9440146607.
(3) శ్రీ మంతెన సుబ్బరాజ వర్మ (సహ-రుణగ్రహీత) తండ్రి శ్రీ మార్కండేయ రాజు మంతెన, ఫ్లాట్ నెం. 404, బ్లాక్-బి, ఎన్‌సిఎల్ నార్త్, ఎమరాల్డ్ రెసిడెన్సీ, కొంపల్లి, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, హైదరాబాద్-500055, మొబైల్ నెం. 9908266607.

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు.**

1. మీ అభ్యర్థన మేరకు బ్యాంక్ వారు క్రెడిట్ సదుపాయాలను మీకు మంజూరు చేసిన వాటి మొత్తం రూ. 10,00,00/- (రూపాయలు పది లక్షలు మాత్రమే). ఈ నోటీసు తేదీ నాటికి మాచే మంజూరు చేయబడిన క్రెడిట్ సదుపాయాల వివరాలను దిగువ తెలియజేయబడినవి.

| సదుపాయ స్వభావము | మంజూరైన పరిమితి | ప్రస్తుతం ఉన్న బకాయి మొత్తం |
|---|---|---|
| టర్మ్ రుణము ఖాతా నెం. 562662610000043 | రూ. 10,00,000/- (రూపాయలు పది లక్షలు మాత్రమే) తేది: 11.05.2018 గలది | రూ. 9,98,422.22 + 29.07.2024 నుండి సంవత్సరానికి సాలుకు 11.75% చొప్పున వడ్డీ |

2. బ్యాంక్‌చే మంజూరు చేయబడిన పై తెలిపిన క్రెడిట్ సదుపాయాలు దిగువ ఆస్తులు/సెక్యూరిటీలు ద్వారా సెక్యూర్ చేయబడినవి (బ్యాంక్‌కు ఛార్జీయందున్న ఆస్తుల/అసెట్స్ వివరాలు). తెలంగాణ-500055, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కుత్బుల్లాపూర్ మం॥, కొంపల్లి గ్రా॥ & మున్సిపాలిటీ వద్ద సర్వే నెం. 105/ఎఫ్ (భాగము), బ్లాక్-బిలో 1240.00 చ॥గ॥లలో నిర్మించబడిన "ఎమరాల్డ్ రెసిడెన్సీ" అను భవన సముదాయము నందు మొత్తం భూమి నుండి 24.00 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటాతో పాటు కామన్ ఏరియాలతో కలుపుకొని 1130 చ॥అ॥ల సూపర్ బిల్టప్ ఏరియా కలిగిన 4వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 404, డోర్ నెం. 2-1/1బి/404 యావదాస్తి. ఫ్లాట్ యొక్క సరిహద్దులు: ఉత్తరం: ప్యాసేజ్, దక్షిణం: సర్వే నెం. 105/ఎఫ్ భాగము, తూర్పు: సర్వే నెం. 105/ఎఫ్ భాగము, పడమర: ఫ్లాట్ నెం. 405.
3. సదరు క్రెడిట్ సదుపాయాల క్రింద బ్యాంక్‌కు మీ బకాయిలను తిరిగి చెల్లించుటలో మీరు విఫలమైనారు. కావున మేము రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/ మార్గదర్శకాలను అనుసరించి 29.07.2024 నుండి వర్తింపు మీ ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించినాము.
4. పై కారణాల దృష్ట్యా పైన తెలిపిన చట్టములోని సెక్షన్ 13(2) క్రింద ఈ నోటీసు తేది నుండి 60 రోజుల కాల వ్యవధిలోగా మీరు తిరిగి చెల్లించవలసిన బకాయి రూ. 9,98,422.22 మరియు దానిపై నెలవారి వాయిదాలతో సాలుకు 11.75% చొప్పున తదుపరి వడ్డీ మరియు మీరు తిరిగి చెల్లించేంతవరకు బ్యాంక్‌చే వెచ్చించిన అన్ని వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులతో బ్యాంక్‌కు చెల్లించుట ద్వారా మీ పూర్తి రుణ బకాయిలను విడిపించుకోగలరని మిమ్ములను కోరుతూ మేము ఈ నోటీసును జారీచేయడమైనది. విఫలమైనచో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13 క్రింద బ్యాంక్‌కు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ మీ నష్టపూచీ మరియు వ్యయ ప్రయాసాల మేరకు పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులపై మేము ముందుకు సాగెదము.
5. బ్యాంక్‌కు రావలసిన పూర్తి బకాయి మొత్తములను మరియు చెల్లింపు వరకు బ్యాంక్‌చే వెచ్చించిన అన్ని వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులు, వర్తించు వడ్డీతో పైన తెలిపిన విధంగా మీ పూర్తి బకాయిలను చెల్లించి, పైన తెలిపిన కాలవ్యవధిలోగా మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోగలరని మేము మిమ్ములను కోరుతున్నాము. SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(8) ప్రకారం సెక్యూర్డ్ ఆస్తుల లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకము ద్వారా బదిలీ కొరకు ప్రైవేట్ ఒప్పందము లేదా ప్రజల నుండి టెండరు లేదా కొటేషన్లు కోరుట లేదా బహిరంగ వేలము కొరకు నోటీసు ప్రచురణ తేదీ వరకు మాత్రమే సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొను హక్కు మీకు కలదని గమనించగలరు.
6. పైన తెలిపిన అధికారములను వినియోగించుకొనుట నుండి రాబడిన మొత్తాలు ప్రథమముగా మాచే వెచ్చించిన అన్ని వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులు మరియు/లేదా అనుషంగీక ఖర్చుల చెల్లింపు క్రింద వర్తించబడును మరియు ద్వితీయంగా పైన తెలిపిన విధంగా బ్యాంక్ బకాయిలు మరియు ఈ నోటీసు తేది నుండి వాస్తవంగా విడిపించుకొను తేది వరకు అంగీకరించిన రేటు వంతున వడ్డీ క్రింద వర్తించబడును మరియు బ్యాంక్ యొక్క పూర్తి బకాయిలు వసూలు చేసుకున్న తరువాత మిగిలిన నగదు ఏదైనా ఉంటే (రుణగ్రహీతగా లేదా హామీదారుగా బ్యాంక్‌కు మీ ఇతర బకాయిలలోని ఏదేని క్రింద వాటితో కలుపుకొని) మీకు తిరిగి చెల్లించబడును.
7. సెక్యూర్డ్ ఆస్తులపై సదరు అధికారములను వినియోగించుకున్న సమయములో అమ్మకం రాబడుల నుండి పూర్తి మొత్తం వసూలు కానిచో మీ నుండి మిగిలిన బకాయి మొత్తము మరియు దానిపై అన్ని వ్యయాలు వగైరాతో రాబట్టుకొనుటకు డెట్స్ రికవరీ ట్రిబ్యునల్/కోర్ట్స్ సమక్షములో లీగల్/రికవరీ చర్యలను దాఖలు చేయటం ద్వారా మీ పై మరియు మీ ఇతర ఆస్తులపై ముందుకు సాగు హక్కు మాకు కలదు.
8. పైన తెలిపిన చట్టములోని సబ్-సెక్షన్ (13) ప్రకారం ఈ నోటీసు స్వీకరణ తరువాత అమ్మకం, లీజు, లైసెన్స్, గిఫ్ట్, తనఖా లేదా ఇతరత్ర రూపములో పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తుల పై ఏదేని తాకట్టు కల్పించుట లేదా బదిలీ చేయుట నుండి మీరు నిషేధించబడినారని గమనించగలరు.
9. పైన తెలిపిన చట్టములోని సెక్షన్ 13 క్రింద అధికారములను వినియోగించుకొనుటకు మరియు ఈ నోటీసు జారీ చేయుటకు దిగువ సంతకందారు బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా ఉన్నారు.
10. బ్యాంక్‌కు లభించు ఏదేని ఇతర హక్కు లేదా పరిష్కారానికి ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా ఈ నోటీసు జారీ చేయబడినదని తెలియజేయాలసిన అవసరం లేదు.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 10.05.2025
సం/- చీఫ్ మేనేజర్, అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ ఇండియా

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
హెడ్ ఆఫీస్: లెవల్-3, వోకార్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రాకుర్ల కాంప్లెక్స్, (బాంద్రా ఈస్ట్), ముంబయి-400051, టెలి: 022 4241 0400, 022 4060 3100, వెబ్‌సైట్: http://www.shriramfinance.in./auction.
బ్రాంచ్ ఆఫీస్ చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇం.నెం. 10-3-5/1, లక్ష్మీ ప్లాజా, షెనాయ్ నర్సింగ్ హోమ్ ప్రక్కన, ఈస్ట్ మారేడ్‌పల్లి, సికింద్రాబాద్-500026.

**అమ్మకం గురించి తెలియజేస్తూ రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 సందలి రూల్ 8(6)**

దిగువవారికి, రుణగ్రహీతలు/హామీదారుల యొక్క వివరములు: 1. రుణగ్రహీత: శ్రీ గాయత్రి ఫ్యాబ్రికేటర్స్ ప్రొప్రైటర్ జూనూతల రఘునాథ్ రెడ్డి తండ్రి వెంకట రాజా రెడ్డి, వయస్సు: 48 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, కార్యాలయము: మెస్సర్స్ శ్రీ గాయత్రి ఫ్యాబ్రికేషన్స్, ప్లాట్ నెం. 187, నార్త్ కమలా నగర్, ఇసి కాంప్లెక్స్, కుషాయిగూడ, హైదరాబాద్-500062, నివాసం: ఫ్లాట్ నెం. 505, 5వ అంతస్తు సుమేరు సాకేత్ టవర్స్, ఇసిఐఎల్, కాప్రా, హైదరాబాద్-500062, ఫోన్: 8341831155. 2వ చిరునామా: ఇం.నెం. 4-1, మర్పాల్ల, మెదక్-502372 మరియు మరియొకటి శ్రీ గాయత్రి ఫ్యాబ్రికేటర్స్ ప్రొప్రైటర్ జూనూతుల రఘునాథ్ రెడ్డి తండ్రి వెంకట రాజా రెడ్డి, నివాసం: ప్లాట్ నెం. 151, పంచముఖ ఎస్టేట్స్, సర్వే నెం. 252/ఎ, 259/యు, 259/ఎఎ మరియు 259/ఇ లలోని 780 చ॥గ॥లు లేదా 652.15 చ॥మీ॥లు, సైదాపూర్ గ్రా॥ వద్ద, సైదాపూర్ గ్రామ పంచాయతీ, యాదగిరిగుట్ట మం॥, యాదగిరిగుట్ట సబ్‌జిల్లా, నల్గొండ జిల్లా. 2. సహ-రుణగ్రహీత/హామీదారు: జూనూతల రమా దేవి భర్త జూనూతల రఘునాథ్ రెడ్డి, వయస్సు: 40 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఫ్లాట్ నెం. 505, 5వ అంతస్తు, సుమేరు సాకేత్ టవర్స్, ఇసిఐఎల్, కాప్రా, హైదరాబాద్-500062, 2వ చిరునామా: ఇం.నెం. 4-1, మర్పాల్ల, మెదక్-502372. 3. హామీదారు: దొంతి శ్రీను తండ్రి: రామయ్య, వయస్సు: 47 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, కార్యాలయము: శ్రీ సాయి రాం టెంట్ హౌస్, వారాసిగూడ, సికింద్రాబాద్, నివాసం: ఇం.నెం. 12-1-1/ఇ/17, లాలాపేట్, లాలాగూడ, సికింద్రాబాద్-500017, 2వ చిరునామా: నివాసం: ఇం.నెం. 12-11-717, వారాసిగూడ, సికింద్రాబాద్-500061, ఫోన్: 9603850546.
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ కు రావలసిన బకాయి వసూలు చేసుకునే నిమిత్తం ఖాతా నెం. MRDPLTF1510300010 కలిగిన శ్రీ గాయత్రి ఫ్యాబ్రికేటర్స్ ప్రొప్రైటర్ జూనూతల రఘునాథ్ రెడ్డి (రుణగ్రహీత)కి చెందిన ఆస్తి అమ్మకం.
[illegible]
చ॥గ॥లు లేదా 652.15 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 151 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ప్రస్తుతం ఉన్న 60 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: 30' అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్రస్తుతం ఉన్న 60 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 152.
గమనిక: "చెన్నైలోని NCLT వారి ఉత్తర్వుల ప్రకారం "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్"ను "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"తో విలీనం చేయబడింది. తదనంతరం 30.11.2022 నాటి పేరు మార్పు సర్టిఫికెట్ ఆఫ్ ఇన్‌కార్పొరేషన్ ప్రకారం 30.11.2022 నుండి "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చబడింది.
తేది: 28.04.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: మారేడ్‌పల్లి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

Bank of India
Relationship beyond banking
**ఖైరతాబాద్ బ్రాంచ్,**
గ్రౌండ్ ఫ్లోర్, పి.టి.ఐ. బిల్డింగ్, ఎ.సి. గార్డ్స్, మాసబ్ ట్యాంక్, హైదరాబాద్-500004, ఫోన్: 040-23323923, 23323924, క్రెడిట్ డిపార్ట్‌మెంట్ 23300449, టెలి ఫ్యాక్స్: 23321594.

**డిమాండ్ నోటీసు**
జారీ చేయబడిన 13(2) నోటీసు 3/5/25 రిజిస్టర్డ్ పోస్టు తిరిగి వచ్చినది కావున ప్రతికా ప్రచురణ ద్వారా తెలియజేస్తున్నాము.

దిగువవారికి, 1) శ్రీ కమల్ చావ్లా, ప్లాట్ నెం. 85 నుండి ప్లాట్ నెం. 87, ఫ్లాట్ నెం. 501, సాయి సాగర్ ఎన్‌క్లేవ్, హస్మత్‌పేట, తిరుమలగిరి, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500015 అదేవిధంగా మరియొకటి కూడా 2) శ్రీ కమల్ చావ్లా, ఇం.నెం. 25-29/18/54/1, శ్రీ సాయి నగర్, కాకతీయ నగర్ కాలనీ, రామచంద్రాపురం టౌన్, సంగారెడ్డి, హైదరాబాద్-502032.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు.
మీ అభ్యర్థన మేరకు బ్యాంక్‌కు వారు వివిధ క్రెడిట్ సదుపాయాలను మీకు మంజూరు చేసిన వాటి మొత్తం రూ. 97,00,000/-. ఈ నోటీసు తేదీ నాటికి మాచే మంజూరు చేయబడిన వివిధ క్రెడిట్ సదుపాయాల వివరాలను మేము దిగువ తెలుపబడినవి.

| క్ర.సం. | సదుపాయ స్వభావము | మంజూరైన పరిమితి | ప్రస్తుతం ఉన్న బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1. | గృహ రుణము (860975110000674) | రూ. 97,00,000/- | రూ. 98,80,729.91 + 02.05.2025 సాలుకు 8.85% చొప్పున 2.00% నెలవారి వాయిదాలతో తదుపరి వడ్డీ. |

2. బ్యాంక్‌చే మంజూరు చెయబడిన పై తెలిపిన క్రెడిట్ సదుపాయాలు దిగువ ఆస్తులు/ సెక్యూరిటీలు ద్వారా సెక్యూర్ చేయబడినది (బ్యాంక్‌కు ఛార్జీయందున్న అస్సెట్స్/ఆస్తులు వివరాలు).
[illegible]
రికవరీ ట్రిబ్యునల్/కోర్టు సమక్షములో లీగల్/రికవరీ చర్యలను దాఖలు చేయటం ద్వారా మీ పై మరియు మీ ఇతర ఆస్తులపై ముందుకు సాగు హక్కు మాకు కలదు.
8. పైన తెలిపిన చట్టములోని సబ్-సెక్షన్ (13) ప్రకారం ఈ నోటీసు స్వీకరణ తరువాత అమ్మకం, లీజు, లైసెన్స్, గిఫ్ట్, తనఖా లేదా ఇతరత్ర రూపములో పైన తెలిపిన సెక్యూర్డ్ అస్తుల పై ఏదేని తాకట్టు కల్పించుట లేదా బదిలీ చేయుట నుండి మీరు నిషేధించబడినారని గమనించగలరు.
9. పైన తెలిపిన చట్టములోని సెక్షన్ 13 క్రింద అధికారములను వినియోగించుకొనుటకు మరియు ఈ నోటీసు జారీ చేయుటకు దిగువ సంతకందారు బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా ఉన్నారు.
10. బ్యాంక్‌కు లభించు ఏదేని ఇతర హక్కు లేదా పరిష్కారానికి ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా ఈ నోటీసు జారీ చేయబడినదని తెలియజేయాలసిన అవసరం లేదు.
ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి
తేది: 09.05.2025 బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఖైరతాబాద్

Protium
**ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్**
(పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)
నిర్లాన్ నాలెడ్జ్ పార్క్ (ఎన్‌కెపి), బి-2, ఏడవ అంతస్తు, పహాడి గ్రామం, Off. ది వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, కామా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరెగావ్ (ఈ), ముంబయి, మహారాష్ట్ర-400063.

**స్వాధీనత ప్రకటన**
**(సెక్షన్ 13(4) క్రింద & అనుబంధం- IV ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదువబడు విధంగా)**
ఇందుమూలంగా తెలియజేయడమేమనగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ నెం. 54 ఆఫ్ 2002) (SARFAESI Act) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) (ఇకముందు ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ గా వ్యవహరించబడును) యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు తేది : 20 ఫిబ్రవరి, 2025తో జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం రుణగ్రహీత అక్షయ ఆయిల్ మిల్ మరియు ప్రొప్రైటర్ చెల్మల్ బస్వరాజ్ తండ్రి చెల్మల్ ఈశ్వరప్ప & సహ-రుణగ్రహీత 1. చెల్మల్ బస్వరాజ్ తండ్రి చెల్మల్ ఈశ్వరప్ప, 2. చెల్మల్ నవనీత భర్త చెల్మల్ బస్వరాజ్,
[illegible]
లిమిటెడ్ వారికి చెందవలసిన బకాయి మొత్తం తేది: ఫిబ్రవరి 10, 2025 నాటికి రూ.22,12,454.83/- (రూపాయిలు ఇరవై రెండు లక్షల పన్నెండు వేల నాలుగు వందల యాభై నాలుగు మరియు పైసలు ఎనభై మూడు మాత్రమే) మరియు దానిపై తదుపరి వడ్డీ + హెచ్చించిన వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చుల క్రింద వర్తించును.
సెక్యూర్డ్ ఆస్తిని విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది).
**స్థిరాస్తి వివరణ:**
టి.ఎస్. సంగారెడ్డి వద్ద రిజిస్ట్రేషన్ జిల్లా మెదక్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా సదాశివపేట్, తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లా, మునిపల్లి మండలం, ఖమ్మంపల్లి గ్రామం & జి.పి. వద్ద ఉన్న ఎ.0-2000 గుం.లు లేదా 2420.00 చ.గ.ల విస్తీర్ణము గల సర్వే నెం.87/5/2లో ఉన్న వ్యవసాయేతర ఖాళీ భూమి యావదాస్తి. ఉత్తరం: దాత యొక్క వ్యవసాయ భూమి, దక్షిణం: ఎస్. నాగభూషణం యొక్క వ్యవసాయ భూమి, తూర్పు: సి.సునీత యొక్క వ్యవసాయ భూమి, పశ్చిమం: సి.వీరేశం యొక్క వ్యవసాయ భూమి. మరియు అన్ని ఇతర హక్కులు, భవనాలు, మెరుగుదలలు మరియు అనుభోగ మరియు వాటికి అనుబంధంగా ఉన్న హక్కులతో.
స్వాధీనత తేది: 08 మే, 2025 సం/- అధీకృత అధికారి
స్వాధీనత ప్రదేశం: మెదక్, తెలంగాణ ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్

- రాష్ట్ర ఏర్పాటులో మలిదశ ఉద్యమకారుల పాత్ర కీలకం..
- ఉద్యమాన్ని భుజాలకు ఎత్తుకొని నినదించిన గొంతుకలు...
- నాటి ప్రభుత్వం గుర్తించకపోయే... నేటి ప్రభుత్వం పట్టించుకోకపోయే...
- ఉద్యమించిన గొంతులు... ఆపన్నహస్తాల కోసం ఎదురుచూపులు



# ఉద్యమకారుల ఊసేది?

**కోదాడ (నినాదం):** నిజాం నిరంకుశత్వానికి,వారి కర్కశ పాలనకు చరమగీతం పాడిన గడ్డ తెలంగాణ... నిధులలో, నియామకాలలో, నీటిలో, అభివృద్ధిలో అడుగడుగున వివక్ష, అనేక ఏండ్లు నిజాం బానిసత్వంలో మగ్గి....తిరిగి మరల ఆంధ్ర పాలనలో అభివృద్ధికి నోచుకోని, ఆంధ్ర పాలకుల బానిసత్వాన్ని ఒప్పుకోకుండా ప్రత్యేక రాష్ట్రం కోసం అలుపెరగని 60 ఏళ్ల పోరాటం చేసిన ఘనత తెలంగాణది ... ప్రపంచంలో ఎన్నో ఉద్యమాలు జరిగి ఉంటాయి కానీ ప్రపంచం గుర్తు ఉంచుకునే ఉద్యమం తెలంగాణ ఉద్యమం. ఉద్యమకారులు, విద్యార్థులు, కవులు, కళాకారులు, ఉద్యోగులు, మేధావులు, కులమత బేధాలు లేకుండా ఏకతాటిపై ఒక్కటై కలిసికట్టుగా ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారూ. అనుకున్నది సాధించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై కొనసాగిన ఉద్యమంలో ఉద్యమకారుల పాత్ర కీలకం. అన్ని వర్గాలను ఏకతాటిపై తీసుకురావడంలో వీరు ప్రా రి స్థా ం ు ల విజయవంతమయ్యారు. అందుకే ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు సాధ్యమైంది. తమ కుటుంబాలను ఉద్యోగాలను వదులుకొని ప్రత్యేక రాష్ట్రం కోసం పరితపించారు... రోడ్లెక్కారు, కేసుల పాలయ్యారు. దెబ్బలు తిన్నారు బులెట్ గాయాలకు గాయపడ్డారు. ఉద్యమకారులు లేని ఉద్యమం లేదు.... అంతటి త్యాగం చేసిన ఉద్యమకారులను నాడు నేడు ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదు.

### ఉద్యమకాలను పట్టించుకోని ప్రభుత్వాలు...

అనేక ఆకాంక్షలతో ఏర్పడ్డ రాష్ట్రంలో ఉద్యమకారుల ఊసే లేకుండా పోయింది. గత బీఆర్ ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఉద్యమకారులను పట్టించు కోలేదు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యమకారులను గుర్తించి వారికి న్యాయం చేస్తామని ప్రత్యేక నిధులు కేటాయించి ఆదుకుంటామని, ప్రతినెల ప్రభుత్వం నుండి సహాయం ఉండేలా, ఇండ్లు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామంటూ ప్రభుత్వం హామీ ఇచ్చింది. కానీ ఆ హామీ నేటి వరకు అమలు కాలేదు. గత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో గుర్రుగా ఉన్న ఉద్యమకారులు ఆ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేసి తమను హక్కును చేర్చుకుంటామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తేవడంలో కీలకపాత్ర పోషించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం ఎన్నికల హామీలో భాగంగా తప్పనిసరిగా ఉద్యమకారులను గుర్తించి వారికి ప్రభుత్వం నుండి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని ప్రత్యేక నిధులు కేటాయిస్తామంటూ పేర్కొంది. కానీ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు గడుస్తున్న ఉద్యమకారుల ఊసే ఎత్తడం లేదు. కోదాడ నియోజక వర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఉద్యమకారులు ఉన్నారు. మలిదశ ఉద్యమంలో వారు చేసిన పోరాటాలు నిజంగా అభినందనీయం. కానీ ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయం అందక పోవడంతో ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారు.

ఉద్యమం సమయాలు ఉద్యోగాలు వదిలేసి రోడ్డెక్కిన అనేకమంది ఉద్యమకారులు ప్రస్తుతం గ్రామాలలో కూలి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఇటువంటి వారిని కచ్చితంగా గుర్తించి ప్రభుత్వం వారికి ఆర్థిక సాయం అందించాలని ప్రజల కోరుతున్నారు.

### ఉద్యమంలో "కోదాడ"కీలకపాత్ర

తెలంగాణ ఏర్పాటులో తెలంగాణ ఉద్యమంలో కోదాడ కీలకపాత్ర పోషించిందని చెప్పాలి. నాటి ఉద్యమ సమయంలో కోదాడ ఒక ఉద్యమ కేంద్రంగా గర్జించింది. జేఏసీ ఏ పిలుపునిచ్చిన మొదట కోదాడ నుండే ప్రారంభమయ్యేది. తెలంగాణ కోసం ఆంధ్ర సరిహద్దు ప్రాంతం వద్ద ఆంధ్ర వాహనాలను రాకుండా అడ్డుకునేందుకు ఇక్కడ ప్రజలు గోడను కట్టి తమ నిరసన వ్యక్తం చేశారు. కోదాడలోని విద్యార్థి, యువత నాడు ఆంధ్ర నాయకులను అడుగడుగునా అడ్డుకున్నారు. ఉద్యోమంలో భాగంగా జేఏసీ నేతృత్వంలో జరిగిన సహాయనిరాకరణ, మిలియన్ మార్చ్, సకల జనుల సమ్మె చరిత్రలో నిలిచిపోయే స్థాయిలో జరిగాయి. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ క్రమంలో తెలంగాణ ఉద్యోగులు, పౌర సంఘాలు నిర్వహించిన ఆందోళన కార్యక్రమాల్లో 2011 ఫిబ్రవరి 17 నుంచి 16 రోజుల పాటు ఉద్యోగుల సహాయ నిరాకరన తెలంగాణ జేఏసీ ఆధ్వర్యంలో 2011 మార్చి 10న మిలియన్ మార్చ్ 2011 సెప్టెంబర్ 13 నుంచి 42 రోజులపాటు జరిగిన సకల జనుల సమ్మె, 2011 సెప్టెంబర్ 24, 25 తేదీల్లో సడక్ బంద్, 2012 సెప్టెంబర్ 30న సాగర హారం నిర్వహణ అత్యంత ముఖ్యఘట్టాలు. ప్రతి కార్యక్రమంలో కోదాడ ప్రాంతం తన ఉద్యమ పందాను కొనసాగించింది. కానీ అదంతా గత చరిత్రగానే మిగిలిపోతుంది. ఉద్యమకారుల ఊసే లేకుండా ప్రభుత్వాలు పాలన కొనసాగిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రత్యేక ఉద్యమంలో పాల్గొన్న వారిని గుర్తించి ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందేలా, వారికి సముచిత స్థానం కల్పించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలందరూ ముక్తకంఠంతో అభ్యర్థిస్తున్నారు...

# అబలకు రక్తదానం

**మానవత్వం చాటుకున్న మన్నెగూడెం సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్**

**కోరుట్ల, మే 9 (నినాదం న్యూస్):** ఓ అబలకు అత్యవసరంగా రక్తదానం చేసి ప్రాణభిక్ష పెట్టి జగిత్యాల జిల్లా మన్నెగూడెం విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్ మానవత్వాన్ని చాటుకున్నారు. రక్తదాత సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్ వైద్యులు, ఉద్యోగులు, రోగి బంధువులు, మిత్రులు అభినందించారు. వివరాల్లోకి వెళితే కోరుట్ల పట్టణంలోని రేని ఎమర్జెన్సీ & క్రిటికల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మెట్ పల్లి మండలం వెల్లుల్ల గ్రామానికి చెందిన రాజుబాయి అనే మహిళకు అత్యవసరంగా ఓ నెగటివ్ రక్తం అవసరం అని వైద్యులు చెప్పడంతో అరుదుగా దొరికే ఓ నెగటివ్ రక్తాన్ని కుటుంబ సభ్యులు రక్తదాత కోసం వెతుకుతూ ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ సుర్గి శ్రీనివాస్ రక్తదాత అనుసంధాన కర్త ఉదయ్ కుమార్ ను సంప్రదించగా మన్నెగూడెం విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్ ను సంప్రదించారు. స్పందించిన సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్ మెట్ పల్లిలోని బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తదానం చేశారు. కుటుంబ సభ్యులతో ఫంక్షన్ కి వెళ్ళవలసి ఉండగా రక్తం అవసరం సమాచారం ఫోన్ చేయగానే వెంటనే బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి మన్నెగూడెం సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్ రక్తదానం చేశారు. సొంతింటి వాళ్ళకే ఆపదలో ఆదుకునేందుకు ఆలోచించే ఈ రోజుల్లో ఒక్కక్షణం ఆలోచించకుండా అరుదుగా దొరికే లిఓ నెగటివ్ రక్తం అవసరం అని చెప్పగానే వెంటనే స్పందించి కుటుంబ సభ్యులతో బ్లడ్ బ్యాంక్ కి వచ్చి రక్తదానం చేసిన మన్నెగూడెం విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్ ను బ్లడ్ బ్యాంక్ డాక్టర్ రాజనీకర్ రెడ్డి, ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ - సుర్గి శ్రీనివాస్, రక్తదాత అనుసంధాన కర్త ఉదయ్ కుమార్, విద్యుత్ ఉద్యోగులు, రోగి బంధువులు, స్నేహితులు అభినందించారు.






# జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహించాలి

- మీడియా అకాడమీ చైర్మన్‌కు వనపర్తి టీయూడబ్ల్యూజే నాయకుల వినతి

**వనపర్తి ప్రతినిధి, మే9 (నినాదం న్యూస్)** తెలంగాణ మీడియా ఆకాడమి ఆధ్వర్యంలో వనపర్తి జిల్లాలో జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహించాలని టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విలువలతో కూడిన జర్నలిజం వైపు అడుగులు వేసేందుకు జర్నలిస్టులకు ఈ శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగ పడతాయని కోరారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే ఐజేయు వనపర్తి జిల్లా నాయకులు బి.రాజు, విజయ్, రవికాంత్, మన్యం, వేముల తిరుపతయ్య, సూరం పల్లి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# గురుకులాల్లో విలువలతో కూడిన విద్య

- జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి అఫ్జలుద్దీన్

**వనపర్తి ప్రతినిధి, మే 9 (నినాదం న్యూస్)** విలువలతో కూడిన విద్య కేవలం గురుకులాల్లో మాత్రమే లభిస్తుందని జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి అఫ్జలుద్దీన్ అన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల (బాలికలు) లో అడ్మిషన్ల అవేర్నెస్, బ్రోచర్ విడుదల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు మైనారిటీ పాఠశాల, కళాశాలలో అడ్మిషన్లు చేసేందుకు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని కోరారు. ప్రతి ఒక్క విద్యార్థి చదువుకునేందుకు మైనార్టీ నేతలు సహకారం అందించాలని సూచించారు. పేద విద్యార్థులందరికీ విద్యను అందించడంలో తమ వంతుగా సహకరిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల యొక్క అభివృద్ధి కేవలం విద్యతో మాత్రమే సాధ్యమవుతుందని తెలిపారు. అనంతరం బ్రోచర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జామా మసీదు అధ్యక్షుడు మునీరుద్దీన్, సిపిఎం నాయకులు జబ్బార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి.బాబా, మక్కా మసీదు నాయకుడు రియాజ్, మహమ్మద్ రఫీక్, అఫ్సర్, మైనుద్దీన్, మైనార్టీ గురుకుల ప్రిన్సిపాల్ హవీలా రాణి, ఆనంద్ బాబు, సౌమ్య, శ్రీధర్ కుమార్, గురుకులాల సిబ్బంది, వార్డెన్లు పాల్గొన్నారు







**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
హెడ్ ఆఫీస్: లెవల్-3, వోకార్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రాకుర్ల కాంప్లెక్స్, (బాంద్రా ఈస్ట్), ముంబయి-400051, టెలి: 022 4241 0400, 022 4060 3100, వెబ్‌సైట్: http://www.shriramfinance.in/auction.
బ్రాంచ్ ఆఫీస్ చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇం.నెం. 10-3-5/1, లక్ష్మీ ప్లాజా, షెనాయ్ నర్సింగ్ హోమ్ ప్రక్కన, ఈస్ట్ మారేడ్‌పల్లి, సికింద్రాబాద్-500026.
**అమ్మకం గురించి తెలియజేస్తూ రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 సందలి రూల్ 8(6)**
[illegible]
గమనిక: "చెన్నైలోని NCLT వారి ఉత్తర్వుల ప్రకారం "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్"ను "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"తో విలీనం చేయబడింది. తదనంతరం 30.11.2022 నాటి పేరు మార్పు సర్టిఫికెట్ ఆఫ్ ఇన్‌కార్పొరేషన్ ప్రకారం 30.11.2022 నుండి "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చబడింది.
తేది: 28.04.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: మారేడ్‌పల్లి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
హెడ్ ఆఫీస్: లెవల్-3, వోకార్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రాకుర్ల కాంప్లెక్స్, (బాంద్రా ఈస్ట్), ముంబయి-400051, టెలి: 022 4241 0400, 022 4060 3100, వెబ్‌సైట్: http://www.shriramfinance.in/auction.
**అమ్మకం గురించి తెలియజేస్తూ రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 సందలి రూల్ 8(6)**
[illegible]
1868 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 1561.64 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన భూమి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 32 మరియు 39, దక్షిణం: ప్రతిపాదిత 40' వెడల్పు రోడ్డు, తూర్పు: ప్రతిపాదిత 40' వెడల్పు రోడ్డు, పడమర: ప్రతిపాదిత 40' వెడల్పు రోడ్డు.
గమనిక: "చెన్నైలోని NCLT వారి ఉత్తర్వుల ప్రకారం "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్"ను "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"తో విలీనం చేయబడింది. తదనంతరం 30.11.2022 నాటి పేరు మార్పు సర్టిఫికెట్ ఆఫ్ ఇన్‌కార్పొరేషన్ ప్రకారం 30.11.2022 నుండి "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చబడింది.
తేది: 28.04.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: మారేడ్‌పల్లి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

**పంకజ్ పాలిమర్స్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: 'ఇ' బ్లాక్, 5వ అంతస్తు, 105, సూర్యా టవర్స్, ఎస్.పి. రోడ్, సికింద్రాబాద్-500003, తెలంగాణ.
టెలి: 040-27897743, 27897744, 27815895, ఇ-మెయిల్: info@pankajpolymers.com, వెబ్‌సైట్: www.pankajpolymers.com
CIN : L24134TG1992PLCO14419
(రూ.లక్షలలో)

**31 మార్చి, 2025 నాటి త్రైమాసికపు మరియు వార్షిక ముగింపు ఆడిట్ అయిన ఆర్థిక ఫలితాల నమూనా**

| వివరములు | త్రైమాసికపు ముగింపు | | | సంవత్సరపు ముగింపు | |
|---|---|---|---|---|---|
| | 31.03.2025 ఆడిట్ అయినవి | 31.12.2024 ఆడిట్ కానివి | 31.03.2024 ఆడిట్ అయినవి | 31.03.2025 ఆడిట్ అయినవి | 31.03.2024 ఆడిట్ అయినవి |
| ఆపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం (నికరము) | 105.32 | 52.69 | 49.58 | 227.38 | 257.64 |
| నికర లాభం/ (నష్టం) ప్రస్తుత కాలమునకు (పన్ను మరియు మినహాయించబడిన ఐటమ్స్ పూర్వము) | (1.01) | (0.36) | (6.18) | (13.54) | (14.21) |
| నికర లాభం/ (నష్టం) ప్రస్తుత కాలమునకు పన్నుకు పూర్వము (మినహాయించబడిన ఐటమ్స్‌కు తరువాత) | (1.01) | (0.36) | (6.18) | (13.54) | (14.21) |
| నికర లాభం/ (నష్టం) ప్రస్తుత కాలమునకు పన్ను తరువాత (మినహాయించబడిన ఐటమ్స్ తరువాత) | (0.93) | (0.29) | (4.75) | (12.94) | (12.78) |
| ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయము (లాభం/(నష్టం) ప్రస్తుత కాలమునకు కలిగియున్నది. పన్ను తరువాత మరియు ఇతర సమగ్ర ఆదాయం పన్ను తరువాత) | (0.93) | (0.29) | (4.75) | (12.94) | (12.78) |
| ఈక్విటీ షేర్ క్యాపిటల్ (ముఖ విలువ ఒక్కోటి రూ.10/-ల చొప్పున) | 554.39 | 554.39 | 554.39 | 554.39 | 554.39 |
| ఇతర ఈక్విటీ | | | | 537.77 | 550.71 |
| ప్రస్తుత కాలమునకు ఒక్కొక్క షేర్‌కు ఆదాయములు (ముఖ విలువ ఒక్కోటి రూ.10/-ల చొప్పున) బేసిక్ & డైల్యూటెడ్ (రూ.లలో) | (0.02) | (0.01) | (0.09) | (0.23) | (0.23) |

గమనికలు:
1. పైన తెలిపినట్లు 31 మార్చి, 2025 నాటి త్రైమాసికపు మరియు సంవత్సరపు ముగింపు కొరకు వివరణాత్మక ఆర్థిక ఫలితాల నమూనా సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్ 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ వద్ద దాఖలు చేసినారు. పైన తెలిపిన ఆర్థిక ఫలితాల పూర్తి నమూనాతో పాటు ఆడిటర్ రిపోర్టు కూడా స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ అనగా www.bseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ అనగా www.pankajpolymers.com వద్ద కూడా లభించును.
2. 31 మార్చి, 2025 నాటి ముగింపు త్రైమాసికపు మరియు సంవత్సరపు ముగింపు కొరకు ఫలితాలను ఆడిట్ కమిటీ ద్వారా సిఫార్సు చేసి మరియు సమీక్షించి మరియు అటు తరువాత 09 మే, 2025న జరిగిన సంబంధిత సమావేశములలో కంపెనీ యొక్క బోర్డు డైరెక్టర్లు ఆమోదించడమైనది. పైన తెలిపిన ఫలితాలను సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 నిబంధన క్రింద కంపెనీ యొక్క చట్టబద్ధ ఆడిటర్లు వాటిని సమీక్షించినారు.

బోర్డ్ డైరెక్టర్ల తరపున మరియు కొరకు
పంకజ్ గోయల్
మేనేజింగ్ డైరెక్టర్
DIN : 00010059
ప్రదేశము: సికింద్రాబాద్
తేది: 09.05.2025

# మంత్రుల పర్యటనను విజయవంతం చేయండి

**దమ్మపేట, మే 9(నినాదం న్యూస్):** అశ్వారావుపేట మండలంలో నారవారిగూడెం పామాయిల్ ఫ్యాక్టరీలో తెలంగాణ రాష్ట్ర మంత్రులు పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన విచేస్తున్న క్రమంలో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మద్దిశెట్టి సత్యప్రసాద్ శుక్రవారం వారం ఒక ప్రకటనలో తెలిపారు. అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ నందు ఆరు 33/11కేవి సబ్ స్టేషన్ ల శంకుస్థాపనకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యే లు, జిల్లా అధ్యక్షులు, ఇరిగేషన చైర్మన్‌లు వసుండగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,పాల్గోని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు.



# ఎస్పీని కలిసిన ఎస్వీ కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశులు

**సూర్యాపేట ప్రతినిధి, మే 09( నినాదం న్యూస్):** సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహను సూర్యాపేట ఎస్వీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డా. వి. వెంకటేశులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కళాశాలలో యాంటీ రాగింగ్ , షీ టీం కమిటీల పట్ల ఇరువురు చర్చించారు. ఆయనతోపాటు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మధుసూదన్ పాల్గొన్నారు.



సంపాదకీయం

## యుద్ధానికి కాలుదువ్విన పాక్..

# పీచమణచాల్సిందే

.పాకిస్తాన్ ఉగ్రవాదానికే జై కొట్టింది. పహల్గామ్ దాడికి ప్రతిగా భారత్ కేవలం ఉగ్రస్థావరాలపైనే దాడికి దిగింది. వందమంది ఉగ్రవాదులను హతమార్చింది. కానీ దీనిని తట్టుకోలేకపోయిన పాక్...భారత్‌పై డ్రోన్ దాడులతో యుద్ధానికి కాలుదువ్వింది.మొత్తంగా ఇప్పుడు భారత్, పాక్‌ల మధ్య యుద్ధం అనివార్యం అయ్యింది. ఉగ్రవాదులను అంతమొందిస్తామని, వారికి అండగా ఉండబోమని ప్రపంచానికి చెప్పాల్సిన పాకిస్థాన్ భారత్‌తో యుద్ధానికి సిద్ధమయ్యింది. ఈయుద్ధం ఇక ఇదే చివరిది కావాలి. పాక్ ప్రపంచపటంలో ఉంటుందా లేదా తేల్చాలి. గతానుభవాల దృష్ట్యా భారత్ గట్టి గుణపాఠం చెప్పాలి. ఉగ్రస్థావరాలను ధ్వంసం చేస్తే తట్టుకోలేక పోయిన పాక్ భారత పౌరులు లక్ష్యంగా దాడులకు దిగింది. మన రక్షణ దళాలు అత్యంత సమర్థంగా వాటిని తిప్పికొట్టడమే గాకుండా కరాచీకి చెందిన నావల్ బేస్‌పై దాడులు చేసింది. అలాగే లాహోర్ ఎయిర్ బేస్‌ను ధ్వంసం చేసింది. మొత్తంగా ఇది పరిమిత యుద్ధంగా గాకుండా పూర్తిస్థాయి యుద్ధంగా మార్చేలా పాక్ తనకుతాను రంగంలోకి దిగింది. ఓ రకగా భారత్ ఈ అవకాశాన్ని వినియోగించు కుని పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను స్వాధీనం చేసుకోవాలి. పాక్‌లో ఉన్న ఉగ్రస్థావరాలను పూర్తిగా మట్టుబెట్టాలి. అప్పుడే దానికి బుద్ధి వస్తుంది. ఉగ్రవాద చర్యలకు భవిష్యత్‌లో పాక్ అండగా నివకుండా ప్రపంచం ముందు దోషిగా నిలబెట్టాలి. ఎంత వారించినా.. వద్దన్నా.. కయ్యానికి కాలు దువ్వినటువంటి పాకిస్తాన్ కు ఇప్పుడు చుక్కలు కనబడుతున్నాయి. యుద్ధమంటే ఆషామాషీ కాదని గతంలో అనుభవాలు ఉన్నా...మళ్లీ కాలు దువ్వింది. దీంతో భారత్ దాడులకు పాక్ కకావికలమవుతోంది. భారత్ ప్రతిదాడులతో పాకిస్తాన్ అల్లకల్లోలం గా మారింది. భారత్ దాడులతో పొరుగుదేశం పాకిస్తాన్ తీవ్రంగా నష్టపోయింది. ప్రధాని సహా కీలక నేతలు అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన పరిస్థితి నెలకొంది. బారత్ మెరుపుదాడులతో పాకిస్తాన్ ఆర్మీ క్యాంపుల్లో భయం నెలకొంది. అంతర్జాతీయంగా పాకిస్తాన్‌కు మద్దతు కరువైంది. వద్దని ఎంత వారించినా పాకిస్తాన్ కయ్యానికి కాలు దువ్వింది. భారత్ సైన్యం దాడులతో పాకిస్తాన్ ఖంగుతింటోంది. ఈ క్రమంలో అక్కడ ఉన్నటువంటి ప్రజలే ప్రభుత్వంపై తిరగబడే పరిస్థితి పాకిస్తాన్‌లో కనిపిస్తోంది. సరిహద్దుల వద్ద ఉల్లంఘనలకు పాల్పడుతూ గురువారం రాత్రి పాక్ జరిపిన దాడులకు భారత సైన్యం గట్టిగా బదులిచ్చింది. భారత్‌లోని 15 నగరాల్లో ఉన్న సైనిక స్థావరాలపై పాకిస్థాన్ క్షిపణులు, డ్రోన్లతో పెద్దఎత్తున దాడి చేసింది. ఆ దాడుల్ని సమర్థంగా అడ్డుకున్నామని భారత రక్షణ శాఖ ప్రకటించింది. ప్రతిగా లాహోర్ సహా పాక్ చెందిన 9 ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలపై భారత్ సైన్యం భీకర దాడులు చేసింది. దాంతో మరింత రెచ్చిపోయిన పాక్ డ్రోన్లు, రాకెట్లతో సరిహద్దుల్లో దాడులకు పాల్పడింది. అయితే భారత్ సైన్యం వాటిని గాల్లోనే అడ్డుకుని ధ్వంసం చేసింది. అలాంటి అధునాతనమైన సిస్టమ్ భారత్‌కు అందుబాటులో ఉంది. కాగా పహల్గాం దుర్ఘటన అనంతరం భారత సరిహద్దులో సవాళ్లను ఎదుర్కొంటున్న పాకిస్థాన్‌కు బలోచిస్థాన్‌లో మరో ఎదురుదెబ్బ తగిలింది. బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) ఏకంగా పాక్ సైన్యంపై విరుచుకుపడింది. బీఎల్ఏకు చెందిన 'డెత్ స్క్వాడ్' కలత్ జిల్లాలోని మంగోచెర్ నగరాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకుంది. ప్రభుత్వ కార్యాల యాలు, భవనాలను కూడా తన కంట్రోల్‌లో ఉంచుకుంది. బలోచ్ తిరుగుబాటుదార్లు ఆర్మీ క్యాంపుపై దాడి చేసి, ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. పాక్ తన సైన్యాన్ని భారత్ సరిహద్దుకు తరలిస్తున్న తరుణంలో బలూచ్‌లో ఎదురుదెబ్బ తగిలింది. ఎన్నో ఏళ్లుగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ వస్తున్న పాకిస్థాన్ తమ దేశంలో టెర్రరిస్టులు లేరని ఇంతకాలంగా బుకాయిస్తోంది. ఈ నేపథ్యంలో యూకేలోని ఇండియా హైకమిషనర్ విక్రమ్ దొరైస్వామి ప్రపంచ దేశాల ముందు కీలక ఆధారాలు తీసుకొచ్చారు. ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్‌లోని టెర్రరిస్టు క్యాంపుల మీద భారత్ జరిపిన దాడుల్లో జైషే ఉగ్రవాది అబ్దుల్ రౌఫ్ అజహర్ చనిపోయాడు. దీంతో అతడితో పాటు-ఇతర టెర్రరిస్టుల అంత్యక్రియలకు అక్కడి ఆర్మీ, సర్కారు అధికారులు హాజరై, నివాళులు అర్పిస్తున్న ఫొటోలను యూకే మీడియాకు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో బయటపెట్టారు. ఇందులో టెర్రరిస్టుల శవపేటికపై పాక్ జెండాలు కప్పి ఉన్నాయి. దీని ద్వారా ఉగ్రదాదుల వెనుక ఎవరు ఉన్నారు, వాళ్లకు ఇన్నాళ్లూ అండగా ఉంటోంది ఎవరనేది ప్రపంచానికి స్పష్టం చేశారు. టెర్రరిస్టుల వెనుక పాకిస్థాన్ ఉందనే దానికి ఇంతకుమించి మరో ఆధారం మరోటి ఉండదు. దీంతో ప్రపంచం ముందు అడ్డంగా బుక్కయింది.. ఇప్పుడు పాక్ మొహం ఎక్కడ పెట్టుకుంటుందనే వ్యాఖ్యలు వినిపిస్తు న్నాయి. ఆ దేశానికి మద్దతు ఇవ్వడానికి ఎవరూ ముందుకు రారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ప్రజలను సయితం విరాళా అడుక్కునే పరిస్థితికి పాకిస్తాన్ దిగజారింది. అభివృద్ధి చెందడం పక్కన పెట్టి ఉగ్రమూకలను పెంచి పోషించిన పాకిస్థాన్ ఎంతసేపు భారత్ మీద విషం చిమ్ముదామనే ప్రయత్నిస్తూ వస్తోంది. గతంలో జరిగిన అనేక యుద్ధాల్లో దెబ్బతిన్నా బుద్ధి తెచ్చుకోలేదు. ఏళ్లుగా టెర్రరిజాన్ని పెంచి పోషిస్తూ భారత్ మీదకు వదులుతోంది. అదే ఉగ్రవాదులు ఇటీవల పహల్గాంలో టూరిస్టులను బలిగొన్నారు. దీంతో సహించలేకపోయిన భారత సర్కారు.. ఉగ్రవాదులతో పాటు పాక్‌పై అప్రకటిత యుద్ధం ప్రకటించింది. టెర్రరిస్టులతో పాటు వాళ్లకు అండగా ఉన్న దాయాదిపై ప్రతీకార చర్యలు తీసుకుంటోంది. దీనిని సమర్థించాల్సిన పాక్ తన ఉగ్రవాదాన్ని బయట పెట్టుకుని యుద్ధంలోకి దిగింది. ఈ దెబ్బతో ఇక పాక్‌కు బుద్ధి రావాలి. దానిని నడుం విరిగేలా చేయాలి. మరోమారు భారత్ వైపు కన్నెత్తి చూడకుండా చేయాలి. ఈ యుద్ధంతో భారత్ ఇదే విషయం తేల్చితే మనకు భవిష్యత్‌లో మరిన్ని ఉగ్రదాడులకు జరక్కుండా చూసుకోవాలి.

## ఆర్మీ హెడ్ క్వార్టర్స్..

# విమానాశ్రయాలు లక్ష్యంగా దాడులు

- సరిహద్దుల వెంట నిరంతరంగా కాల్పులు
- గురుద్వారాలపైనా దాడులకు యత్నం
- అన్నింటినీ సమర్థంగా తిప్పికొట్టాం
- పాక్కు కోలుకోలేని నష్టం కలిగించాం
- భారతరక్షణ శాఖ వెల్లడి
- అధికారులతో అమిత్ షా చర్చలు



.న్యూఢిల్లీ,మే9(నినాదం న్యూస్): భారత్‌లోని సరిహద్దు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని గురువారం రాత్రి పాకిస్థాన్ డ్రోన్ దాడులకు తెగబడిందని, అయితే వాటిని ధీటుగా భారత సైన్యం తిప్పికొట్టిందని రక్షణశాఖ తెలిపింది. ఆపరేషన్ సింధూర్ కు సంబంధించి భారత ప్రభుత్వం వివరాలు వెల్లడించింది. జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్‌లోని 36 ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని 300 నుంచి 400 డ్రోన్లతో పాక ఈ దాడులకు పాల్పడినట్లు భారత విదేశాంగ శాఖకార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. పాకిస్థాన్ తన పౌర విమానాలను రక్షణ కవచాలుగా ఉపయోగిస్తోందని వెల్లడించింది. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ.. కర్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లతో కలిసి విలేకరుల సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. భారత గగనతల రక్షణ వ్యవస్థలను పరీక్షించడం, నిఘా సమాచార సేకరణే లక్ష్యంగా ఈ దాడులు జరిగాయని తెలిపారు. భారత సరిహద్దుల్లో పాక ఉల్లంఘనలకు పాల్పడుతోంది. పాక దాడులను డ్రోన్లతో తిప్పికొట్టాం. పశ్చిమ సరిహద్దు ప్రాంతంలో పాక దాడులకు పాల్పడింది. లే%ఎ% నుంచి సర్‌క్రీక వరకు 36 చోట్ల దాడులు చేసింది. కైనటిక, నాన్ కైనటిక సాధనాలతో భారత్ పాక దాడుల్ని తిప్పికొట్టింది. పాక డ్రోన్లన్నీ టర్కీకి చెందినవి గుర్తించాం. బఠిండా సైనిక స్థావరంపై దాడికి యత్నించారు. అయితే, పాక దాడులను సమర్థంగా తిప్పికొట్టాం అని కల్నల్ సోఫియా ఖురేషి వెల్లడించారు.భారత మిలిటరీ బేస్‌లు టార్గెట్‌గా పాక దాడులు జరిగాయని సోఫియా ఖురేషి తెలిపారు. ఉత్తర ప్రాంతంలోని 26 ప్రదేశాలు టార్గెట్‌గా పాక దాడులు చేసిందని, పాక డ్రోన్లను భారత బలగాలు కూల్చివేశాయని వెల్లడించారు. ఇక, ఎయిర్ ఫోర్స్ వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ చెప్పిన వివరాల ప్రకారం భారత్ దాడిలో పాకక్కు తీవ్ర నష్టం కలిగింది. పౌర విమానాలను కవచంగా చేసుకుని పాక దాడి చేసింది. కరాచీ-లాహెూర్ మధ్య విమానాలు తిరుగుతున్నాయి. మన వాయుసేన ఎంతో సంయమనం పాటిస్తోంది. ఎయిర్ స్పేస్ మూసివేసినట్లు పాక తప్పుడు ప్రచారం చేస్తోందిని వ్యోమికా సింగ్ తెలిపారు.ఇక, విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రి ఇచ్చిన వివరాల ప్రకారం.. గత రాత్రి పాకిస్థాన్ రెచ్చగొట్టే చర్యలకు దిగింది. పాక దాడులను సమర్థంగా తిప్పికొట్టాం. పలు భారత నగరాలు లక్ష్యంగా పాక దాడులు చేసింది. నిన్నటి దాడుల్లో పాకిస్థాన్‌కే ఎక్కువ నష్టం జరిగిందని అన్నారు. ప్రధానంగా ఆర్మీ హెడ్ క్వార్టర్లు, విమానాశ్రయాలు లక్ష్యంగా పాక దాడులు చేసిందన్నారు. సరిహద్దుల వెంట నిరంతరంగా పౌరులపై కాల్పులు సాగిస్తోందన్నారు. వీటన్నింటిని సైన్యం ధీటుగా ఎదుర్కొందన్నారు. ప్రాథమిక నివేదికల ప్రకారం తుర్కియేకు చెందిన 'ఆసిస్‌గార్డ్ సోంగర్' డ్రోన్లను ప్రయోగించినట్లు తెలిసిందన్నారు. కల్నల్ సోఫియా ఖురేషి అందించిన వివరాల ప్రకారం.. భారత్‌లోని సరిహద్దు జిల్లాలపై పాకిస్థాన్ డ్రోన్, క్షిపణి దాడులకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అమృత్‌సర్ లోని ఓ గ్రామంలో పంటపొలాల్లో గురువారం పేలని పదార్థాలను అధికారులు గుర్తించారు. అనంతరం సైన్యానికి సమాచారం అందించారు. వాటిని సేకరించిన భారత సైన్యం.. విజయవం తంగా నిర్వీర్యం చేసింది. ఆపరేషన్ సిందూర్'తో భారత్-పాక మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇకపోతే గురుద్వారాలపై దాడి చేయడం ద్వారా మతపరమైన ఉద్రిక్తతలకు పాక యత్నించిందని, అయితే దీనిని కూడా తిప్పికొట్టామని మిస్రీ తెలిపారు. ఇకపోతే అనేక రకాలుగా దుష్ప్రచారాలు, ఫేక వార్తల ప్రచారంతో పాక హంగామా సృష్టిస్తోందన్నారు. పాక రెచ్చగొట్టే చర్యలకు దీటుగా బదులిచ్చేందుకు కేంద్రం అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. అన్ని అత్యవసర వ్యవస్థల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది. ఈ క్రమంలో వరుస భేటీలు జరుగుతున్నాయి. తాజాగా కేంద్ర హెూంమంత్రి అమిత్ షా.. డైరెక్టర్ జనరల్ ఆఫ్ బీఎస్ఎఫ్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ సీఐఎస్ఎఫ్, హెూంశాఖలోని సీనియర్ అధికారులతో భేటీ అయ్యారు. సరిహద్దుల్లో , విమానాశ్రయాల్లో భద్రతా ఏర్పాట్లను సవిరీక్షించారు. ఈ సమావేశానికి జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ కూడా హాజరయ్యారు. కేంద్రమంత్రి నివాసంలో ఈ భేటీ- జరిగింది. చొరబాటు- ఘటనలు చోటు-చేసుకుంటు-న్న తరుణంలో పాకత్తో సరిహద్దు పంచుకుంటున్న ఆయా రాష్ట్రాలు ఇప్పటికే కీలక చర్యలు చేపట్టాయి. మన దేశంలోకి చొరబాటుకు యత్నించిన పాకిస్థాన్‌కు చెందిన వ్యక్తిని పంజాబ్ సరిహద్దు వద్ద బీఎస్ఎఫ్‌కు చెందిన జవాన్లు హతమార్చిన సంగతి తెలిసిందే. రాజస్థాన్‌లో 1,037 కిలోవిరీటర్లున్న పాక సరిహద్దును మూసివేశారు. ఎవరైనా సరిహద్దుల వద్ద అనుమానాస్పదంగా వ్యవహరిస్తే.. కాల్చివేసేలా ఉత్తర్వులు జారీ చేశారు. జమ్మూకశ్మీర్‌లోని సాంబ జిల్లాలో సరిహద్దు దాటి చొరబడేందుకు పాక ఉగ్రవాదులు చేసిన ప్రయత్నాలను బీఎస్ఎఫ్ తిప్పికొట్టింది. కనీసం ఏడుగురు ఉగ్రవాదులను మట్టు-పెట్టినట్లు- ఆ వర్గాలు వెల్లడించాయి. పాకిస్థాన్ నేడు కూడా నియంత్రణ రేఖకు ఆవలివైపు నుంచి భారీస్థాయిలో షెల్లింగ్ కొనసాగిస్తోంది. ముఖ్యంగా ఉరి, జమ్మూకశ్మీర్ ప్రాంతాల్లో వీటి తీవ్రత ఎక్కువగా ఉంది. చాలామంది ప్రజలు ఇప్పటికే ఈ ప్రాంతాల్లో ఇళ్లు ఖాళీ చేసి వెళుతున్నారు.

## భారత్,పాక యుద్ధవేళ

# చొరబాట్లకు యత్నించిన ముష్కరులు




.న్యూఢిల్లీ,మే9(నినాదం న్యూస్):భారత సైన్యం కొడుతున్న దెబ్బలకు పాకిస్తాన్‌కు చుక్కలు కనిపిస్తున్నాయి. పాకిస్తాన్ పెంపుడు కుక్కలైన టెర్రరిస్టులను సైన్యం ఏరిపారేస్తోంది. తాజాగా భారత్‌లోకి చొరబడ్డానికి ప్రయత్నించిన 7 గురు టెర్రరిస్టులను బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ అంతం చేసింది. శుక్రవారం పాక రేంజర్ల సాయంతో 7 గురు టెర్రరిస్టులు జమ్మూకాశ్మీర్‌లోని సాంబ సెక్టార్‌లోకి చొరబడ్డానికి ప్రయత్నించారు. అప్రమత్తం అయిన బార్డర్ సెక్యూరిటీ- ఫోర్స్ వారిని కాల్చిపడేసింది. ఆపరేషన్ సిందూర్ కారణంగా 100 మంది దాకా -టెర్రరిస్టులు బలయ్యారు. దీంతో పాకిస్తాన్ తట్టు-కోలేకపోయింది. భారత్‌ను దెబ్బ తీయడానికి ప్రయత్నాలు మొదలుపెట్టింది. న 15 చోట్ల సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు చేసింది. చైనా మిస్సైల్స్, డ్రోన్లతో రెచ్చిపోయింది. భారత సైన్యం వాటిని ధ్వంసం చేసి పడేసింది. ఈ నేపథ్యంలోనే మరోసారి లైన్ ఆఫ్ కంట్రోల్ పొడువునా పాకిస్తాన్ రేంజర్లు దాడులకు పాల్పడ్డారు. మిలటరీ స్టేషన్లను ఇతర నగరాలను టార్గెట్ చేస్తూ మిస్సైల్స్, డ్రోన్లను ప్రయోగించారు. భారత సైన్యం వారి ప్రయత్నాలను సమర్ధవంతంగా తిప్పికొట్టింది.

**ఉగ్రవాదాన్ని సహించేది లేదు...**

భారత్-పాకిస్థాన్‌ల మధ్య జరుగుతున్న సైనిక ఘర్షణపై చైనా స్పందించింది. చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి లిన్ జియాన్ మాట్లాడుతూ.. భారత్-పాక మధ్య నెలకొన్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా చైనా వ్యతిరేకిస్తుందని తెలిపారు. పొరుగు దేశాలైన భారత్-పాక అంతర్జాతీయ చట్టాలను పాటిస్తూ.. శాంతి, స్థిరత్వం కోసం కృషి చేయాలని కోరారు. పరిస్థితిని మరింత క్లిష్టతరం చేసే చర్యలకు పాల్పడ కుండా సంయమనం పాటించాలని సూచించారు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించడానికి అంతర్జాతీయ సహకారం తీసుకోవాలన్నారు.

**భారత్-పాక మధ్య ఉద్రిక్తతలు:**

ఇండియన్ ప్రీమియర్ లీగ్-2025 సీజన్‌ను బీసీసీఐ నిరవధికంగా వాయిదా వేసింది .ఇండో-పాక మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకుంది. భారత్-పాకిస్థాన్ యుద్ధం అంతకంతకూ ముదురుతుండటంతో ఐపీఎల్-2025ను కొనసాగిస్తారా.. లేదా.. అనే అనుమానాలు నెలకొన్నాయి. భద్రతా కారణాల రీత్యా నిన్న ఢిల్లీ క్యాపిటల్స్-పంజాబ్ కింగ్స్ మధ్య ధర్మశాలలో జరగాల్సిన మ్యాచ్‌ను బీసీసీఐ రద్దు చేసింది. దీంతో పూర్తి సీజన్‌ను నిలిపివేస్తారా అనే అనుమానాలు మొదలయ్యాయి. అందుకు తగ్గట్లే శుక్రవారం విరీటింగ్ తర్వాత ఐపీఎల్-2025ను నిరవధికంగా వాయిదా వేసింది. మిగతా మ్యాచులు జరుగుతాయా.. లేదా అనేది స్పష్టత ఇవ్వలేదు. నిరవధికంగా వాయిదా వేస్తున్నామని చెప్పడంతో ఇక ఈ సీజన్ క్లోజ్ అయినట్లేనని విశ్లేషకులు అంటున్నారు. ఈ విషయంలో బీసీసీఐ మరింత స్పష్టత ఇస్తుందేవెరీ చూడాలి. యుద్ధ పరిస్థితులు చల్లబడ్డాక టోర్నీ నిర్వహణ విషయంలో తమ నిర్ణయాన్ని బోర్డు పెద్దలు మార్చుకుంటారా అనేది చెప్పలేం.

## యుద్ధభూమిలో

# కన్నుమూసిన తెలుగువీరుడు

- నేలకు ఒరిగిన సత్యసాయి జిల్లాకు చెందిన మురళీ నాయక్
- తీవ్ర దిగ్భ్రాంతి చెందిన సిఎం, డిప్యూటి సిఎంలు
- కుటుంబానికి అండగా ఉంటామని ప్రకటన



.న్యూఢిల్లీ, (నినాదం న్యూస్):భారత్, పాకిస్తాన్‌ల మధ్య జరుగుతున్న యుద్ధంలో ఓ తెలుగు జవాన్ వీర మరణం పొందాడు. శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం, కల్లితాండ పంచాయతీకి చెందిన మురళీ నాయక యుద్ధ భూమిలో కన్నుమూశాడు. మురళీ నాయక మరణంతో స్వగ్రామంలో విషాదం నెలకొంది. తల్లిదండ్రులు శ్రీరాం నాయక, జ్యోతీ బాయిలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఈ వీర జవాన్ ఈ దంపతుల ఏకైక సంతానం కావటం గమనార్హం. వీర జవాన్ మురళీ నాయక మరణంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. ఈ మేరకు శుక్రవారం తన ట్విటర్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. ' దేశ రక్షణలో శ్రీ సత్యసాయి జిల్లా, పెనుకొండ శాసన సభ నియోజకవర్గం, గోరంట్ల మండలానికి చెందిన మురళీ నాయక అనే సైనికుడు ప్రాణాలు కోల్పోవడం విషాదకరం. దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళీ నాయకక్కు నివాళులు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా జమ్మూ కాశ్మీర్ యుద్ధ భూమిలో పోరాడుతూ.. రాష్ట్రానికి చెందిన మురళీ నాయక వీరమరణం పొందడం తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. మురళీ నాయక చూపిన ధైర్య,సాహసాలు రాష్ట్రానికే గర్వకారణమని పేర్కొన్నారు. మురళీ నాయక పార్థివ దేహానికి రాష్ట్ర ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరిపిస్తామని తెలిపారు. ఆయన కుటుంబానికి అన్నివిధాలా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. మురళి నాయక మృతి చెందడంతో వీర జవానుకు పలువురు నేతలు నివాళులర్పించారు. ఎపి డిప్యూటి సిఎం శుక్రవారం పోస్టు పెడుతూ ...ఆపరేషన్ సిందూర్ లో భాగంగా జమ్మూ కాశ్మీర్ యుద్ధభూమిలో పోరాడుతూ మన రాష్ట్రానికి చెందిన మురళి నాయక వీరమరణం పొందడం నన్ను తీవ్ర ఆవేదనకు



గురిచేసింది. మురళి నాయక చూపిన ధైర్య, సాహసాలు రాష్ట్రానికే గర్వకారణం. మురళీ నాయక పార్థివ దేహానికి రాష్ట్రప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరిపిస్తాం. ఆయన కుటుంబానికి అన్నివిధాలా అండగా నిలుస్తామని పేర్కొన్నారు.

# యుద్ధవార్తల కవరేజ్‌లో జాగ్రత్తలు

**-సంయమనంతో నడుచుకోవాలన్న రక్షణశాఖ**



.న్యూఢిల్లీ,మే9(నినాదం న్యూస్): దేశ భద్రతకు సంబంధించిన యుద్ధవార్త సేకరణలో జాగ్రత్తగా ఉండాలని జర్నలిస్టులకు రక్షణశాఖ హెచ్చరించింది. అడుగడుగునా ప్రమాదం పొంచివున్న సమయంలో జాగరూకత తో విధులునిర్వహించాలని సూచించింది. ఆపరేషన్ వార్తలు, దళాల కదలికల కవరేజీల విషయంలో విరీడియా కొంత సంయమనం పాటించాలని రక్షణశాఖ ఓ ప్రకటనలో సూచించింది. 'భద్రతా దళాల ఆపరేషన్ల ఫలితాలను ప్రభావితం చేసే సమాచారాన్ని వెల్లడిస్తే.. వారి ప్రాణాలకు ముప్పు కూడా రావచ్చు. గతంలో కూడా కార్గిల్ యుద్ధం, 26/11 దాడులు, కాందహార్ హైజాక ఘటనలు అత్యుత్సాహపు రిపోర్టింగ్‌కు నిదర్శనగా నిలిచాయి. కేబుల్ టెలివిజన్ చట్టం ప్రకారం.. ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్ల సమయంలో కేవలం అర్హత ఉన్న అధికారి సమయానుసారం బ్రీఫింగ్స్ ఇచ్చేందుకు అర్హులు. ఈ క్రమంలో అందరూ అప్రమత్తంగా వ్యవహరించి.. సున్నితంగా, బాధ్యతాయుతంగా కవర్ చేయాలని పేర్కొంది. మరోవైపు కేంద్ర ప్రభుత్వం కూడా ఆపరేషన్ సిందూర్ వేళ తప్పుడు వార్తలు ప్రచారంలోకి రాకుండా చర్యలు తీసుకొంటోంది. పీఐబీ ఫ్యాక్ట చెకల్లు నిర్వహిస్తోంది. ఇంతకుముందు గుజరాత్‌లోని పోర్టు సహా, జలంధర్‌లో డ్రోన్, క్షిపణి దాడుల దృశ్యాలంటూ సోషల్ విరీడియాలో పాక అనుకూల వ్యక్తులు వీడియోలు షేర్ చేసిన సంగతి తెలిసిందే. వీటిని భారత్ తిప్పికొట్టింది. పీఐబీ ఫ్యాక్టచెక చేసి.. అవన్నీ అవాస్తవమనని తేల్చింది.

# బానిస సంకెళ్లకు ఉరితాళ్లు - విప్లవ సింహాల గర్జన

**సిపాయిల తిరుగుబాటు మే 10న సందర్భంగా...**

.మొబైల్ ఫోన్లు లేని, వాట్సప్ జాడ లేని, ఇంటర్నెట్ ఊహకు కూడా అందని రోజుల్లో మీరట్ నుండి ఢిల్లీ వరకు ఒక మహా విప్లవం ఉప్పెనలా ఎగసింది! దుర్మార్గపు పాలకుల మోసాలు, నిరంకుశ దౌర్జన్యాలు, కుట్రపూరిత పన్నాగాలపై విసిగి వేసారిపోయిన ప్రజల గుండెల్లో విప్లవ జ్వాల రగిలింది! నరాలలో ప్రళయ రుధిరం ఉప్పొంగింది! బానిస సంకెళ్లను తెంచివేయడానికి, స్వేచ్ఛా భారతావనిని ఆవిష్కరించడానికి సింహాల్లా గర్జించడానికి ఎదురు చూస్తున్న ప్రజల ఆరాటమే ఈ పోరాటానికి పిలుపునిచ్చింది. ఆ పిలుపే 1857 మే 10న భగ్గుమన్న సిపాయుల తిరుగుబాటు ! ఇది కేవలం తిరుగుబాటు కాదు ! భారతదేశ ప్రథమ స్వాతంత్ర్య సమర శంఖారావం !

**.దుర్మార్గపు పాలనకు చరమగీతం - రగిలిన ఆగ్రహ జ్వాలలు:** 1857 రాకమునుపే దుష్ట వలస పాలకులు ప్రజల ఆర్తనాదాలు, సమస్యలు పట్టించుకోకుండా కేవలం భారత సంపదను దోచుకోవడానికి కంకణం కట్టుకున్నారు. కంపెనీ స్థానిక ప్రజల జీవనాధారమైన కుల వృత్తులను తుంగలో తొక్కారు. మన ఎగుమతులపై పిడుగులాంటి పన్నులు, వారి దిగుమతులపై నామమాత్రపు పన్నులు విధించి దేశ ఆర్థిక వ్యవస్థను ఛిద్రం చేశారు. వారి దుర్మార్గపు ఆర్థిక దోపిడీ, వివక్షాపూరిత పాలన, నూతన భూస్వామ్య విధానాలు ప్రజలకు నరకం చూపించాయి. వారి దుర్నీతి సామాజిక విధానాలు కూడా విప్లవానికి ఊపిరి పోశాయి. పాశ్చాత్య విద్య, సంస్కృతిని బలవంతంగా రుద్దే ప్రయత్నం ప్రజలలో తీవ్రమైన పరాయీకరణ భావనను కలిగించింది. సాంస్కృతిక విధ్వంసం సృష్టించారు. మత మార్పిడులను ప్రోత్సహించారు. విదేశీ యుద్ధాల్లో భారతీయ సైనికులను బలిపశువులుగా వాడుకున్నారు.

# పేదరికం లేని సమాజామే నా లక్ష్యం

- పేదవారు పైకి వ్చేవరకు పోరాడుతా
- అభివృద్ధి చెందిన వారు పేదలకు సాయపడాలి
- పేదరికం చదువుకు అడ్డం కారాదన్నదే లక్ష్యం
- హంద్రీనీవా పనులను పరిశీలించిన చంద్రబాబు





**అనంతపురం, మే9 (నినాదం న్యూస్) :** పేదవాడు ఆకలితో ఉంటే సమాజానికి మంచిది కాదని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ఆర్థిక అసమానతలు తగ్గించడమే తమ ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు. పేదరికం వల్ల ఎవరికీ చదువుకోలేని పరిస్థితి రాకూడదని అన్నారు. అండదండలు లేక ఎంతో మంది యువత కూలీలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లాలో హంద్రీనీవా పనులను పరిశీలించిన సీఎం.. అక్కడ జరుగుతున్న పనుల తీరును గమనించారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన సభలో మాట్లాడుతూ.. సమాజాన్ని ఆసరా చేసుకొని బాగుపడిన వారు ఆలోచించాలి. ఇంకా ఎంతోమంది పేదరికంలో ఉన్నారు. పేదవాళ్లను పైకి తీసుకొచ్చేందుకు తమ పరిధిలో చేయూత ఇవ్వాలి. కింద స్థాయిలో ఉన్న 20శాతం మందికి అండగా నిలుద్దాం. సూచనలు, సలహాలే కాదు.. అవసరమైతే కాస్త డబ్బు ఖర్చు చేద్దాం. ఆర్థిక అసమానతలు తగ్గించడమే మా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. పేదవారి జీవితాల్లో వెలుగులు తెచ్చేవరకు వారితోనే ఉంటానని చంద్రబాబు చెప్పారు. కష్టపడి చదువుకుని పైకి వచ్చినవారు ఎంతో మంది ఉన్నారని, సరైన సమయంలో సరైన గైడెన్స్ ఉంటేనే జీవితంలో పైకి రాగలమని తెలియజేశారు. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా అనేక సేవలు అందుబాటులోకి తెచ్చామని, మనం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. టెక్నాలజీ సరిగా వాడుకుంటే మనం ముందుకెళ్లగలమన్నారు. మన భూముల్లో ఏయే పంటల పండుతాయో తెలుసుకునే టెక్నాలజీ వచ్చిందని, నేరాలు చేసి ఎవరూ తప్పించుకోలేరని, సిసి కెమెరాలు, డ్రోన్లు ఉన్నాయని చంద్రబాబు స్పష్టం చేశారు.

పేదవాడు ఆకలితో ఉంటే సమాజానికి మంచిది కాదు. వారి జీవితాల్లో వెలుగులు తెచ్చేవరకు వీరితోనే ఉంటా. కష్టపడి చదువుకుని పైకి వచ్చినవారు ఎంతోమంది ఉన్నారు. సరైన సమయంలో సరైన గైడెన్స్ ఉంటేనే జీవితంలో పైకి రాగలం. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా అనేక సేవలు అందుబాటులోకి తెచ్చాం. పనుల కోసం వీరిరు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. 2029 నాటికి పేదరికం లేని సమాజమే నా లక్ష్యం. ఆర్థిక అసమానతలను తగ్గిస్తాం. టె-క్నాలజీ సరిగా వాడుకుంటేనే మనం ముందుకెళ్లగలమని అన్నారు. శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన జవాన్ మురళీ నాయక వీర మరణం పట్ల సీఎం చంద్రబాబు సభలో రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం ప్రకటించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మురళీ నాయక కుటుంబానికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. దేశాన్ని రక్షించగలిగిన సమర్థత ఉన్న నాయకుడు వెరీదీ ఒక్కరే. మన దేశం.. ఉగ్రవాదానికి ఎప్పటికీ వ్యతిరేకం. ప్రజాస్వామ్యంలో ఉగ్రవాదానికి స్థానం లేదు. ప్రపంచంలో ఉగ్రవాదానికి చోటులేదని వెరీదీ ఏనాడో చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదులను మట్టు-బెట్టిన ప్రభుత్వం కేంద్రంలో ఉంది. సరిహద్దుల్లో పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. దేశానికి సేవ చేసేందుకు యువత సైన్యంలో చేరుతున్నారు. సైన్యానికి మనమంతా అండగా ఉంటూ.. వారి పోరాటానికి మద్దతు ఇవ్వాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు,పయ్యావుల కేశవ్, స్థానిక ఎమ్మెల్యలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎంకుగనంగాస్వాగతం పలికారు.

| HINDUJA HOUSING FINANCE | హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com. ప్రధాన కార్యాలయం: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై- 600015, | | |
|---|---|---|---|
| అనుబంధం-4 | స్వాధీనత నోటీస్ | (స్థిరాస్తి కొరకు) | |

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు అధికారాలను వినియోగించుకుంటూ, కంపెనీ అధీకృత అధికారి రుణగ్రహీత(లు) / హామీదారు(ల)కి నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన నియమం 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తేవడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణంగా ప్రజలను హెచ్చరిచడమేమనగా ఆస్తితో వ్యవహరించవద్దని మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు HHFL వారికి దిగువ పేర్కొన్న మొత్తానికి మరియు దానిపై వడ్డీతో & ఛార్జీకి లోబడి ఉంటాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారు(లు)/ రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీమతి మునెప్పగరి మంజుల. (రుణగ్రహీత), 2. శ్రీ రాజేష్. ఎం (సహ-రుణగ్రహీత) ఇరువురి నివాసం: రాకెట్ల గ్రామం, రాకెట్ల పంచాయతీ పరిధిలోని, కనేకల్ తాలూకా, అనంతపురం జిల్లా- 515822. రుణ నం. KA/BLY/URVK/B000000002 | 28.10.2024 & రూ.5,87,951/- (రూపాయలు ఐదు లక్షల ఎనభై ఏడువేల తొమ్మిది వందల యాభై ఒకటి మాత్రమే) | 07.05.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) యొక్క వివరణ - అనంతపురం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు కనేకల్ సబ్-రిజిస్ట్రేషన్ జిల్లాలోని అనంతపురం జిల్లా, కనేకల్ తాలూకా, రెకెట్ల పంచాయతీ పరిధిలో రెకెట్ల గ్రామంలో ఉన్న డోర్ నెం. 4-146, సర్వే నెం. 262-ఎ5, అస్సెస్‌మెంట్ నెం. 9 గల ఆర్.ఎస్. భూమిలో ఏర్పడిన ఓపెన్ సైట్ యావదాస్తి. దిగువ కొలతలు మరియు సరిహద్దులు: కొలతలు:- తూర్పు నుండి పడమర 29.8 అడుగులు లేదా 9.03 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం 35 అడుగులు లేదా 10.61 మీటర్లు, తూర్పు నుండి పడమర 19.5 అడుగులు లేదా 5.91 మీటర్లు మరియు ఉత్తరం నుండి దక్షిణం 19.9 అడుగులు లేదా 3.60 మీటర్ల విస్తీర్ణములో నిర్మించిన ఇల్లు. సరిహద్దులు: తూర్పు: వడ్డే అంజనమ్మ ఇల్లు, పశ్చిమం: రోడ్డు, ఉత్తరం: రాస్తా, దక్షిణం: యెరుకల రాములమ్మ ఇల్లు. | | |

ప్రదేశం: అనంతపురము, తేది: 10-05-2025 సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

# ఢిల్లీ ఎపి భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**అమరావతి, మే9 (నినాదం న్యూస్) :** భారత్, పాకిస్తాన్‌ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రాబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఢిల్లీలోని ఏపీ భవన్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు- చేశారు. పాకిస్తాన్‌తో సరిహద్దు గల రాష్ట్రాలలో ఉన్న లేదా ఆ రాష్ట్రాలకు వెళుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల సౌకర్యార్థం ఈ కంట్రోల్ రూమ్ ఏర్పాటు- చేయడం జరిగిందని సీఎం వెల్లడించారు. జమ్మూ కాశ్మీర్, లడక్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల్లో ఉన్న లేదా రాష్ట్రాలకు వెళుతున్న ఆంధ్రులు సమాచారం, సహాయం కొరకు నిరంతరం పనిచేసే కంట్రోల్ రూమ్‌ను సంప్రదించవచ్చునని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. కంట్రోల్ రూమ్ కాంటాక్ట్ వివరాలు ..011-23387089, 9871999430, 9871999053 అదనపు సమాచారం లేదా సహాయం కొరకు ...ఎం.వి.ఎస్. రామారావు, డిప్యూటీ- కమిషనర్ - 98719 90081, వి. సురేష్ బాబు.. లైజన్ ఆఫీసర్ - 9818395787లను సంప్రదించవచ్చని సూచించారు.

# మురళీ నాయక కుటుంబానికి బాబు పరామర్శ

- దేశం కోసం వీరమరణం పొందాడని కితాబు
- కుటుంబానికి అండగా ఉంటామని భరోసా
- తల్లిదండ్రులను పవన్ కళ్యాణ్ పరామర్శ

**అమరావతి,మే9 (నినాదం న్యూస్) :** భారత్ - పాకిస్థాన్ యుద్ధ భూమిలో వీరమరణం పొందిన తెలుగు జవాన్ మురళీ నాయక కుటుంబాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోన్‌లో పరామర్శించారు. దేశ రక్షణలో పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం కల్లితండాకు చెందిన మురళీ నాయక ప్రాణాలు కోల్పోవడంపై ముఖ్యమంత్రి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మురళీ నాయక తల్లిదండ్రులు జ్యోతిబాయి, శ్రీరాం నాయకలేతో ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు. మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన మురళీ త్యాగాన్ని దేశమంతా గుర్తుపెట్టు కుంటుందన్నారు. 25 ఏళ్ల వయసులోనే దేశం కోసం అమరుడైన మురళీ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. వీరజవాన్ మురళి తల్లిదండ్రుల ఆవేదన తీర్చలేనిదని.. వారు ధైర్యంగా ఉండాలని కోరుతున్నానని సీఎం చంద్రబాబు అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో వీర మరణం పొందిన జవాన్ మురళీ నాయక త్యాగాన్ని భారత జాతి ఎన్నడూ మరచిపోదని డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. జమ్ము కశ్మీర్ సరిహద్దుల్లో శత్రు మూకలతో పోరాడి మరణించిన మురళీ నాయక ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా కల్లి తండాకు చెందిన ఈ యువ జవాన్ దేశ రక్షణకు అంకితమై, సమర భూమిలో అమరులయ్యారన్నారు. ఈ వీరుడి తల్లితండ్రులు జ్యోతి బాయి, శ్రీరామ్ నాయక, ఇతర కుటు-oబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆ కుటుంబానికి భరోసా ఇస్తుందని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

# తిరుమలలో మరోమారు కలకలం

- ఆలయం మీదుగా విమానాల రాకపై ఆందోళన



**తిరుమల, మే9 (నినాదం న్యూస్) :** భారత్ పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో తిరుమలలో భద్రతను కట్టుదిట్టం చేశారు. అయితే తిరుమలలో మరోసారి కలకలం రేగింది.. శుక్రవారం ఉదయం నుంచి శ్రీవారి ఆలయం మీదుగా ఐదు విమానాలు వెళ్లడం ఆందోళన కలిగిస్తోంది.. ప్రతి నిత్యం తిరుమల కొండ పై ఆలయానికి సమీపంలో తరుచూ విమానాలు వెళు తుండడం పట్ల భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు .. ఆగమ శాస్త్ర నిబంధనల ప్రకారం శ్రీవారి ఆలయంపై ఎటువంటి రాకపోకలు సాగకూడదు.. దీనిపై టీటీడీ ఆగమ పండితులు ప్రతీసారి చెబుతా వస్తున్నారు.. కానీ, తిరుమల కొండ గగనతలంలో తరుచూ విమానాలు వెళ్తు న్నాయి.. తిరుమలను నో ఫ్లైజోన్ గా ప్రకటిం చాలన్న తిరుమల తిరుపతి దేవస్థానం విజ్ఞప్తిని విమానయాన శాఖ పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి.. గతంలోనూ శ్రీవారి ఆలయం మీదుగా విమానాలు ఎగడరంపై భక్తులు ఆందోళన వ్యక్తంచూస్తూనే ఉన్నారు.. కానీ, తరచూ.. ఇది రిపీట్ అవుతూనే ఉంది.. మరోవైపు.. శ్రీవారి ఆలయంపై డ్రోన్లు ఎగరడం, వాటిని టీటీడీ విజిలెన్ స్వాధీనం చేసుకోవడం.. కొన్నిసార్లు కేసులు నమోదైన విషయం విదితమే.. అయితే, ఈ రోజు ఉదయం నుంచి ఏకంగా ఐదు విమానాలు శ్రీవారి ఆలయం పరిసర ప్రాంతాల మీదుగా వెళ్లడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు భక్తులు..

# రైతులు బహుళ పంటల(మల్టీక్రాప్)ను చేపట్టేలా అడుగులు వేయాలి

- మేధోమదన సదస్సు ద్వారా మిర్చి టమాట పంటలపై రైతులకు అవగాహన
- ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు సాధించాలి
- నాణ్యమైన పంటలను పండించినప్పుడే గిట్టుబాటు ధర లభిస్తుంది
- ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బీ.రాజశేఖర్

**విజయవాడ,మే9 (నినాదం న్యూస్) :** రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర పొందేలా బహుళ పంటల(మల్టీక్రాప్)ను చేపట్టాల్సిన అవసరం ఉందని టమాట, మిర్చి పంటల రైతులకు సాగులో శాస్త్రీయ విధానం, ప్రకృతి వ్యవసాయం ద్వారా తక్కువ పెట్టుబడితో నాణ్యమైన దిగుబడులను సాధించి ఆర్థిక పురోగతిని సాధించేలా మేధోమదన సదస్సును నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్ తెలిపారు. రాష్ట్ర ఉద్యానశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని జలవనరుల శాఖ కార్యాలయ ఆవరణంలోని రైతు శిక్షణ కేంద్రం నందు రాష్ట్రానికి చెందిన మిర్చి, టమాట రైతులకు అవగాహన కల్పించేందుకు ఉద్యాన అధికారులు, శాస్త్రవేత్తలు ఎగుమతి దారులతో నిర్వహించిన మేధోమదన సదస్సుకు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కార్యక్రమాన్ని జ్యోతిప్రజ్వలన చేసిన అనంతరం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ఉద్యాన రైతులకు మార్కెట్ సౌకర్యం కల్పించి సరైన గిట్టుబాటు ధర కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారన్నారు. ఆయన ఆలోచనల మేరకు టమాట, మిర్చి పంటలను పండించే రైతులకు పంటల దిగుబడి, మార్కెటింగ్, గిట్టుబాటు ధర వంటి విషయాలలో అవగాహన కల్పించేందుకు మేధోమదన సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా రైతులు ఎప్పుడు ఒకే రకమైన పంటలను కాకుండా బహుళ పంటలు (మల్టీక్రాప్)ను చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. చేపట్టే పంటలపై రైతుకు అవగాహన కలిగి ఉండాలన్నారు. నాణ్యమైన విత్తనం, మొక్కల ఎంపిక నుండి నాటడం, పోషణ వంటి విషయాలపై శాస్త్రీయ విధానాన్ని పాటించాలన్నారు. ప్రకృతి వ్యవసాయ విధానాలను పాటించినప్పుడే నాణ్యమైన దిగుబడులను పొందగలుగుతారని తద్వారా గిట్టుబాటు ధర లభించే అవకాశం ఉంటుందన్నారు. శాస్త్రీయ సాగు పద్దతులు, ప్రకృతి వ్యవసాయం, మార్కెట్ సౌకర్యం వంటి విషయాలపై రైతులు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఏ సమయంలో పంటలు చేపడితే మార్కెట్లో డిమాండ్ కలిగి గిట్టుబాటు ధర లభిస్తుందనే విషయంలో వ్యవసాయ ఉద్యాన శాస్త్రవేత్తల అందించిన సలహాలు, సూచనలు పాటించాలన్నారు. ఉదాహరణకు ఇటీవల ఒకానొక సమయంలో టమాట ధర అధికంగా ఉండడంతో పంటకు కాపాలదారుడును ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఏర్పడిందని అదే మరోక సమయంలో పంటకు ధర లేక పంట కోసి రోడ్లపై విడిచే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇటువంటి వ్యత్యాసం రావడానికి గల కారణాలు రైతులకు తెలిసినప్పుడు గిటుబాటు ధర లభించే సమయానికి పంటలు చేపట్టే అవకాశం ఉంటుందన్నారు. సరైన గిట్టుబాటు ధర లభించాలంటే పండించే పంటలో నాణ్యత ప్రమాణాలు ఉండాలన్నారు. వలన వాటి అవశేషాల కారణంగా పంట త్వరగా పాడైపోవడంతో పాటు ఎగుమతుల సమయంలో ధర తగ్గిపోవడం జరుగుతుందన్నారు. దీనిని నివారించేందుకు ప్రకృతి వ్యవసాయ పద్దతులను పాటిస్తూ నాణ్యమైన పంటలు పండించి గిట్టుబాటు ధర పొందడం ఒక్కటే మార్గమన్నారు. రైతులను ఆదుకునేందుకు స్థానికంగానే ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వాతావరణ పరిస్థితులను ముందుగానే అంచనా వేసే సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్నప్పటికి రైతులు పంట నష్టపోవడం దురదృష్టకరమన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు శాస్త్రవేత్తల ద్వారా రైతులకు సరైన సమాచారం పొందాలన్నారు. ఈదురు గాలుల తీవ్రత నుండి పంటను రక్షించుకునేందుకు విండ్ బ్రేకర్లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు ప్రత్యక ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్ తెలిపారు. రాష్ట్ర ఉద్యాన, పట్టుపురుగుల పెంపక శాఖ డైరెక్టర్ డా. కె. శ్రీనివాసులు మాట్లాడుతూ టమాట మిర్చి రైతుల తో సదస్సు నిర్వహించడానికి గల ముఖ్య కారణం మిర్చి పంట సాగులో రైతులు ఎదుర్కొంటున్న సవాళ్ళను అధిగమించేలా అవగాహన కల్పించడమేనన్నారు. ప్రకృతి వ్యవసాయం ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వ స్థాయిలో ప్రత్యేక మిషన్ ఏర్పాటు చేశారని తెలిపారు. మన రాష్ట్రంలో 12 లక్షల మంది రైతులు 6 లక్షల హెక్టార్లలో ప్రకృతి సేద్యం నిర్వహిస్తున్నారన్నారు. ప్రపంచ వ్యప్తంగా జపాన్, జర్మనీ, యూరప్ కు చెందిన అనేక మంది శాస్త్రవేత్తలు ప్రకృతి సేద్యాన్ని ప్రసంశిస్తున్నారన్నారు. రైతులు మోనోక్రాప్ వైపు కాకుండా మల్టీక్రాప్ వైపు దృష్టి సారించాలన్నారు. ఒకే పంట కాకుండా రెండు నుంచి మూడు పంటలు పండించడం ద్వారా రైతు లాభాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. డెల్టా ప్రాంత రైతులు అంతర పంటలగా ఆయిల్ ఫామ్, కోకో పంటలను పండిస్తున్నారని శ్రీనివాసులు తెలిపారు. మేధోమదన సదస్సులో వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ రాష్ట్ర సంచాలకులు విజయ సునీత, ఉద్యాన శాఖ అదనపు సంచాలకులు యం. వెంకటేశ్వర్లు, డా. అశోక్‌కుమార్, హరినాథ్‌రెడ్డి, ఐసిఎఆర్ డైరెక్టర్ యం శేషుమాధవ్, డా. వై.యస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్ డా. వెంకట రమణ, ఐటిసి మేనేజర్ విష్ణువర్ధన్, ఉద్యాన శాఖ శాస్త్రవేత్త డా. శీరిష్, జిల్లా ఉద్యాన అధికారి బాలాజీ కుమార్, ఉద్యాన అధికారులు, రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన టమటా మిర్చి రైతులు, కొనుగోలు, ఎగుమతిదారులు, ప్రాసెసింగ్ యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పేరంటాలు కోరిక తీర్చిన పవన్

- పార్టీ కార్యాలయంలో కలసి భోజనం
- చీరతో పాటు లక్ష నగదు బహుకారణ



**అమరావతి, మే9 (నినాదం న్యూస్) :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరోసారి తన మంచి మనసు చాటుకున్నారు. తన వీరాభిమాని అయిన 96 ఏళ్ల వృద్ధురాలు పోతుల పేరంటాలుతో కలిసి భోజనం చేశారు. పేరంటాలు కోరిక మేరకు శుక్రవారం జనసేన క్యాంప్ కార్యాలయానికి ఆహ్వానించి.. ఆవిడతో కలిసి పవన్ భోజనం చేశారు. అంతేకాదు చీర, లక్ష రూపాయల నగదును కూడా అందించారు. డిప్యూటీ- సీఎంను కలవడమే కాకూండా.. భోజనం చేయడంతో పేరంటాలు సంతోషానికి అవధుల్లేకుండా పోయాయి. పవన్ కళ్యాణ్‌తో పేరంటాలు భోజనం వీడియోస్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. కాకినాడ జిల్లా కొత్తపల్లి మండలం కొత్త ఇసుకపల్లికి చెందిన పోతుల పేరంటాలు.. పవన్ కళ్యాణ్, జనసేన పార్టీకి వీరాభిమాని. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ పిఠాపురం నుంచి పోటీ తెలిసిందే. పవన్ మీది అభిమానంతో ఆయన విజయం సాధించాలని గ్రామంలోని వేగులమ్మ తల్లికి పేరంటాలు పొర్లు దండాలు పెట్టారు. పవన్ గెలిస్తే అమ్మవారికి గరగ చేయించి సమర్పిస్తానని మొక్కుకున్నారు. పవన్ భారీ మెజారితో గెలవడంతో.. తనకు వచ్చే పింఛను సొమ్ములో రూ.2,500 చొప్పున పోగు చేసింది. 2025 మే నెలతో రూ.27 వేలు కాగా.. ఆ సొమ్ముతో అమ్మవారికి గరగ చేయించి సోమవారం సమర్పించారు. ఈ సందర్భంగా పవన్‌తో కలిసి భోజనం చేయాలనుందని చెప్పారు. విషయం తెలుకున్న డిప్యూటీ సీఎం ఈరోజు పేరంటాలును క్యాంప్ కార్యాలయానికి ఆహ్వానించారు. ఆమెతో కలసి భోజనం చేయడంతో పాటు, ఆమెను అక్కున చేర్చుకుని తన ప్రేమను చాటారు.

# మద్యం కేసు దర్యాప్తులో సిట్ దూకుడు

**అమరావతి, మే9 (నినాదం న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ మద్యం స్కాం కేసు దర్యాప్తులో సిట్ అధికారులు దూకుడు పెంచారు. మద్యం కేసులో నిందితుల ఇళ్లపై సిట్ అధికారులు ఇవాళ(శుక్రవారం) హైదరాబాద్‌లో ఒకేసారి సోదాలు చేశారు. ఏపీ లిక్కర్ స్కామ్‌లో హైదరాబాద్‌లో నాలుగు చోట్ల సోదాలు జరిపారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మాజీ కార్యదర్శి ధనుంజయ్ రెడ్డి, మాజీ పీఏ కృష్ణమోహన్ రెడ్డి, ఆయన కుమారుడు రోహిత్ రెడ్డి, భారతి సిమెంట్స్ డైరెక్టర్ బాలాజీ గోవిందప్ప ఇళ్లు, కార్యాలయాలపై సిట్ అధికారులు సోదాలు చేశారు. బంజారాహిల్స్‌లోని రోడ్ నెంబర్ 12లో కల్వ ధనుంజయ రెడ్డి ఇంట్లో ఏపీ పోలీసులు సోదాలు చేశారు. ఏపీ లిక్కర్ పాలసీలో ధనుంజయ రెడ్డి పాత్ర కీలకంగా ఉందని గుర్తించారు. బాలాజీ గోవిందప్ప అందుబాటులో లేకపోవడంతో ఆయన సతీమణికి సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో సిట్ అధికారులు పేర్కొన్నారు. అలాగే కృష్ణమోహన్ రెడ్డి కూడా ఇంట్లో లేకపోవడంతో ఆయన కుమారుడు రోహిత్ రెడ్డికి సిట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. నోటీసులు జారీ చేసి వారి ఇళ్లల్లో సిట్ ప్రత్యేక అధికారులు సోదాలు ప్రారంభించారు. ఒకేసారి హైదరాబాద్‌లో ముగ్గురు కీలక నిందితుల ఇళ్లపై సిట్ అధికారులు సోదాలు జరిపారు. మే 11వ తేదీ తమ ఎదుట విచారణకు హాజరు కావాలంటూ సిట్ అధికారులు నోటీసుల్లో పేర్కొన్నారు. . లిక్కర్ స్కాంలో కృష్ణమోహన్ రెడ్డి కీలకంగా ఉన్నారు. విచారణకు హాజరుకాకుండా కృష్ణమోహన్ రెడ్డి తప్పించుకు తిరుగుతున్నారని అధికారులు తెలిపారు. ముందస్తు బెయిల్ కోసం కృష్ణమోహన్ రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారు. కాగా కృష్ణమోహన్ రెడ్డి సుప్రీంకోర్టులో వేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ డిస్మిస్ అయింది. కాగా.. ఏపీ లిక్కర్ స్కామ్‌లో కుట్ర దాగి ఉందని ఇప్పటికే విచారణలో సీఐడీ అధికారులు తేల్చారు. ముడుపుల రూపంలో రూ. 3200 కోట్లు చేతులు మారినట్లు సీఐడీ అధికారులు గుర్తించారు. ఈ కేసులో ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, గోవిందప్పలు కీలకంగా ఉన్నట్లు సీఐడీ అధికారులు ఇప్పటికే విచారణలో తేల్చారు. భారతి సిమెంట్ డైరెక్టర్ ఉన్న గోవిందప్ప లిక్కర్ విధానంలో ముడుపులు తీసుకున్నట్లు గుర్తించారు. ముందస్తు ప్రణాళిక ప్రకారమే వీరు అనుకున్న ట్లుగా లిక్కర్ పాలసీని తీసుకువచ్చారని గుర్తించారు. ధనుంజయ్ రెడ్డి ఇంట్లో ఏపీ సీఐడీ అధికారులు సోదాలు చేస్తున్నారు. ఇప్పటికే కీలక పత్రాలను సీఐడీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. లిక్కర్ సరఫరా చేసే వారి దగ్గర నుంచి ముడుపులు తీసుకున్నట్లు గుర్తించారు. ముడుపుల ద్వారా వచ్చిన సొమ్మును డొల్ల కంపెనీలకు బదిలీ చేసినట్లు అధికారులు తేల్చారు. పర్సంటేజ్‌లపై చర్చించేందుకు హైదరాబాద్ ,తాడేపల్లిలో మద్యం యజమానులతో చర్చించినట్లు సీఐడీ అధికారులు విచారణలో తేల్చారు.

# అన్నవరంలో అధికారులపై రెచ్చిపోయిన అనంతబాబు

**అన్నవరం, మే9 (నినాదం న్యూస్) :** వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు అన్నవరం సత్యదేవుని ఆలయంలో ఓవరాక్షన్ చేశారు. గురువారం స్వామివారి కల్యాణం జరిగింది. ఈ సందర్భంగా అనంతబాబు సత్యదేవుని దర్శించుకున్నారు. అనంతరం అక్షింతలు ఆలస్యమవడంతో ఆయన ఆలయ అధికారులపై ఇలా రెచ్చిపోయారు. 'వాడెవడు.. వాడి పెత్తనం ఏమిటిక్కడ' అంటూ ఓవరాక్షన్ చేస్తూ రెచ్చిపోయారు. ఆలయానికి వచ్చిన తనకు తగిన గౌరవం ఇవ్వలేదంటూ హడావుడి చేశారు. అక్షింతలు ఇవ్వలేదని కల్యాణ వేదిక వద్దే ఉండిపోయారు. ముఖ్య అతిథులు వెళ్లిపోయినా అనంతబాబు అక్కడే ఉండి అక్షింతలు ఇవ్వాలని పట్టుపట్టారు. ఈవో సుబ్బారావుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ అధికారిని ఉద్దేశించి దూషణలకు పాల్పడి అక్కడి నుంచి వెళ్లిపోయారు. మరోవైపు ఏపీలో పెను సంచలనం సృష్టించిన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో విచారణ వేగవంతం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్న ఈ హత్యకు సంబంధించి నిందితుడు వైసీపీకి చెందిన వ్యక్తి కావడంతో పోలీసులు విచారణను పూర్తిగా నీరుగార్చిన పరిస్థితి. అదే విధంగా ఛార్జ్‌షీట్ దాఖలులో అనేక లోపాలు కనిపించాయి. దీంతో ఈ కేసులో పురోగతి కనిపించకుండా పోయింది. అయితే ఇప్పుడు ప్రభుత్వం మారడంతో ఎట్టకేలకు కేసులో కదలిక వచ్చింది. ఈ కేసుకు సంబంధించి న్యాయం చేయాలంటూ బాధితులు కోరగా.. అందుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కూడా హామీ ఇచ్చారు.

# సీఐడీ విచారణకు సజ్జల



**గుంటూరు,మే9 (నినాదం న్యూస్) :** మంగళగిరి టీడీపీ ఆఫీస్‌పై దాడి కేసులో వైసీపీ నేత, అప్పటి ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఈరోజు (శుక్రవారం) ముందు విచారణకు హాజరయ్యారు. టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో సజ్జలపై కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి విచారణకు రావాల్సిందిగా సజ్జలకు సీఐడీ నోటీసలు జారీ చేసింది. ఈ క్రమంలో ఈరోజు గుంటూరు సీఐడీ ప్రాంతీయ కార్యాలయానికి విచారణకు హజరయ్యారు సజ్జల. సజ్జలతో పాటు దేవినేని అవినాష్ కూడా విచారణకు హాజరయ్యారు. మరోవైపు సజ్జల విచారణ నేపథ్యంలో మాజీ మంత్రులు అంబటి రాంబాబు, విడదల రజిని, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి సీఐడీ కార్యాలయం వద్దకు వచ్చారు. దీంతో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా సీఐడీ కార్యాలయం వద్ద పోలీసులు భారీగా మోహరించారు. కాగా.. 2021 అక్టోబరు 19న మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపై వైసీపీ అల్లరి మూకలు దాడికి తెగబడటం తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే. పార్టీ కార్యాలయంలోకి ప్రవేశించిన వైసీపీ శ్రేణులు విధ్వంసం సృష్టించింది. వైసీపీ మూకల దాడిపై టీడీపీ నేతలు పోలీసులను ఆశ్రయించారు. అయితే వీరి ఫిర్యాదును అప్పటి ప్రభుత్వంలోని పోలీసులు పట్టించుకున్న పాపాన పోలేదు. తిరిగి తెలుగు తమ్ముళ్లపైనే కేసులు పెట్టారు కూడా. ఇక వైసీపీ ప్రభుత్వం పోయి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంగళగిరి అటాక్‌పై సర్కార్ దృష్టి పెట్టింది. ఈ వ్యవహారాన్ని సీఐడీకి అప్పగించింది. ఈ దాడికి సంబంధించి విచారణను వేగవంతం చేసిన సీఐడీ పలు కీలక ఆధారాలను సేకరించింది. అనేక మందిని అరెస్ట్ చేయడంతో పాటు పలువురిని విచారించారు కూడా. విచారణలో భాగంగా ఈ దాడి వెనక సజ్జల రామకృష్ణారెడ్డి, దేవినేని అవినాష్ పాత్ర ఉన్నట్లు గుర్తించారు. దీంతో ఈ కేసులో సజ్జలను ఏ1గా చేర్చారు. అలాగే సజ్జల, అవినాష్‌లకు విచారణకు రావాల్సింది సీఐడీ నోటీసులు జారీ చేసింది. ఈరోజు విచారణకు రావల్సిందిగా నోటీసుల్లో పేర్కొన్నారు. దీంతో కాసేపటి క్రితమే సజ్జల రామకృష్ణారెడ్డితో పాటు దేవినేని అవినాష్ సీఐడీ విచారణకు హాజరయ్యారు. మంగళగిరి కార్యాలయంపై దాడికి సంబంధించి పలు ప్రశ్నలు సంధించనుంది సీఐడీ. మరి సీఐడీ విచారణకు సజ్జల సహకరిస్తారా.. ఏ మేరకు సమాధానాలు చెబుతారో చూడాలి మరి.

# దేశభక్తికి నిలువెత్తు రూపం మహారాణ ప్రతాప్

- ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



నిజామాబాద్ ప్రతినిధి, మే 9 (నినాదం న్యూస్) : ధైర్యానికి, సౌర్యానికి, దేశభక్తికి నిలువెత్తు నిదర్శనం రాణా ప్రతాప్ మహారాజ్ అని, మొఘలుల నియంత పాలనకు వ్యతిరేకంగా పోరాడిన భరతమాత ముద్దుబిడ్డ అని కొనియాడారు. మహారాణా ప్రతాప్ జయంతి పురస్కరించుకుని నగరంలోని ఎల్లమ్మ గుట్ట చౌరస్తాలో బొందిల రజక సంఘం నిర్వహించిన వేడుకలకు ముఖ్యఅతిథిగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. సంఘం పెద్దమనుషులతో కలిసి రాణా ప్రతాప్ చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ధన్ పాల్ మాట్లాడుతూ ఈ దేశంలో పుట్టిన గడ్డిపరక సైతం ఈ దేశ పౌరుషాన్ని, దేశభక్తిని పాలుపంచుకుంటుందని అనడానికి నిదర్శం మహారాణ ప్రతాప్ గుర్రం చేతక్ దీనికి నిదర్శనం అన్నారు. హల్దీ ఘటి యుద్ధంలో వీరోచితంగా పోరాడి తన ప్రాణప్రయస్థితిలో ఉన్న మహారాణ ప్రతాప్ ను రక్షించడానికి 26 అడుగుల కందకం పైనుండి దూకి రక్షించడమే అందుకు నిదర్శనం అన్నారు. మహారాణా ప్రతాప్‌సింగ్ మహారాజ్ విదేశీయులకు సైతం స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. శక్తివంతమైన అమెరికా పైన రెండు దశాబ్దాలు సుదీర్ఘ పోరాటం అనంతరం విజయం సాధించిన వియత్నాందేశ అధ్యక్షుడు స్వయంగా తమ గెలుపుకు మహారాణ ప్రతాప్ సింగ్ మహారాజ్ ప్రేరణదాయకం అని పేర్కొన్న విషయాన్నీ గుర్తు చేసారు. వియత్నాం విదేశాంగ శాఖ మంత్రి భారత దేశ పర్యటనకు వచ్చినప్పుడు స్వయంగా ఉదయపూర్ లో రాణా ప్రతాప్ సమాధిని దర్శించి అక్కడ ఉన్న పిడికెడు మట్టి తీసుకొని ఈ దేశ వీరత్వం ఇక్కడ ఉన్న వీరుల ప్రేరణ మా దేశాన్ని కూడా అవసరమున్నది అని చెప్పి ఆ మట్టిని తీసుకెళ్లి వియత్నాం దేశ మట్టిలో కలపడం జరిగిందన్నారు. భారతదేశానికి,ఇక్కడ పుట్టిన వీరుల పౌరుషానికి ప్రపంచదేశాలు సైతం ఆశ్చర్యపోయాయన్నారు. ప్రస్తుతం జరుగుతున్న భారత్ పాకిస్తాన్ యుద్ధంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చత్రపతి శివాజీ మహారాజ్,రాణా ప్రతాప్ లాంటి వీరుల స్ఫూర్తితో నేడు పాకిస్తాన్ పైన ఉగ్రవాదం పైన ఉక్కు పాదం మోపడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ రుమటాలజీ, ఆర్థరైటిస్ సెంటర్ ఆధ్వర్యంలో 2కే రన్'

- ప్రముఖ రుమటాలజిస్ట్ గ్రీష్మ



నిజామాబాద్ ప్రతినిధి, మే 9 (నినాదం న్యూస్): వరల్డ్ లూపస్ డే సందర్భంగా వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం 2కే రన్ నిర్వహించనున్నట్లు ఉత్తర తెలంగాణలో మొట్టమొదటి రుమటాలజిస్ట్, నిజామాబాద్ రుమటాలజీ, ఆర్థరైటిస్ సెంటర్ వైద్యురాలు గ్రీష్మ తెలిపారు. శుక్రవారం నగరంలోని నిజామాబాద్ రుమటాలజీ, ఆర్థరైటిస్ సెంటర్ లో ప్రముఖ కార్డియాలజిస్ట్ రవి కిరణ్ తో కలిసి ఆమె విలేకరులతో మాట్లాడారు. కీళ్లవాతం(ఆర్థరైటిస్)లో లూపస్ అనేది ప్రమాదకరమైనదని, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు 2కే రన్ నిర్వహిస్తున్నామన్నారు. లూపస్ అనేది ప్రాణాంతకమైనది కాకున్నప్పటికీ రోగనిరోధక శక్తిని దెబ్బ తీస్తుందని, పర్యావసనంగా అవయవాలపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. కిడ్నీ, ఊపిరితిత్తులు, కళ్లు, చర్మం తదితర అవయవాలపై ప్రభావం చూపుతుందన్నారు. లూపస్ అనేది వంశపారంపర్యంగా వచ్చే వ్యాధి అని, ఈ వ్యాధి బారిన పడినవారిలో దీర్ఘకాలిక జ్వరం, కారణం లేకుండా జ్వరం రావడం, రక్తహీనత, శరీరంలో హిమోగ్లోబిన్ శాతం తగ్గుతుందని, అలసట, ముఖంపై దద్దుర్లు వంటి తదితర లక్షణాలు కనిపిస్తాయని వివరించారు. ఈ వ్యాధి ఎక్కువగా 15 ఏళ్ల నుంచి 40 వయస్సు ఆడవారిలో కనిపిస్తుందన్నారు. దీర్ఘకాలంగా కీళ్ల నొప్పులు, జ్వరంతో బాధపడుతున్న వారు, యూరిక్ యాసిడ్ ఎక్కువగా ఉన్న వారు, రుమటాయిడ్, సోరియాటిక్, ఇది వరకు ఆర్థరైటిస్ కు చికిత్స పొందిన వారు రుమటాలజిస్ట్ ను వైద్యులను కలువాలన్నారు. ఎముకలు, నరాల డాక్టర్లు, ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సు చేసిన వారు రుమటాలజిస్ట్ లు కారని స్పష్టం చేశారు. ఎండీ జనరల్ మెడిసిన్(ఫిజిషియన్) పూర్త చేసి మూడేళ్ల డీఎం సూపర్ స్పెషాలిటీ పూర్తి చేసిన వారు మాత్రమే రుమటాలజిస్ట్ లు అని గ్రీష్మ స్పష్టం చేశారు. శనివారం నిర్వహించే 2కే రన్ కు ముఖ్య అతిథులుగా ఐఎంఏ అధ్యక్షుడు అజ్జ శ్రీనివాస్, సెక్రెటరీ విక్రమ్ రెడ్డి, ట్రెజరర్ రాజేందర్, వైద్యులు హాజరవుతారని, నగర ప్రముఖులు, ప్రజలు పాల్గొనాలని కోరారు.

## బైక్ దొంగ అరెస్టు

- వివరాలు వెల్లడించిన సౌత్ రూరల్ సిఐ సురేష్ కుమార్



నిజామాబాద్ ప్రతినిధి, మే 9 (నినాదం న్యూస్) : ఎలాంటి ధృవీకరణ పత్రాలు లేకుండా బైక్ పై ప్రయాణిస్తున్నా పాత నేరస్తుడిని పట్టుకుని విచారించగా మోపాల్ మండలంలో జరిగిన బైక్ దొంగతనాలు కేసులు కొలిక్కి వచ్చాయని నిజామాబాద్ సౌత్ రూరల్ సిఐ సురేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం మోపాల్ పోలీస్ స్టేషన్ లో సిఐ సురేష్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 8న శుక్రవారం మోపాల్ చౌరస్తాలో వాహనాలు తనిఖీ చేస్తుండగా నిజామాబాద్ నగరంలోని రోటరి నగర్ కు చెందిన భూమిగారి నవీన్ అనే నేరస్తుడు పట్టుబడ్డాడన్నారు. అతన్ని విచారించగా మోపాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రెండు బైక్ దొంగతనాల కేసులతో పాటు మోపాల్ మండలంలోని మంచిప్ప గ్రామ శివారులో, ముదక్ పల్లి గ్రామంలోని రెండు గుడిలలో జరిగిన దొంగతనాలు కేసులు కొలిక్కి వచ్చాయన్నారు. నవీన్ పై ఇది వరకే నగరంలోని 4వ టౌన్ పరిధిలో దొంగతనాల కేసులు నమోదు కాగా పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు పంపగా జైలు జీవితం గడిపారన్నారు. నవీన్ ఆటో నడుపుతున్నాడని డబ్బులు సరిపోవడం లేదని మళ్ళీ దొంగతనాలకు చేస్తున్నాడని తెలిపారు. నవీన్ వద్ద రెండు బైక్ లు స్వాధీనం చేసుకుని రిమాండ్ కు పంపుతున్నట్లు సిఐ తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్సై యాదగిరి, ఏఎస్సై రమేష్ తో పాటు సిబ్బందిని సిఐ అభినందించారు.


## భరతమాతకు వీర తిలకం దిద్దేందుకే ఆపరేషన్ సిందూర్

- ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



నిజామాబాద్ ప్రతినిధి, మే 9 (నినాదం న్యూస్) : భరత మాత నుదుట ఉగ్రవాదుల రక్తంతో తిలకం దిద్దేందుకే ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. భారత్ పాకిస్తాన్ మధ్య జరుగుతున్న యుద్ధంలో భారత సైన్యానికి, దేశ ప్రజలకు ఎటువంటి నష్టం జరగకూడదని కోరుతూ నీలకంఠేశ్వరాలయంలో ఎమ్మెల్యే గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్ వైపు శత్రు దేశాలు కన్నెత్తి చూడాలనుకున్నా, ఒక్క భారతీయుడిని ముట్టుకోవాలన్నా ప్రస్తుత యుద్ధం ప్రధాన మోడీ హెచ్చరిక అని అన్నారు. ఇక్కడ ఉన్న కొంతమంది అర్బన్ నక్సలైట్లు ఆపరేషన్ సిందూర్ ని అవమానించే విధంగా మాట్లాడుతున్నారని వారికి సమాధానం ఇస్తూ ఉగ్రవాదాన్ని పెంచి పోషించే పాకిస్తాన్ కు జీ హుజూర్ అనేందుకు కేంద్రంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీ కాదని భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉందని గుర్తు చేశారు. యుద్ధ సమయంలో దేశాన్ని కించపరిచే విధంగా మాట్లాడుతున్న వారిపై దేశద్రోహం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



మహాదేవపూర్ మే 9, ( నినాదం న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో జరిగిన పలు వివాహ వేడుకల్లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పాల్గొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పోత చిన్నోళ్ల బాపు కుమారుడు మనోజ్ సరళ, జాడి రాజేందర్ కూతురు మేఘన అరుణ్ కుమార్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు, మహాదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అలీమ్ ఖాన్, పోల్సాని వంశీ వర్ధన్ రావు, జవ్వాజి తిరుపతి, మహేష్, తోపాటు పలువురు పాల్గొన్నారు.

## పోలీసుల విస్తృత తనిఖీలు



మహదేవపూర్ మే 9 (నినాదం న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల లోని మేడిగడ్డ బ్యారేజ్ వద్ద శుక్రవారం పోలీసులు విస్తృత తనిఖీలు చేశారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన కాలేశ్వరంలో ఈనెల 15 నుండి సరస్వతి పుష్కరాలు జరుగుతున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకున్న ముందస్తు జాగ్రత్తగా ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పి ఎస్ ఐ సాయి శశాంక్ తెలిపారు. మేడిగడ్డ బ్యారేజీ నుండి మహారాష్ట్ర చత్తీస్గడ్ నుండి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి వాహనాల ధ్రువపత్రాలను, వాహనాలలో ప్రయాణించే వ్యక్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సివిల్ పోలీసుల తో పాటు టీజీపీఎస్ పోలీసులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులే లక్ష్యంగా దాడిచేయడం దుర్మార్గచర్య

- ఏపీ ప్రభుత్వ తీరును నిరసిస్తూ కదంతొక్కిన జర్నలిస్టులు
- సాక్షి ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డి ఇంటిపై దాడిని ముక్తకంఠంతో ఖండించిన జర్నలిస్ట్ యూనియన్‌లు




ఖమ్మం, మే 9(నినాదం న్యూస్): జర్నలిస్టల లక్ష్యంగా దాడిచేయడం దుర్మార్గచర్యని, సాక్షి ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డి ఇంటిపై ఏపీ ప్రభుత్వం పోలీసులతో దౌర్జన్యానికి పాల్పడటాన్ని ఖండిస్తూ జర్నలిస్ట్ సంఘాలు ముక్తకంఠంతో నిరసనను వ్యక్తం చేశాయి. ఏపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలతో జర్నలిస్టలను భయభ్రాంతులకు గురి చేయాలని చూస్తోందని విమర్శించారు. సాక్షి ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డి ఇంటిపై ఏపీ పోలీసులు దాడిని ఖండిస్తూ శుక్రవారం జర్నలిస్ట్ సంఘాల ఆధ్వర్యంలో జెడ్పీకార్యాలయం నుంచి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. నల్ల బ్యాడ్జీల ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వ చర్యలను ఖండిస్తూ నినాదాలు చేశారు. పత్రికా స్వేచ్ఛపై, జర్నలిస్ట్‌లపై ప్రభుత్వాల తీరును తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సంఘాల నేతలు ప్రసంగించారు.

**జర్నలిజంపై ముప్పేటదాడి..**

టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి మూల స్తంభమైన జర్నలిస్ట్ వ్యవస్థపై తెలుగు రాష్ట్రాల్లో దాడి జరుగుతోందన్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వాలు వారికి అనుకూలంగా మాత్రమే వార్తలు రాయాలని పత్రికలు, విలేకరులు, ఎడిటర్ల పై దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా విజయవాడలో సాక్షి ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డి ఇంట్లోకి పోలీసులు అక్రమంగా జొరబడటం శోచనీయమన్నారు. ఎడిటర్‌కే రక్షణ లేనప్పుడు సామాన్య జర్నలిస్టు పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. జర్నలిస్ట్ వ్యవస్థకు సంకెళ్లు వేయాలని చూస్తున్న పాలక వర్గాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఇలాంటి దాడులను టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) ఖండిస్తోందన్నారు.

**మీడియా స్వేచ్ఛను హరిస్తున్నారు..**

టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మీడియా స్వేచ్ఛను ప్రభుత్వాలు హరిస్తున్నాయన్నారు. ఇటీవలి కాలంలో జర్నలిస్ట్‌లపై దాడులు పెరిగాయని పేర్కొన్నారు. తమకు అనుకూలమైన వార్తలు ప్రచురించని పత్రికలు, ఛానల్స్‌పై రాజ్యాధికారాన్ని ఉపయోగించి దాడులకు పాల్పడుతున్నారన్నారు. ఈ దాడులను యావత్తు జర్నలిస్ట్ సమాజం ఖండిస్తోందని తెలిపారు. సాక్షి ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డి ఇంటిపై జరిగిన దాడికి ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో మీడియా వర్గాలపై దాడులు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

**సాక్షి ఎడిటర్ ఇంటిపై దాడి హాస్యాస్పదం..**

టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ .. మీడియా స్వేచ్ఛమీద, వ్యక్తిగత స్వేచ్ఛ మీద దాడులు కొనసాగుతున్నాయన్నారు. సాక్షి ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డి ఇంటిపై కక్షపూరిత వైఖరితో, అక్కడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తలు రాస్తున్నారని దాడి చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దీనిని టీడబ్ల్యూజేఎఫ్ ఖండిస్తోందన్నారు. ధనుంజయ్‌రెడ్డి ఏమైనా నేరాలు చేశారా.. అటువంటివి ఏమీ లేకుండా కేవలం జర్నలిస్టలను బెదిరించాలి.. వారిని అనుకూలంగా మలచుకోవాలనే వైఖరితో భయభ్రాంతులకు గరి చేయడం కోసం ఇటువంటి చర్యలకు పాల్పడటం సరికాదన్నారు. అక్కడ ఉన్న జర్నలిస్టలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. వాస్తవాలు రాసిన జర్నలిస్టలపై ఇటువంటి చర్యలకు పాల్పడటం సరికాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, బాధ్యులు గుద్దేటి రమేష్, కొరకొప్పుల రాంబాబు, యలమందల జగదీష్, టీవీఎస్ చక్రవర్తి, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నగర అధ్యక్షుడు మైసా పాపారావు, కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్, బాధ్యులు మోహిద్దీన్, శివానంద, టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, ఆవుల శ్రీనివాస్, కూరాకుల గోపి, వేగినాటి మాధవరావు, మహిళ ప్రతినిధులు వంగూరి ఈశ్వరి,మధుశ్రీ, సాక్షి ఎడిషన్ ఇంచార్జి కేశవ్, బ్రాంచిమేనేజర్ మోహన్‌క్రిష్ణ, సాక్షిటీవీ స్టాఫర్ పి.మహేందర్‌కుమార్, సాక్షి ఏసీఎం శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్ట్ మారెడ్డి నాగేందర్‌రెడ్డి, సాక్షి సిబ్బంది పాల్గొన్నారు. ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శులు ఇటికాల రామకృష్ణ, వంగూరి వెంకటేష్‌లు ఈ నిరసనకు సంఘీభావం తెలిపారు.

## ఫాసిజం, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి




- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్
- సీతారామ ప్రాజెక్టు సత్వరమే పూర్తిచేయాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

ఖమ్మం, మే 9( ఈనాడు న్యూస్): ఫాసిజం, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. శుక్రవారం ఖమ్మం సుందరయ్య భవన్ లో కళ్యాణం వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సిపిఎం జిల్లా కమిటీ సమావేశంలో సుదర్శన్‌రావు మాట్లాడుతూ ఫాసిజం సామ్రాజ్యవాద ధోరణులకు వ్యతిరేకంగా, శ్రామిక వర్గ పోరాటాలను ఉధృతం చేయాలని కోరారు. హిట్లర్ ఫాసిజాన్ని 1945 మే 9 సోవియట్ యూనియన్ ఎర్రసైన్యం ఓడిరచింది అని అన్నారు. ఫాసిజం మానవాళికి అత్యంత ప్రమాదకరం అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు సత్వరమే పూర్తి చేసి పాలేరు రిజర్వాయర్ కి అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ పూర్తి చేయకుండానే ఖమ్మం జిల్లాలో సాగర్ ఆయకట్టు పరిధిలో గోదావరి జలాలు అందించామని మంత్రులు ప్రచారం చేస్తున్నారని, సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయుటకు మరో 19 వేల కోట్ల రూపాయల మేరకు అవసరం అని ప్రభుత్వం ప్రకటించి బడ్జెట్లో కేవలం ఆరు వందల కోట్ల రూపాయలు కేటాయించారని అన్నారు. ఖమ్మం జిల్లాలో రుణమాఫీ నలభై శాతం రైతులకు చేయలేదన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన ధాన్యం, పండ్ల తోటల రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో ఏలాంటి రాజకీయ జోక్యం లేకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందించాలని కోరారు. మే 19న దక్షిణ భారత కమ్యూనిస్ట్ ఉద్యమ నిర్మాత అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సభలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాచర్ల భారతి, బొంతు రాంబాబు, వై.విక్రమ్, భూక్యా వీరభద్రం, మాదినేని రమేష్, ఎర్రా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు అండగా మీడియా అకాడమీ

- రాష్ట్ర మంత్రి పొంగులేటి, ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి
- దివంగత జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థికసాయం అందజేత



వనపర్తి ప్రతినిధి, మే 9 (నినాదం న్యూస్): విధులు నిర్వహిస్తూ అనారోగ్యం, తదితర కారణాలతో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ప్రెస్ అకాడమీ మంజూరు చేసిన ఆర్థిక సహాయ చెక్కులను అందజేశారు. శుక్రవారం హైదరాబాదులోని ప్రెస్ అకాడమీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో మరణించిన జర్నలిస్టుల కుటుంబాల కు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చెక్కులను, ప్రతినెల రూ.3000 చొప్పున పెన్షన్, ఒకటి నుండి పదవ తరగతి లోపు విద్యాభ్యాసం చేసే పిల్లలకు ఒక్కొక్కరికి నెలకు రూ.1000 చొప్పున చెల్లించే ఉత్తర్వులను అందజేశారు. ఈ చెక్కులు అందుకున్న వారిలో వనపర్తి జిల్లా కొత్తకోట మండలానికి చెందిన జర్నలిస్టు శ్రీనివాసచారి, నారాయణపేట జిల్లా జర్నలిస్టులు యాదగిరి మహేష్, రాఘవేందర్, భూత్పూర్ మండలం రాములు, పెద్ద కొత్తపల్లి మండలం ఇస్మాయిల్, గద్వాల కు చెందిన సుగేంద్రనాథ్, మానవపాడుకు చెందిన స్వాములు కుటుంబ సభ్యులు ఉన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి నిధులను పెంచడంతోపాటు.. అమరులైన జర్నలిస్టుల కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులకు ప్రాధాన్యత ఇస్తామని మంత్రి చెప్పారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాల కు ప్రెస్ అకాడమీ నుండి ఆర్థిక సహాయం అందేందుకు ఒక్క రూపాయి ఖర్చు పెట్టనివ్వకుండా దరఖాస్తు పత్రాలను పూరించింది మొదలు..ఆర్థిక సహాయం అందే దాకా కృషి చేసిన టీ యు డబ్ల్యూ జే ఐజేయు రాష్ట్ర కార్యదర్శి మధు గౌడు కు దివంగతులైన జర్నలిస్టుల కుటుంబ సభ్యులు, ఉమ్మడి జిల్లా ఐజేయు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే ఐ జే యు రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ, రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్, వనపర్తి జిల్లా ఐజేయు నాయకులు బి.రాజు, విజయ్, రవికాంత్, మన్యం, వేముల తిరుపతయ్య, సూరంపల్లి గోపాల్, నారాయణపేట జిల్లా అధ్యక్షుడు కోయిలకొండ నారాయణరెడ్డి, నాయకులు రఘు గడప, నక్క శ్రీనివాస్, ఆకుల రాజేష్, సంజీవ ప్రకాష్, విఠోబా, నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనర్ సుదర్శన్ రెడ్డి, కొల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు మాలే రాజేందర్ గౌడ్, ఉపాధ్యక్షుడు సురేష్, ప్రధాన కార్యదర్శి బొల్లం వెంకటస్వామి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా దిశ బ్యూరో ఇన్చార్జ్ సి. నరసింహులు, భూత్పూర్ జర్నలిస్టు నాయకుడు యాదగిరి తదితరులు పాల్గొన్నారు

## అశ్రునయనాలతో గ్రేహౌండ్స్ కానిస్టేబుల్‌కు అంతిమ వీడ్కోలు

- నివాళులర్పించిన మంత్రి పొన్నం, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ




నిజామాబాద్ ప్రతినిధి, మే 9 (నినాదం న్యూస్) : ములుగు జిల్లా వాజేబు ప్రాంతంలో మావోయిస్టులు మందుపాతర పేల్చిన ఘటనలో కన్నుమూసిన గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ వడ్ల శ్రీధర అంత్యక్రియలను ఆయన స్వగ్రామమైన పాల్వంచ మండల కేంద్రంలో అశ్రునయనాలతో గురువారం నిర్వహించారు. రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీ సురేశ్ షెట్కార్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు తదితరులు శ్రీధర్ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జవాన్ లు, గ్రే హౌండ్స్ దళాలు దేశానికి గర్వకారణమని, గ్రే హౌండ్స్ కానిస్టేబుల్ వడ్ల శ్రీధర్ చూపిన ధైర్య సాహసాలు చిరస్మరణీయమని అన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటామని అన్నారు.

## ప్రమాదవశాత్తు దుక్కిటెద్దు మృతి



ఆళ్లపల్లి, మే 9 నినాదం న్యూస్ : గాలి దుమారాం భారీ వర్షం కారణంగా చెట్టు విరిగి ప్రమాదవశాత్తు దుక్కిటెద్దు మీద పడడంతో మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో గురువారం జరిగింది. స్థానికులు బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన కుంజ నాగేష్ సంబంధించిన ఎద్దు గురువారం మేతకు వెళ్లిన సమయంలో సాయంత్రం ఒక్కసారిగా గాలి దుమారానికి ఓ చెట్టు విరిగి ఎద్దు మీద పడడంతో అక్కడికక్కడే మృతి చెందింది. వెటర్నరీ రమేష్ ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఎద్దు విలువ 60 వేలు ఉంటుందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.

## నేటినుంచి కాలేశ్వరంలోనే అధికారులు

- మూడు షిప్టులో విధుల నిర్వహణ
- కలెక్టర్ రాహుల్‌శర్మ





భూపాల్ పల్లి బ్యూరో / మహాదేవపూర్ మే 9(నినాదం న్యూస్): నేటినుంచి అన్ని శాఖల అధికారులు కాలేశ్వరం లోనే బస చేసి అభివృద్ధి పనులను సమీక్షించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు. శుక్రవారం దేవాదాయ శాఖ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు చోటు చేసుకోకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసేలా నేటి నుండి అన్ని శాఖల అధికారులు కాళేశ్వరంలోనే బస చేసి ఏర్పాట్లను పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు. ఆరోగ్య శిబిరాల ఏర్పాట్లు, సాంస్కృతిక కార్యక్రమాలకు అవసరమైన స్టేజి, పారిశుధ్య చర్యలు సిబ్బందికి ఆహార ఏర్పాట్లపై పర్యవేక్షణకు విధులు కేటాయించిన అధికారులు పటిష్ట పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. అత్యవసర వైద్య కేంద్రాలు ఏర్పాటు చేయాలని వైద్యాధికారులకు తెలిపారు. అధికారులు మూడు షిఫ్టులలో విధులు నిర్వహించాలని అత్యవసర మందులు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని వైద్య సిబ్బందికి సూచించారు. అత్యవసర మహాదేవపూర్ లోని సామాజిక ఆసుపత్రిలో 30 బెడ్లు అందుబాటులో ఉంచాలని అంబులెన్స్ 108 సేవలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అనంతరం వి విఐపి గాడ్ గోదావరిలో నీటిమట్టం టెంట్ సిటీని టెన్త్ సిటి వద్ద వర్షం వచ్చిన బురద కాకుండా భక్తులకు ఇబ్బంది లేకుండా ట్రావెల్ చేయాలని పి ఆర్ ఇంజనీరింగ్ అధికారులకు వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్ విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, డిపిఓ వీరభద్రయ్య,ఆర్ అండ్ బి , పి ఆర్ ఇంజనీరింగ్, దేవాదాయ శాఖ అధికారులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## కమనీయం.. రమణీయం శ్రీ లక్ష్మివెంకటేశ్వర స్వామి కల్యాణం

- శ్రీవారి కల్యాణానికి హాజరైన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, మే 9 (నినాదం న్యూస్) :** వీణవంక మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం కమనీయం రమణీయంగా జరిగింది వేలాది మంది భక్తులు హాజరై స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. హుజరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. వీణవంక మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది . ఈ కళ్యాణానికి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హాజరయ్యారు. ప్రతీ ఏటా వీణవంక పున్నం వెంకటేశ్వరస్వామి ఉత్సవాలు నిర్వహిస్తుండగా దానిలో భాగంగా గురువారం ప్రముఖ వేదపండితులు గూడ జగదీశ్వరశర్మ ఆధ్వర్యంలో స్వామి వారి కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి కళ్యాణానికి గ్రామ ప్రజ లతో పాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు, గోవిందమాలధారణ, ఆంజనే యస్వామి మాలధారణ స్వాములు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి కళ్యాణాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ఎంపీపీ రాయిశెట్టి లతశ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ వోరెం భానుచందర్, ఆలయ కమిటీ అర్చకులు సతీష్, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

### భారత్-పాక్ ఉద్రిక్తతల మధ్య

# అందాల పోటీలు

### భారీగా భద్రతా ఏర్పాట్లు చేసిన తెలంగాణ ప్రభుత్వం
### హైదరాబాద్‌తో పాటు పలు ప్రాంతాల్లో గస్తీ తీవ్రతరం



హైదరాబాద్,మే9(ఆర్ఎన్ఎ): భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో మిస్ వరల్డ్ పోటీలకు భారీగా భద్రతా ఏర్పాట్లు చేశారు. అలాగే నగరంతో పాటు విమానాశ్రయం, పోటీలు నిర్వహించే ప్రాంతాల్లో భద్రతనుకట్టుదిట్టం చేశారు. ఉద్రిక్తతల నేపథ్యంలో పోటీల నిర్వాహక సంస్థ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఒత్తిడికి గురవుతున్న వేల రాష్ట్ర ప్రభుత్వం ఆయా దేశాల నుంచి వచ్చిన వారందరి భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. అయితే, హైదరాబాద్‌లోని వ్యూహాత్మక సంస్థల భద్రత, సామాన్య ప్రజల రక్షణకు అత్యంత ప్రాధాన్యమివ్వాల్సి ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో మిస్ వరల్డ్ పోటీలకు మూడు వారాలపాటు– పూర్తిస్థాయి భద్రత పెద్ద సవాల్గానుంది. ఈ నేపథ్యంలో కేంద్రం సూచనల మేరకు నడుచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. గురువారం నాటి పరిస్థితులను చూసి పాకిస్థాన్‌లో ఉన్న అమెరికా పౌరులు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఆ దేశ అధ్యక్షుడు ట్రంప్ సూచించారు. దాంతో మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ సైతం పోటీలను కొనసాగిస్తే తలెత్తే సమస్యలపై ఆలోచిస్తోందని, అంతర్జాతీయంగా అభిప్రాయాలను సేకరిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వంతోనూ ఎప్పటికప్పుడు చర్చిస్తోందని తెలిసింది. మిస్ వరల్డ్ వేడుకలకు 116 దేశాల నుంచి అందాల భామలు రావాల్సి ఉండగా.. గురువారం సాయంత్రానికి 109 మంది వచ్చినట్లు ప్రభుత్వం తెలిపింది. ఇంకా స్పాన్సరర్లు, అంతర్జాతీయ మీడియా రావాల్సి ఉంది. కొందరు పోటీల మధ్యలో చేరుకునేలా ఏర్పాట్లు చేసుకున్నారు. ఇప్పుడు హఠాత్తుగా విమానాల రూట్ల మార్పు, సర్వీసుల రద్దు ప్రభావం సైతం అందాల పోటీలపై ఉంటుందని భావిస్తున్నారు. షెడ్యూల్ ప్రకారం ఈ నెల 10న ప్రారంభ వేడుకల అనంతరం యువతులంతా 12వ తేదీ నుంచి నాగార్జునసాగర్‌లోని బుద్ధవనం, హైదరాబాద్‌లోని చార్మినార్, లాడ్‌బజార్, వరంగల్‌లోని వేయిస్తంభాల గుడి, రామప్ప ఆలయం, యాదగిరిగుట్ట, పోచంపల్లి, మహబూబ్‌నగర్‌లలో పర్యటించేలా ప్రణాళిక రూపొందించారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఈ ప్రాంతాల్లో అందాల భామల పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత కల్పించారు. ఇప్పటికే సిఎం రేవంత్ పోలీస్ ఉన్నతాధికారులతో సమీక్షించి ఆదేశాలు ఇచ్చారు.

## శంషాబాద్ విమనాశ్రయానికి బెరింపులు
### తనిఖీలు చేసి..భద్రత కట్టుదిట్టం



హైదరాబాద్,మే9 (నినాదం): శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు వచ్చింది. విమానాశ్రయంలో బాంబు పెట్టినట్లు మెయిల్ ద్వారా సమాచారం అందింది. దీంతో అప్రమత్తమైన పోలీసులు, సీఐఎస్ఎఫ్ సిబ్బంది డాగ్, బాంబ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేస్తున్నారు. మరోవైపు, భారత్– పాక్ సరిహద్దుల్లో నెలకొన్న తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఇప్పటికే శంషాబాద్ విమానాశ్రయంలో అధికారులు భద్రతను కట్టుదిట్టం చేసారు. సీఐఎస్ఎఫ్ బలగాల పర్యవేక్షణను పెంచారు. 24 గంటల పాటు– డేగ కళ్లతో విమానాశ్రయానికి భద్రత కల్పిస్తున్నారు. స్థానిక శాంతి భద్రతల విభాగం, ఇంటెలిజెన్స్, ఎస్‌బీ పోలీసుల సమన్వయంతో విమానాశ్రయానికి భద్రత కల్పించారు. విమానాశ్రయం చుట్టూ ఏర్పాటు– చేసిన సీసీ కెమెరాల ద్వారా భద్రతను పర్యవేక్షిస్తున్నారు. ప్రయాణికులు 3 గంటల ముందే విమానాశ్రయానికి చేరుకోవాలని అధికారులు సూచించారు. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఆదేశాలతో ప్రయాణికులను క్షుణ్నంగా తనిఖీ చేస్తున్నారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి శ్రీనగర్, అమృత్‌సర్, జోధ్‌పుర్, చండీగఢ్, రాజ్‌కోట్ వెళ్లే విమాన సర్వీసులను అధికారులు రద్దు చేశారు.

## తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

హైదరాబాద్,మే9 (నినాదం): భారత్–పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉద్రిక్తతల దృష్ట్యా దిల్లీలోని తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ఏపి కూడా ఇదే తరహాలె కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసింది. సరిహద్దు రాష్ట్రాల్లో ఉంటున్న లేదా చిక్కుకున్న తెలంగాణ వాసులకు సాయం చేసేందుకు, సమాచారం ఇచ్చేందుకు, వారికి అవసరమైన సేవలు అందించేందుకు ఈ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. ఎలాంటి సాయం కావాలన్నా కంట్రోల్ రూమ్ నంబర్ 011–23380556ను సంప్రదించాలని సూచించారు. కంట్రోల్ రూమ్ నంబర్‌తో పాటు– రెసిడెంట్ కమిషనర్ ప్రైవేటు– సెక్రటరీ, లైజన్ హెడ్ నంబర్ 98719–99044, రెసిడెంట్ కమిషనర్ వ్యక్తిగత సహాయకుడి నంబర్ 99713–87500, తెలంగాణ భవన్‌లో లైజన్ ఆఫీసర్ నంబర్ 96437–23157, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ నంబర్ 99493–51270ను సంప్రదించాలని అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## 11న తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాల విడుదల

హైదరాబాద్హైదరాబాద్,మే9(ఆర్ఎన్ఎ):తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాల విడుదలకు ముహూర్తం ఖరారైంది. ఆదివారం ఉదయం 11 గంటలకు ఫలితాలను సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేయనున్నారు. మే 11వ తేదీ ఉదయం 11 గంటలకు విద్యార్థులు సాధించిన ర్యాంకులు, మార్కుల జాబితాను విడుదల చేయనున్నట్లు– అధికారులు వెల్లడించారు. ఇటీవల తెలంగాణ ఎప్‌సెట్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్– ఫార్మసీ విభాగాల ప్రిలిమినరీ కీ విడుదల చేసిన అధికారులు.. తాజాగా ఫలితాల విడుదలకు రంగం సిద్ధం చేశారు.తెలంగాణలో ఏప్రిల్ 29 నుంచి మే 4 వరకు ఈఏపీ సెట్ పరీక్షలు జరిగాయి. ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా ప్రవేశ పరీక్ష, మే 2 నుంచి 4 వరకు ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష పరీక్షలు నిర్వహించారు. దాదాపు 3లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు. మూల్యాంకనం తరవాత ఫలితాల ప్రకటనకు అధికారులు ఏర్పాటు చేశారు.

# అంగన్‌వాడీలలో.. ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు పెంచాలి

- బడిబాట, అంగన్‌వాడి బాట నిర్వహించాలి
- 10వ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, మే 9(నినాదం న్యూస్) :** రానున్న విద్యా సంవత్సరంలో అంగన్వాడీ కేంద్రాలలో, ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు పెంచాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.అంగన్వాడీల్లో, ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ల పెంపు, పదో తరగతి సప్లమెంటరీ పరీక్షలు తదితర అంశాలపై ఐసిడిఎస్, విద్యాశాఖ సమన్వయ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అంగన్వాడి బాట నిర్వహించి ఆరు సంవత్సరాలలోపు పిల్లలందరినీ అంగన్వాడీలో చేర్పించాలని ఆదేశించారు. అంగన్వాడి సేవలను, నూతన సిలబస్ ద్వారా ఇస్తున్న ప్రత్యేక బోధనను గురించి తల్లిదండ్రులకు తెలియజేస్తూ నమోదును పెంచాలని అన్నారు. అంగన్వాడీలో ప్రీస్కూల్ పూర్తి చేసిన పిల్లలందరి జాబితా మండల విద్యాధికారులకు సమర్పించాలని సూచించారు. ఈ జాబితాలో ఉన్న పిల్లలందరూ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేరేలా ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలకు మార్చాలని ఆదేశించారు. ఇప్పటికే మార్చా ల్సిన అంగన్వాడి కేంద్రాలను గుర్తించా మని, ప్రభుత్వ భవనాల్లో ఈ కేంద్రాలకు కావలసిన వసతులు సమకూరుస్తామని అన్నారు. 2015 నుండి 2023 వరకు పదో తరగతి ఫెయిల్ అయి చదువు ఆపే సిన విద్యార్థులందరినీ గుర్తించి వచ్చే సంవ త్సరం వారు 10వ తరగతిలో ఉత్తీర్ణులై యేలా అవగాహన కల్పించాలని మండల విద్యాధికాలను కలెక్టర్ ఆదేశించారు. ఈ ఏడాది పదో తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులందరూ వచ్చే జూన్ నెలలో సప్లిమెంటరీ రాసి ఉత్తీర్ణులు అయ్యేలా శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి మాట్లాడుతూ మండల విద్యాధికారులు ప్రభుత్వ ప్రాథ మిక, ఉన్నత పాఠశాలను సందర్శిం చాలని ఆదేశించారు. అక్కడ మౌలిక వసతుల కల్పనకు గ్రౌండింగ్ పై దృష్టి పెట్టాలని అన్నారు. సమ్మర్ క్యాంపులను పరిశీలిం చాలని, బడిబాటపై దృష్టి పెట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో డిటిడిఓ పవన్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, కోఆర్డినేటర్లు మిల్కూరి శ్రీనివాస్, ఆంజనేయులు, సిడిపిఓలు సబితా, శ్రీమతి, నర్సింగారాణి, సుగుణ, మండల విద్యాధికారులు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## ట్రావెల్ ఏజెంట్స్ కీలక నిర్ణయం
### తుర్కియే, జర్ బైజాన్‌లకు టూర్లు రద్దు

**న్యూఢిల్లీ,మే9 (నినాదం):** భారత్– పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దాయాది దేశం దుందుడుకు చర్యలను భారత్ సమర్థంగా తిప్పికొడుతోంది. ఈ పరిణామాల నడుమ అంతర్జాతీయ ట్రావెల్ బుకింగ్ సేవలు అందించే పలు ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. పాక్‌కు మద్దతుగా నిలుస్తున్న తుర్కియే, అజర్‌బైజాన్ వంటి దేశాలకు కొత్త బుకింగ్‌లను నిలిపివేస్తున్నట్లు ప్రకటించాయి. ఈ దేశాలకు అనవసర ప్రయాణాలు మానుకోవాలని, అక్కడి సున్నితమైన ప్రాంతాల పర్యటన ప్రణాళికల విషయంలో అప్రమత్తతంగా వ్యవహరించాలని తెలిపాయి. తుర్కియే, అజర్‌బైజాన్, ఉజ్బెకిస్థాన్‌లకు నూతన బుకింగ్‌లను తాత్కాలికంగా నిలిపేయాలని నిర్ణయించినట్లు– పర్యాటక సేవల బ్రాండ్ 'కాక్స్ అండ్ కింగ్స్' వెల్లడించింది. ఈ దేశాలకు అనవసరమైన ప్రయాణాలు మానుకోవాలని భారత ప్రయాణికులకు కాక్స్ అండ్ కింగ్స్ డైరెక్టర్ కరణ్ అగర్వాల్ సూచన చేశారు. పహల్గాం దాడి, తదనంతరం పరిణామాల నేపథ్యంలో ప్రయాణికులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఈజ్‌మైట్రిప్ తెలిపింది. అత్యవసరమైతేనే తుర్కియే, అజర్‌బైజాన్‌లను సందర్శించాలని సూచించింది. ట్రిప్ ఎ÷–లానింగ్‌కు ముందు ట్రావెల్ అడ్వైజరీలను పరిగణనలోకి తీసుకోవాలని ఈజ్‌మైట్రిప్ వ్యవస్థాపకుడు నిశాంత్ ట్వీట్ చేశారు. తుర్కియే, అజర్‌బైజాన్‌లకు అన్ని ప్రయాణ ప్యాకేజీలను నిలిపివేసినట్లు– ట్రావోమింట్ తెలిపింది. ఈ దేశాలకు ఇప్పటికే చేసుకున్న బుకింగ్‌లపై క్యాన్సలేషన్ ఫీజు వసూలు చేయబోమని వెల్లడించింది. అయితే.. అత్యవసర పరిస్థితుల్లో ఎమర్జెన్సీ ÷–లఫైట్ బుకింగ్‌లు అందుబాటు–లో ఉంటాయని చెప్పింది. మరోవైపు.. జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్ తదితర రాష్ట్రాల్లో హోటల్ బుకింగ్‌లు రద్దవుతున్నట్లు– సంబంధిత ప్రతినిధులు తెలిపారు.

## పాక్, భారత్ మధ్య సింధూ జలాల ఒప్పందం
### మాది సహాయక పాత్ర మాత్రమే... ప్రపంచబ్యాంక్ అధ్యక్షుడు బంగా



**న్యూఢిల్లీ,మే9 (నినాదం):**భారత్–పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు భగ్గుమంటున్నాయి. దాయాదిని అన్ని వైపుల నుంచి దిగ్బంధిస్తోన్న కేంద్ర ప్రభుత్వం.. సింధుజలాల ఒప్పందం అమలును నిలిపివేసింది.. దీనిపై తాజాగా ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడు అజయ్ బంగా స్పందిం చారు. ఈ ఒప్పందం విషయంలో ప్రపంచబ్యాంక్ జోక్యం చేసుకొని సమస్యను ఎలా పరిష్కరిస్తుందనే దాని పై ఊహాగానాలు అర్థం లేనివని అన్నారు. ఈ బ్యాంక్ పాత్ర ఒక సహాయకుడిగా మాత్రమే ఉంటుందని బంగా స్పష్టం చేశారు. ప్రస్తుతం బంగా భారత్‌లో పర్యటిస్తు న్నారు. ఆయన ప్రధాని మోదీతో భేటీ– అయ్యారు. ఈ రోజు ఉత్తర్‌ప్రదేశ్‌తో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను కలిశారు. అలాగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. భారత్–పాక్ మధ్య ఉద్రిక్తతల సమయంలో ఆయన మనదేశంలో పర్యటించడం ప్రాధాన్యం సంతరించుకుంది. సింధు, దాని ఉపనదుల జలాలను పంచుకోవడానికి ప్రపంచబ్యాంకు మధ్యవర్తిత్వంతో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఒప్పందం కుదిరింది. దీనిపై 1960 సెప్టెంబరులో నాటి భారత ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ, పాకిస్థాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ సంతకాలు చేశారు. ఒప్పందం ప్రకారం సింధు ఉప నదుల్లో తూర్పున పారే రావి, బియాస్, సట్లెజ్ నదులపై భారతదేశానికి హక్కులు లభించాయి. వీటి సగటు– వార్షిక ప్రవాహం 33 మిలియన్ ఎకరాల అడుగులుగా ఉంది. సింధు నదితోపాటు– దాని పశ్చిమ ఉపనదులైన జీలం, చీనాబ్‌లపై పాకిస్థాన్‌కు హక్కులు దక్కాయి. సింధు నదీ జలాల పంపిణీ ఒప్పంద నియమ నిబంధనలపై పునఃసమీక్ష జరపాల్సి ఉందని భారత్ కొంతకాలంగా డిమాండ్ చేస్తోంది. 1960లో ఒప్పందం కుదిరిన నాటికి, ఇప్పటికీ రెండు దేశాల జనాభాలో, తాగు, సాగు నీటి అవసరాలలో చాలా మార్పులు వచ్చాయనీ, పర్యావరణ, భౌగోళిక, రాజకీయపరంగా కూడా మార్పులు చోటు చేసుకున్నాయని గుర్తుచేసింది. వాటిని పరిగణనలోకి తీసుకొని ఒప్పందాన్ని సమీక్షించాల్సి ఉందని భారత్ స్పష్టంచేసింది. అయితే, దీనిపై పాక్ మాత్రం వ్యతిరేకత వ్యక్తంచేస్తూ వస్తోంది. ఈ పరిణామాల వేళ తాజాగా పహల్గాం దాడితో ఈ ఒప్పందం అమలును భారత్ నిలిపివేస్తూ కఠిన నిర్ణయం తీసుకుంది.

## పిల్లల బంగారు భవిష్యత్ కై ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి

- కోరపల్లిలో మన ఊరు మన బడి కార్యక్రమం




**జమ్మికుంట, మే 9 (నినాదం న్యూస్) :** ప్రభుత్వం పాఠశాలలను బలోపితం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు గ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ర్యాలీ నిర్వహించి ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేస్తున్న సమావేశంలో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య ఉపాధ్యాయులు రవీందర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించి వారి అత్యుత్తమ విద్యకు సహాయ సహకారాలు అందించేలా ఉపాధ్యాయులకు సహకరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను బోధించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని ఈ సంవత్సరము నుండి ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు ఉన్న పిల్లలకు ఉచితంగా పుస్తకాలను సైతం నోట్ బుక్కులను అందజేయడం జరుగుతుందని వెల్లడించారు. ప్రైవేటు పాఠశాలల్లో చదివించే పద్ధతిని తల్లిదండ్రులు మానుకొని తమ గ్రామంలోనే ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదివించి పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ చేయూతన అందించాలని కోరారు.

## మొదటి లబ్ధిదారునికే చుక్కెదురు



**కరీంనగర్, మే 9(నినాదం న్యూస్) :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వ యంతో ఇల్లు లేని పేదలకు సొంత ఇంటిని నిర్మించుకునేందుకు చేపట్టిన పథకంలో ప్రతిష్టాత్మకంగా పైలట్ ప్రాజెక్టు తీసుకున్న కొత్తపల్లి మండలంలోని బద్దిపల్లి గ్రామంలో మొదటి లబ్ధిదారుడుగా ప్రభుత్వం ఇచ్చే మొదటి లక్ష రూపాయలు పొందిన దూలం శారద రాజమౌళి. కానీ ఈ రోజు తన ఇంటికి దారి లేదని రోడ్డు మూసివేసిన వైనం మొదటి లబ్దారుడు కే ఇంత ఇబ్బందులు అయితే వచ్చే రోజుల్లో మిగతా లబ్ధిదారుల పరిస్థితి ఎందని వాపోయారు.

## తడి పొడి చెత్తను వేరు చేసి డంపు యార్డుకు తరలించాలి

- మున్సిపల్ కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్



**కరీంనగర్, మే 9(నినాదం న్యూస్) :** ప్రతి రోజు తడి పొడి చెత్తను వేరు చేసి డంపు యార్డుకు చెత్తను తరలించాలి కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పారిశుధ్యంలో భాగంగా శుక్రవారం రోజు కొత్తగా విలీనం చెందిన మల్కాపూర్, లక్ష్మీపూర్, కొత్తపల్లిలో పర్యటించారు. పారిశుధ్య పనులను తనిఖీ చేసి పరిశీలించి. సంబం ధిత ప్రాంతాల పరిశుభ్రత పై పారిశుధ్య విభాగం అధికా రులు సిబ్బంది కి ఆదేశాలు జారీ చేశారు. మల్కాపూర్, కొత్తపల్లి లో గతంలో వినియోగించిన డంపు యార్డులను తనిఖీ చేశారు. డంపు యార్డు వద్ద ఏర్పాటు చేసి డీఆర్ సీసీ సెంటర్ వర్మికంపోస్టు పిట్స్ ను కూడ పరిశీలిం చారు. అనంతరం పారిశుధ్యంలో చేయాల్సిన సెగ్రిగేషన్, కంపోస్టు తయారీ పై అధికారులు, సిబ్బంది కి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ,ఇంట్లో ప్రతి రోజు ఉత్పత్తి అయ్యే చెత్త ఇంట్లోనే వేరు చేయబడి...బుట్టల ద్వారా నగరపాలక సంస్థ కార్మికులకు అందించాలని కోరారు. చెత్తను సేకరించి స్వచ్ఛ్ ఆటోల ద్వారా కొత్తపల్లి, మల్కాపూర్ దంపు యార్డు వద్ద పొడి చెత్తలోని డబ్బాలు, అట్టముక్కలు ఇతర వస్తువులను డీఆర్ సీసీ కి, తడి చెత్తను స్థానికంగా ఉన్న వర్మికంపోస్టు పిట్స్ ద్వారా సేంద్రియ ఎరువులను తయారు చేయాలని కోరారు. సెగ్రిగేషన్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించి... డంపు యార్డుకు వెళ్లే చెత్తను పూర్తి స్థాయిలో తగ్గించాలన్నారు. నగర వ్యాప్తంగా ప్రడి డివిజన్ లో పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించి...కాలనీలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రతి ఇంటి నుండి చెత్తను కార్మీకులు తప్పకుండ సేకరించి 100 శాతం సెగ్రిగేషన్ చేయాలని ఆదేశించారు. చెత్త సెగ్రిగేషన్ అయితే... డంపు యార్డుకు చెత్త తగ్గుతుందని తెలిపారు. అసిస్టెంట్ కమీషనర్ వేణు మాధవ్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగం రావడం లేదని మనస్థాపంతో యువతి ఆత్మహత్య



**జమ్మికుంట, మే 9 (నినాదం న్యూస్) :** ఇల్లందకుంట మండలంలోని శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన మేకల కవిత (30) అనే యువతి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన మేకల సారయ్య సరోజన దంపతులకు ఇద్దరు అమ్మాయిలు ఒక అబ్బాయి. చిన్నమ్మాయి కవిత ఎంఎస్సీ బీఈడీ పూర్తి చేసింది. అయినప్పటికీ కూతురు ఉద్యోగం రాలేదని తీవ్ర మనస్తాపంతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు తండ్రి సారయ్య పేర్కొన్నారు. మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ప్రొవిషనరీ ఎస్సై దీపక్ కుమార్ తెలిపారు.

## పాకాల రవీందర్ రెడ్డికి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పరామర్శ



**జమ్మికుంట, మే 9 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ పట్టణంలోని కాకతీయకాలనీకి చెందిన ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ నాయకుడు, పాత్రికేయుడు పాకాల రవీందర్ రెడ్డి మాతృమూర్తి పాకాల మాణిక్యమ్మ ఇటీవల మృతిచెందగా వారి గృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి రవీందర్ రెడ్డినీ,అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాణిక్యమ్మ మృతి చెందిన తీరును రవీందర్ రెడ్డిని అడిగి తెలుసుకుని వారికి ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## నీ మరణం వృధా పోదు అమరుడా నీకు వందనాలు

- వంచ శ్రీనివాస్ రెడ్డి, కన్వీనర్ అడ్ హాక్ కమిటీ, టిడిపి పార్లమెంట్ నియోజకవర్గం కరీంనగర్



**కరీంనగర్, మే 9(నినాదం న్యూస్) :** దేశ రక్షణలో భాగంగా జమ్మూ కాశ్మీర్ సరిహద్దుల్లో పాకిస్తాన్ దుండగులు జరిపిన కాల్పుల్లో వీరమరణం పొందిన తెలుగు ముద్దు బిడ్డ మురళి నాయక్ గారు ప్రాణాలు కోల్పోవడం బాదేస్తుంది. దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడికి నివాళు లర్పిస్తూ, వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం తరఫున ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేస్తున్నాం.

# బస్తీ దవఖానాలో సౌకర్యాలు కల్పించండి

**- కొమ్మగళ్ల నవీన్ కుమార్**



**నాచారం, మే9 (నినాదం న్యూస్) :** నాచారం డివిజన్ బీజేపీ అధ్యక్షులు కొమ్మగళ్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో నాచారం లోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ( బస్తీ దవఖానా ) ను సందర్శించడం జరిగింది. బస్తీ దవఖానాలో కనీసం సౌకర్యాలు లేకపోవడం, డాక్టర్ కూడా లేకపోవడం, కనీసం వాటర్ సౌకర్యం లేక పనిచేసే సిబ్బంది పడుతున్న ఇబ్బందులు సంబంధిత అధికారులకు ఫోన్ చేసి వివరించడం జరిగింది. త్వరలో డాక్టర్ ను అందుబాటులో ఉంచడం జరుగుతుందని చెప్పడం జరిగింది. త్రాగు నీరు కొరకు బీజేపీ సీనియర్ నాయకులు కాటిపల్లి రవీందర్ రెడ్డి సంవత్సరం వరకు త్రాగు నీరు అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బీజేపీ సీనియర్ నాయకులు వై. సత్యనారాయణ రావు, జిల్లా నాయకులు మోహన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షులు ప్రకాష్, ఉదయ్ కిరణ్ రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బోరు వేయించి నీటి కొరత తీర్చిన

- **కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్**



**నాచారం, మే9 (నినాదం న్యూస్) :** కుషాయిగూడ గ్రామ ప్రజల కోరిక నెరవే ర్చిన బొంతు శ్రీదేవి యాదవ్. బోరు వేయించి నీటి కొరత తీర్చిన కార్పొ రేటర్. భారీ హనుమాన్ విగ్రహ నిర్మాణం కొరకు దహన సంస్కా రాల నీటి కోసం కుషాయిగూడ గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు జీహెచ్ ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ సహకారం తో కుషాయిగూడ బస్ స్టాండ్ లో పూజలు నిర్వహించిన అనం తరం బోర్ పని ప్రారంభించడం జరి గింది. కుషాయి గూడ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ ని సన్మానించారు.

## భక్తి, శాంతి, రక్షణకు మార్గాలు

- **ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, మే9 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 128 చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్ లో శ్రీధర్మశాస్త్ర సేవా సమితి ఆధ్వ ర్యంలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహిం చిన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తి, శాంతి, రక్షణకు మార్గాలలో స్వామియే శరణం అయ్యప్ప అని తెలిపారు. అయ్యప్ప స్వామి కరుణా కటాక్షలతో ప్రజలంతా సుఖసంతో షాలతో జీవించాలన్నారు. అం తకు ముందు స్థానిక హనుమాన్ దేవాల యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు వరద రాజు, శ్రీశైలం యాదవ్, నరేష్, రాము ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ విజయం పట్ల ప్రత్యేక పూజలు



**అల్వాల్, మే 9 (నినాదం న్యూస్) :** తెలంగాణ దేవాదాయ శాఖ కమిషనర్ హైదరాబాద్ గారి ఉత్తర్వుల మేరకు శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం అల్వాల్ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నందు ఆపరేషన్ సింధూర్ విజయం సాధించినందుకు భారత సైన్యానికి మనోధైర్యం మద్దతుగా శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించటం జరిగినది

## ప్రభుత్వ వైద్య సిబ్బందితో సమన్వయ సమావేశం



**మేడ్చల్ మల్కాజిగిరి, మే9 (నినాదం న్యూస్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. సి. ఉమాగౌరి జిల్లా కోఆర్డినేటర్ హెల్త్ సర్వీసెస్ డా. సునిత తో కలిసి మేడ్చల్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో సమ న్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వైద్య సేవల మెరు గుదల, తక్కువ సమయంలో అత్యవసర చికిత్స అందించేందుకు తీసుకో వాల్సిన చర్యలు, సిబ్బందికి నిబంధనలపై అవగాహన పెంపొందిం చేందు కు శిక్షణ కార్యక్రమాల గురించి చర్చించారు. అలాగే గర్భిణీ స్త్రీలకు మెరు గైన సేవలు, పిల్లల టీకా కార్యక్రమాలపై మరింత దృష్టి పెట్టాలనేది సమా వేశ ముఖ్యాంశం. సమావేశంలో వైద్య సిబ్బంది సమస్యలు, వీలైన పరిష్కార మార్గాలు కూడా చర్చించబడ్డాయి డా. సి. ఉమా గౌరి మాట్లా డుతూ ప్రతి ఒక్కరు సేవా దృక్పథంతో పని చేయాలని, జిల్లా ఆరోగ్య వ్యవ స్థను మరింత శక్తివంతం చేయడానికి ప్రతీ వైద్య సిబ్బంది తమ పాత్రను నిబద్ధతతో నెరవేర్చాలని సూచించారు.

# పుస్తక పండుగకు వేళాయే

- **నగరవాసులను మరో మారు పలకరించనున్న బుక్ ఫెయిర్**
- **పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**




**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** పుస్తక పండుగకు వేళ అయిందని, విలువైన జ్ఞానాన్ని అందించి, తనదైన లోకంలో అనుభూతులను పంచే పుస్తక ప్రదర్శనశాల త్వరలోనే నగరవాసులను మరో మారు పలకరించనుందని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పేర్కొన్నారు. గురువారం తెలంగాణ బుక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మియాపూర్ లో ఈ నెల 16 నుంచి 25వ తేదీ వరకు నిర్వహించనున్న హైదరా బాద్‌లోని మెట్రో బుక్ ఫెయిర్ పోస్టర్ ను పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ వివేకానంద నగర్ లోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా అయన మాట్లాడుతూ సమాజంలో పుస్తకాల పట్ల అవగాహన పెంచాలని, ప్రస్తుతం సెల్‌ఫోన్ లలో లీనమైపోయే సంస్కృతికి ప్రజలు అలవాటు పడిపోయారని అన్నారు. ఇటువంటి సందర్భంలో తెలంగాణ బుక్ ట్రస్ట్ ముందుకు వచ్చి రాష్ట్రవ్యా ప్తంగా పుస్తక ప్రదర్శ కార్యక్రమాలను బ్రహ్మాండంగా నడిపిస్తుందని తెలియజేశారు. హైదరాబాద్‌లో జరిగే మెట్రో బుక్ ఫెయిర్‌ను పుస్తక ప్రియులు సద్విని యోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. బుక్ ఫెయిర్‌లో అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అంతేకాకుండా, పుస్తకాల పట్ల అవగాహన అనేది ప్రతి ఒక్కరికి చాలా అవసర మని అన్నారు. పుస్తక పఠనం అవసరాన్ని గుర్తించిన తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, 1956లోనే నేషనల్ బుక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శనను దేశవ్యాప్తంగా ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. ప్రస్తుత యువతరం అంతా కూడా సెల్‌ఫోన్‌లలో లీనమైపోతున్నారని, పుస్తకాలను చదవడం ఒక అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. శేరిలిం గంపల్లి నియోజకవర్గం అత్యధిక జనాభా, విద్యాసంస్థలు ఉన్నటువంటి ప్రదేశం. అంతేకా కుండా ఐటీ రంగం బాగా విస్తరించిన ప్రాంతం. అన్ని వర్గాల ప్రజలు ఉన్నటువంటి మియాపూర్‌లో బుక్ ఫెయిర్ పెట్టడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ బుక్‌ట్రస్ట్ నిర్వాహకులకు అభినందనలు తెలియ జేశారు. పుస్తక ప్రదర్శనలో విద్యార్థులు, తల్లిదం డ్రులు, యువత పాలుపంచుకుని బుక్‌ఫెయిర్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో నాయకులు నాయినేనీ చంద్రకాంత్ రావు, మల్లయ్య, నరేష్, తెలంగాణ బుక్ ట్రస్ట్ నిర్వాహ కులు కోయ చంద్రమోహన్, ప్రైవేట్ విద్యా సంస్థల (ట్రెస్మ) రాష్ట్ర చైర్మన్ శివరాత్రి యాదగిరి, ఏఐఎఫ్‌డీవై నాయకులు వనం సుధాకర్, దశరథ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాలలో పాల్గొన్న కొలను హనుమంత రెడ్డి





**కుత్బుల్లాపూర్, మే 9 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 128 చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామి ఆలయ విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన మహోత్సవానికి శ్రీ ధర్మ శ్రాస్త సేవ సమితి వారి ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజ కవర్గ ప్రజలు ఎల్లప్పుడు సుఖ: సంతోషాలతో, ఆయురారో గ్యాలతో ఉండాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ టి. లక్ష్మ రెడ్డి, భగత్ సింగ్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు కొండల శ్రీనాథ్ రావు, ప్రధాన కార్య దర్శి సత్యం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బల్ రెడ్డి కాలనీ వాసు లు పెద్దఎత్తున పాల్గొన్నారు.

**నూతన వధూవరులను ఆశీర్వదించిన కొలను హనుమంత రెడ్డి.**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ లోని బహదూర్ పల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్ కుమార్తె వివాహంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి, నరేష్ రెడ్డి,130 డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు .


# యుద్ధ పరిస్థితులపై ప్రజలకు అవగాహన కార్యక్రమం



**జవహర్‌నగర్, మే 9 (నినాదం న్యూస్) :** దేశంలో జరుగుతున్న యుద్ధ వాతావరణం యుద్ధ పరిస్థితులు ప్రజలు తెలుసుకోవాల్సిన మెలకు వలు గురించి జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అరుంధతి నగర్ లో అరుంధతి యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశంలో ప్రస్తుతం నెలకొన్న యుద్ధ పరిస్థితుల గురించి ఆర్ ఏ ఎఫ్, సి ఆర్ పి ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అరుంధతి నగర్ లో ప్రజలకు యుద్ధ వాతావరణంలో అనుకొని సంఘటనలు జరిగినప్పుడు మనం ఏ విధంగా ఆ సవాళ్లను ఎదుర్కో వాలనే అంశంపై సిఆర్పిఎఫ్, ఆర్ ఏ ఎఫ్ జవాన్లు ప్రజలకు అవగా హన కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా చేసి చూపించారు. ఈ సందర్భంగా సిఆర్పిఎఫ్, ఆర్ ఏ ఎఫ్ జవాన్లు మాట్లాడుతూ భారతదేశం గొప్ప దేశమని శాంతి కాముక దేశమని అలాగని పొరుగు దేశం పాకి స్తాన్ కవ్విస్తే తగిన బుద్ధి చెప్పేందుకు భారత సైనికులు ప్రజలు సర్వ సైన్యంతో పోరాటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పాకి స్తాన్ చిలిపి శ్రేష్టలతో ఇప్పటికే ప్రపంచంలో నవ్వుల పాలు అయిం దని తన వక్రబుద్ధితో భారతదేశంపై కవ్వింపు చర్యలకు పాల్పడు తుందని ఈ కవ్వింపు చర్యలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించ బోమని హెచ్చరించారు. అనంతరం ప్రస్తుతం ఈ యుద్ధ వాతావరణం లో అనుకోని సంఘటనలు జరిగినప్పుడు ప్రజలు ఏ విధంగా సవాళ్లను ఎదుర్కోవాలనే అంశంపై ప్రజలకు అవగాహన కల్పించారు.

# ఎదురు కాల్పుల్లో ఘట్‌కేసర్ చెందిన ఏఆర్ కానిస్టేబుల్ మృతి

- **శ్రద్ధాంజలి ఘటించిన మంత్రి శ్రీధర్ బాబు, కలెక్టర్ గౌతమ్, సీపీ సుధీర్ బాబు**





**మేడ్చల్ మల్కాజిగిరి, మే8 (నినాదం న్యూస్):** నక్సలైట్ల కాల్పుల్లో వీర మరణం పొందిన మేడ్చల్ నియోజకవర్గం పరిధి ఘట్కేసర్ కు చెందిన రాచకొండ ఎ ఆర్ జవాన్ తిక్క సందీప్ భౌతిక కాయాన్ని రాచకొండ సీపీ సందర్శించారు. సీపీ తో పాటు రాష్ట్ర ఐటి, పరిశ్రమ, వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల మంత్రి, జిల్లా ఇంఛార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టిపిసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ , మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి తో కలిసి రాచకొండ ఎఆర్ జవాన్ తిక్క సందీప్ భౌతిక కాయానికి పుష్ప గుచ్ఛం పెట్టి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారు రాజిరెడ్డి భౌతికకాయాన్ని కూడా రాచకొండ సిపి సందర్శించి నివాళులు అర్పించారు.

# ఐక్యతతోనే కాలనీల అభివృద్ధి సాధ్యం

- **పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** సంక్షేమ సంఘాల నాయకుల ఐకమత్యంతోనే కాలనీల అభివృద్ధి సాధ్యమని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. శుక్రవారం మియాపూర్ డివి జన్ పరిధిలోని జయప్రకాష్ నారాయణ నగర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీని వారి నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్య వర్గ సభ్యులను ఆరెకపూడి గాంధీ శాలవతో సన్మానించి, అభిన దించారు. అనంతరం ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ జయప్ర కాష్ నారాయణ నగర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వాసులు కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, కాలనీలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయి తెలిపారు. ఏ చిన్న సమస్య ఐన తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని అన్నారు. నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులు కాలనీ వాసులందరికి ఎల్లవేళాలో అందుబాటులో ఉంటూ కాలనీ సమస్యలపై స్పందిస్తూ, ప్రతి ఒక్కరు సమిష్టిగా కలిసి కాలనీ అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఒక ఆదర్శ వంతమైన కాలనీగా తీర్చిదిద్దే క్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సూచించారు. జయప్రకాష్ నారాయణ నగర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరలోనే పూర్తి చేస్తానని అన్నారు. మౌలిక వసతుల కల్పనకై పెద్ద పీట వేస్తానని, కాలనీ అసోసియేషన్ భాగస్వామ్యంతో అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో జయప్రకాష్ నారాయణ నగర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మోహన్ రావు, కార్యవర్గ సభ్యులు మహేశ్వర్ రెడ్డి, కోటి రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, అంజయ్యా, సూర్యనారాయణ, బసవేశ్వరావు, జీవన్, సీతాకుమారి, మంజుల, జగదీశ్వర్ రావు, లక్ష్మారెడ్డి, మోహన్ రెడ్డి, శైలేష్ రెడ్డి, శ్రీధరాచారి, వెంకట్రావు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ ఆర్మీకి సంపూర్ణ మద్దతు



**అల్వాల్, మే9(నినాదం న్యూస్) :** పెహల్గావ్ లో అమాయకుల ప్రాణాలను బలి తీసుకున్న ఉగ్రవాదులను సింధూర్ పేరుతో మట్టుపెట్టిన సందర్భంగా సైన్యం కు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ నాయకులు సంఘీభావ ర్యాలీ వెస్ట్ వెంకటాపురం నుండి భూదేవి నగర్ చౌరస్తా వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిమ్మ అశోక్ రెడ్డి, రాజసింహారెడ్డి, నాగేశ్వరరావు, సిఎల్ యాదగిరి, సూర్య కిరణ్, దేవేందర్, రఘు, భాస్కర్, లక్ష్మణ్ ముదిరాజ్, సంతోష్ రెడ్డి, వీనస్ మేరీ, భ బి త, శకుంతల నాయుడు ,లక్ష్మి, జ్యోతిర్లి, భారీ ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు

# ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- **జయ జయ శ్రీ సుదర్శన దేష్కన్ సోత్ర పాట గోష్టి అల్వాల్**

**అల్వాల్,మే10 (నినాదం న్యూస్) :** జయ జయ శ్రీ సుదర్శన దేశికన్ స్తోత్ర పాట గోష్టి అల్వాల్ జగద్గురు శ్రీ రామానుజ చార్య 1008 జయంతి సందర్భంగా శ్రీ బాలాజీ దేవాలయంలో శనివారం హైదరాబాద్ డాక్టర్ టీం విమలాకర్ ఫౌండేషన్. కిమ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అల్వాల్ ప్రజలు శనివారం రోజున ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు టోకెన్ తీసుకున్న వారికే ఈ అవకాశం ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జయజయ శ్రీ సుదర్శనస్వామితెలియజేశారు ఉచిత శిబిరంలో అల్ట్రాసౌండ్ అబ్డామిన్ ఫైబ్రోస్కాన్ ఈసీజీ హెచ్బిఎస్ ఎజి యు జి ఐ ఇండస్కోపీ టుడికో ఆర్ బి ఎస్ హెచ్ సి వి ప్రోక్టోస్కోపీ సి బి పి లిపిడ్ ప్రొఫైల్ లివర్ ఫంక్షన్ టెస్ట్ లు గ్యాస్ట్రో ని టెస్టినల్ క్యాన్సర్ స్క్రీనింగ్ ఉచిత వైద్య శిబిరాన్ని ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు కొనసాగింపబడుతుందని తెలియజేశారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేస్తున్నామన్నారు

## మాణిక్యేశ్వరి మాత ఉత్సవాలలో పాల్గొన్న కార్పొరేటర్ రావుల శేషగిరి



కుత్బుల్లాపూర్, మే 9 (నినాదం న్యూస్) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిజెపి నేత గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి ఒడిస్సా స్టేట్ రాయగడ్ జిల్లా గుడారి గ్రామం లో ఏడు సంవత్సరములకు ఒకసారి జరిగే మానికేశ్వరి మాత జాతరలో పాల్గొని శ్రీ మాణిక్యేశ్వరి మాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మురళి కృష్ణ, చిన్న మురళి తదితరులు పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టాలి

- **కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్**



**అల్వాల్, మే 9 (నినాదం న్యూస్) :** గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు చర్యలు తీసుకోవాలని మంచినీరు సరఫరా మెరుగుపరచాలని కోరుతూ ఖైరతాబాద్ లోని వాటర్ వర్క్స్ ఎండీ అశోక్ రెడ్డిని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ గురువారం కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో డ్రైనేజీ పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయని అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ నాయకులు మేకల రాము యాదవ్ పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి

- **జోనల్ కమిషనర్**



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, ( నినాదం న్యూస్ ) :** శేరిలింగంపల్లి నియోజ కవర్గం అభివృద్ధికి జీహెచ్ఎంసీ, ఇతర అన్ని అనుబంధ శాఖల అధికా రులు, స్థానిక నాయకులు సమన్వయంతో పనిచేయాలని జోనల్ కమిషనర్ హేమంత్ భోరడే విజ్ఞప్తి చేశారు. శు క్రవారం శేరిలింగంపల్లి వెస్ట్ జోన్ జోనల్ కమిషనర్ గా ఐఏఎస్ హేమంత్ భోరడే నూతనంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి. జగదీశ్వర్ గౌడ్ జోనల్ కమిషనర్ హేమంత్ భోర?డేను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని సీసీ రోడ్లు, నాలా అభివృద్ధి చేయాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ని కలిసి వినతి పత్రాన్ని అందించారు. అనంతరం అయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో మంజూరైన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసేలా అధికారులను ఆదేశించాలని కోరారు. జోనల్ కమిషనర్ స్థానికులంగా స్పందిస్తూ శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రతి డివిజన్ పరిధిలోని కాలనీ, బస్తి అభివృద్ధికి కృషి చేస్తామని, తమ దృష్టికి వచ్చే ప్రతి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోట చలం,
- ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ సత్యనారాయణ




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 09( నినాదం న్యూస్):** సమాజంలో అన్ని దానాల కన్నా రక్తదానం ఎంతో మిన్న అని ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని రక్షించేందుకు మనం అందించే రక్తం ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోట చలం, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ సత్యనారాయణ లు అన్నారు. ఈ నెల 12న నర్సింగ్ డే సందర్భంగా తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు రక్తదానం చేయవచ్చని మనం అందించే రక్తం నిరుపేదలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి గాజుల నరేష్ ఆధ్వర్యంలో 50 మంది నర్సింగ్ ఆఫీసర్స్ రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. నర్సింగ్ ఆఫీసర్స్ నుంచి సేకరించిన రక్తాన్ని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి వచ్చే నిరుపేదల వైద్యానికి అందించనున్నట్లు తెలిపారు. రక్తదానంపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకొని రక్తదానం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎం ఓ లు డాక్టర్ జనార్ధన్, వినయ్, తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి శివ సాయి, జిల్లా అధ్యక్షులు కొండల్, జిల్లా జనరల్ సెక్రటరీ నాగరాజు, తలారి స్వప్న, దుర్గాప్రసాద్, పీ.రాజు రాజీవ్, జగన్, శ్రీకాంత్, శేఖర్ తదితరులు ఉన్నారు.

## ఉద్రిక్తతల నేపథ్యంలో తనిఖీలు

- సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేయవద్దు
- మరిపెడ సీఐ రాజ్‌కుమార్ గౌడ్



**డోర్నకల్/మరిపెడ, మే 09 (నినాదం న్యూస్):** భారత్,పాకిస్తాన్ దేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో మరిపెడ పోలీస్ శాఖ అప్రమత్తమైంది. కేంద్ర హోంశాఖ ఆదేశాల మేరకు రాష్ట్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ముమ్మర తనిఖీలు చేపడుతున్నారు.జిల్లా ఏపీ సమాచారం మేరకు మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో సిఐ రాజ్ కుమార్ గౌడ్ పోలీస్ సిబ్బందులతో ఖమ్మం,వరంగల్ జాతీయ రహదారిపై,బస్టాండ్,వ్యాపార సముదాయాలు,ముఖ్యమైన రద్దీగా ఉండే ప్రాంతాలలో వాహనాలను తనిఖీలు చేశారు. సరిహద్దుల్లో నెలకొన్న పరిస్థితులను దృష్ట్యా..పౌరులు ఎవరు దేశభద్రతకు, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సామాజిక మధ్యమాలలో అనుచిత వ్యాఖ్యలు,తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయవద్దని సీఐ రాజ్ కుమార్ గౌడ్ ప్రజలను కోరారు..సున్నితమైన పరిస్థితుల నేపథ్యంలో చట్టానికి లోబడి నడుచుకోవాలని సూచించారు.ప్రజలకు ఎవరైనా అపరిచితులైన వ్యక్తులు గల్లీలలో తిరుగుతుంటే స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని,లేదా 100 కు డయల్ చేసి తెలపాలని కోరారు.సోషల్ మీడియాలో ప్రజలకు తప్పుడు సమాచారాన్ని అందిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు..ఈ తనిఖీల కార్యక్రమంలో ఎస్సై సతీష్,చిన్న గూడూరు ఎస్సై ప్రవీణ్ కుమార్,సీరోల్ ఎస్సై నాగేష్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

## జవాన్ మురళి నాయక్ మృతి బాధాకరం



**నూతనకల్, మే 9నినాదం న్యూస్:** భారత్-పాక్ యుద్ధ భూమిలో నిమగ్నమైన గిరిజన బిడ్డ తెలుగు జవాన్ మురళీ నాయక్ మరణం బాధాకరమని గిరిజన నాయకుడు భూక్య మహేష్ నాయక్ పత్రికా ప్రకటనలో ప్రగాఢ సానుభూతి తెలిపారు. దేశ రక్షణలో మురళి నాయక్ ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని ఆయన చేసిన ధైర్య సాహసాలు తెలుగు రాష్ట్రాలకి గర్వకారణం అన్నారు.

## విద్యుదాఘాతంతో గేదె మృతి



**డోర్నకల్/మరిపెడ మే 09 (నినాదం న్యూస్):** విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని మాకుల తండాకు చెందిన రైతు బానోత్ సుక్య పాడి గేదె శుక్రవారం గ్రామ శివారులో మేత మేయడానికి వెళ్తున్న సమయంలో రాత్రి బీభత్సంగా విచ్చేసిన గాలికి తెగిపడి ఉన్న విద్యుత్ తీగలు తాకి విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మృతి చెందింది.ఈ గేదె విలువ రూ. 60 వేలు ఉంటుందని రైతు తెలిపారు.. కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకుడు బోడ రమేష్ నాయక్ విద్యుత్ ఏఈ కు ఫోన్ ద్వారా సమాచారాన్ని అందజేశారు..రైతుకు నష్టపరిహారం అందేలా చూడాలని కోరారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

- గాలివానతో నష్టపోయిన ప్రజలను గుర్తించి ఆదుకోవాలని వేడుకోలు



**డోర్నకల్ మే 09 (నినాదం న్యూస్):** గత వారం రోజుల క్రితం కురిసిన అకాల వర్షంతో పాటు బీభత్సంగా విచ్చేసిన గాలి దుమ్ముకు డోర్నకల్ మండలం గొల్లచర్ల పరిధి గ్రామంలోని హున్యా తండా,గోదా తండా,రాము తండా,బలపాల గ్రామాలను డాక్టర్ వివేక్ సందర్శించారు.దాదాపు 10 కుటుంబాలకు ఆస్తి నష్టం జరగగా వారికి ఆర్థిక సహాయంగా దాదాపు లక్ష రూపాయల వరకు చెక్కులను అందించారు.శుక్రవారం ప్రధాన బాధితుడు డిఎస్ఎఫ్ఐ నాయకుడు శ్రీకాంత్ ఆధ్వర్యంలో ప్రతి తండను సందర్శించి వారితో డాక్టర్ వివేక్ మాట్లాడి బాధలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ వివేక్ మాట్లాడుతూ అకాల వర్షం వలన దాదాపు 10 కుటుంబాలు నివసిస్తున్న ఇళ్ల పై కప్పు ఊడిపోయి ఇబ్బందులు పడుతుంటే కనీసం ప్రభుత్వం కానీ ప్రభుత్వ అధికారులు ఎలాంటి సహాయక చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరం అని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.పేరుకే అధికారులు కనీసం ఇప్పటి వరకు నష్టపోయిన గ్రామాలను సందర్శించకపోవడం బాధాకరమని తెలిపారు.ఇప్పటికైనా తండాలు, గ్రామాలను సందర్శించి జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని తెలిపారు.. తక్షణమే ఇల్లు కోల్పోయిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తక్షణ సహాయంగా ప్రతి కుటుంబానికి 10 వేల రూపాయల చొప్పున లక్ష రూపాయల చెక్కులను అందించినట్టు తెలిపారు.ప్రజలకు ఎలాంటి ఆపద కలిగిన నేనున్న అంటూ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ డివై గిరి, డి ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర నాయకులు శాంతి కుమార్, సాయి కుమార్,సూర్య ప్రకాష్,విష్ణు,శివ వర్మ, నరేష్, తరుణ్,వినయ్, పవన్,సునీల్ పాల్గొన్నారు.

## ఫాసీజంపై, ఎర్రసైన్యం సాధించిన విజయాస్ఫూర్తితో ఉద్యమించాలి



**నర్సంపేట, మే 9(నినాదం):** ఫాసిజంపై అరుణ సైన్యము విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సిపిఎం జిల్లా నాయకుడు ఈసంపెల్లి బాబు పిలుపునిచ్చారు. నర్సంపేట సిపిఎం ఆఫీసులో కలకోటి అనిల్ అధ్యక్షతన జరిగిన ఫాసిజంపై ఎర్రసైన్యం విజయము 80వ వార్షికోత్సవ సభ శుక్రవారం జరిగింది. సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన బాబు పాల్గొని మాట్లాడారు. రెండో ప్రపంచ యుద్ధంలో హిట్లర్ నాయకత్వంలోని జర్మనీ, ఇటలీ, జపాన్ దుష్టశక్తులు ఏకమై ప్రపంచాన్ని తమ పాద ప్రాంతం చేసుకోవడం కోసం 1939లో రెండవ ప్రపంచ యుద్ధాన్ని ప్రారంభించారన్నారన్నారు. బ్రిటన్ ఆక్రమించుకునే క్రమంలో సోవియట్ రష్యాపై జర్మనీ ఫాసిస్ట్ సైన్యాలు దాడి చేసిన ఆ సైన్యాలను విజయవంతంగా ఎదుర్కొని రెండో ప్రపంచ యుద్ధంలో ఎర్రసైన్యం విజేతగా నిలిచిందన్నారు. ఈ యుద్ధంలో సోవియట్ రష్యాకు చెందిన రెండు కోట్ల మంది పౌరులు వీరోచితంగా పోరాడి ప్రాణాలు కోల్పోయాన్నారు. అందులో కమ్యూనిస్టు పార్టీ సభ్యులు 30 లక్షల మంది ఉన్నారన్నారు.ఎర్రసైన్యం దాటికి బయపడి హిట్లర్ తన రాజ భవనంలో ఉరివేసుకొని చనిపోయినాడన్నారు. రెండో ప్రపంచ యుద్ధం ముగింపులో జర్మనీ దేశము బెర్లిన్ నగరంలోని రిచ్ స్టాగ్ పార్లమెంట్ భవనం పై 1945 మే 9 వ తారీఖున ఎర్రజెండాను ఎత్తి రెండవ ప్రపంచ యుద్ధానికి ముగింపు పలికినట్లు తెలిపారు. దేశంలో వ్యవసాయ రంగము తీవ్ర సంక్షోభంలో ఉండగా, సంక్షోభం నుంచి బయట పడేయడానికి బదులు కార్పొరేట్ దళారీ వ్యాపారస్తులకు దోచుకోవడానికి అనుగుణంగా మోడీ చట్టాలను మార్పు చేస్తున్నాడని విమర్శించారు. రాజ్యాంగ ప్రజాస్వామిక విలువలను కాపాడుకోవడం కోసం కేంద్రంలోని మతోన్మాద బిజెపి కార్పొరేట్ అనుకూల ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజల్ని కూడగట్టాలని కోరారు. ప్రపంచంలో అనేక మార్పులు జరుగుతున్నాయని, కొన్ని దేశాలలో మితవాద శక్తులను ఓడించి వామపక్ష ప్రగతిశీల శక్తులు అధికారంలోకి వస్తున్నాయన్నారు. మన పొరుగునే ఉన్న శ్రీలంక, నేపాల్ దేశాలలో కమ్యూనిస్టు వామపక్ష ప్రగతిశీల శక్తులు అధికారంలోకి వచ్చాయని గుర్తు చేశారు. మత శక్తులకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య హక్కుల కోసం,కార్మికుల వ్యవసాయ కార్మికుల రైతాంగం హక్కుల కోసం మే 24 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె, గ్రామీణ బంధు జరుగుతున్నాయన్నారు.వీటిలో అత్యధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనే పాల్గొనే విధంగా కృషి చేయాలని బాబు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కార్యదర్శి హన్మకొండ కొండ శ్రీధర్,పట్టణ కమిటీ సభ్యులు వజ్జంతి విజయ, జగన్నాధం కార్తీక్, గనిపాక ఇంద్ర, విలియం కేరి, లక్ష్మి, సరిత, పైస గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## తపాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ బానోత్ నంద



**మహాముత్తారం, మే 09(నినాదంన్యూస్):** భారత ప్రభుత్వ తపాల సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ బానోత్ నంద అన్నారు. శుక్రవారం మహాముత్తారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సబ్ పోస్ట్ ఆఫీస్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాముత్తారం మండల, గ్రామ పరిసర ప్రాంతాల నుండి ప్రజలు ఎంతో కాలం నుండి ఎదురుచూస్తున్న ఉప తపాల కార్యాలయం ప్రారంభం చేయడం సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సబ్ పోస్ట్ ఆఫీస్ ప్రారంభం మండల ప్రజల కల నెరవేరిందని అన్నారు. మండలంలోని 24 గ్రామ పంచాయతీలకు సంబంధించిన ప్రజలు భారత ప్రభుత్వ తపాల శాఖ ద్వారా అందించే బ్యాంకింగ్ సేవలు, ఇన్సూరెన్స్ సేవలు, రిజిస్టర్ పోస్టు, స్పీడ్ పోస్ట్ తదితర సేవలను ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలన్నారు. తపాల శాఖ ద్వారా ప్రజల సొమ్ముకు పూర్తి భద్రత ఉంటుందని పోస్టల్ డిపార్ట్మెంట్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి, సబ్ పోస్ట్ మాస్టర్ రమేష్, మండల సీనియర్ బిపిఎం చెరుకు సురేష్ రెడ్డి, శ్రీధర్, సత్యం,శంకర్, పోచయ్య, బోర్లగూడెం ఏబీపీఎం ఫుల్ సింగ్, సబ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలోని బిపిఎంలు, ఏబిపిఎంలు, గ్రామస్తులు చకినాల రాజు, వేముల రఘు, లింగమల్ల సదవలి రావు, పుట్టల పోచయ్య, గంధం లచ్చయ్య, పోస్ట్ ఆఫీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బిఎన్ త్యాగాలు ఎంతో స్ఫూర్తిదాయకం



**నర్సంపేట, మే 9(నినాదం):** వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు భీం రెడ్డి నర్సింహా రెడ్డి ఆదర్శాలు, త్యాగాలు నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకం, అనుసరణీయమని యంసిపిఐ(యు) వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. శుక్రవారం భీమిరెడ్డి నరసింహారెడ్డి 17వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నర్సంపేట లోని ఓంకార్ భవన్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నినాదాలు చేస్తూ నివాళి అర్పించారు.పార్టీ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ బియన్ విద్యార్థి దశలో తన గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో నాటి దొరల ఆగడాలు, నైజాం రజాకార్ల దౌర్జన్యాలు చూసి సహించలేక నాటి ఆంధ్రమహాసభ కార్యక్రమాలకు ఆకర్షితులై క్రమక్రమంగా వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నేతృత్వం వహించిన ఆరుగురు అగ్రగణ్యులలో ఒకరన్నారు.యావత్ తెలంగాణ సమాజానికి తెలంగాణ క్యాస్ట్రోగా మారినారని, నాటి నైజాం, దొరలు, భూస్వాములు సాగిస్తున్న వెట్టిచాకిరి, ఆర్థిక దోపిడీ కి వ్యతిరేకంగా ప్రజలందరినీ చైతన్యం చేసి సాయుధులుగా మలచడంలో, తుపాకీ కాల్చడంలో, దొరలను గడగడలాడించి, ఊదర బాంబుల ద్వారా దొర పీచాలను అణిచి వేసి, ఎక్కడ అరాచకం ఉంటే అక్కడ ప్రత్యక్షమై వెట్టి మనుషులు, మట్టి మనుషులను పోరాట యోధులుగా తీర్చిదిద్దిన అగ్రశ్రేణి నేత బియన్ అన్నారు. పది లక్షల ఎకరాల భూ పంపిణీలో, మూడు వేల గ్రామ రాజ్యాల నిర్మాణంలో ప్రముఖ పాత్ర బియన్ గారిదేనని అన్నారు. సాయుధ పోరాట సమయంలో మొదట ఆయుధం చేపట్టి విరమణ సమయంలో చివరికి ఆయుధం ఒదిలిన వ్యక్తి బి యన్ నని పేర్కొన్నారు. ప్రపంచ విప్లవోద్యమంలో చేగువేరా చెరుగని ముద్ర వేసినట్లుగా తెలంగాణ సాయుధ పోరాటం లో, పోరాట విరమణ తరువాత సాగిన మహత్తర విప్లవ ఉద్యమాల్లో చెరుగని ముద్ర బిఎన్ వేషాడన్నారు. ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమంలో , సిపిఎం పార్టీలో ప్రజల కోసం ప్రజా ఉద్యమాలు నిర్మిస్తూ అనేక ప్రజా విజయాలు ప్రజలకు సాధించి పెట్టాడన్నారు. బి యన్ గారు 2 సార్లు యంయల్ఎ గా, మూడు సార్లు యంపి గా గెలుపొందిన తీరు చట్ట సభల్లో పీడిత ప్రజా పక్షాన జరిపిన పోరాటం,పార్లమెంటు వెలుపల నిర్మించిన అనేక ప్రజా ఉద్యమాలకు నేతృత్వం వహించిన తీరు నేటి తరానికి ఆదర్శం అని అన్నారు. యంసిపిఐ (యు) పోలిట్బ్యూరో సభ్యులుగా, అఖిలభారత రైతు నేత గా సూర్యాపేట ప్రాంతానికి గోదావరి జలాలు సాధించాలని ప్రజా ఉద్యమం నిర్మించి నాటి ముఖ్యమంత్రి చే తిరుమలగిరి లో శ్రీ రాం సాగర్ 2 వ దశ కు శంకుస్థాపన చేసి గోదావరి జలాలను సాధించారని, నల్గొండలో యూనివర్సిటీ, బీబీనగర్ నుంచి నడికుడ రైల్వే లైన్ సాధన పోరాటంలో ప్రముఖ పాత్ర నిర్వహించారని ఇలాంటి త్యాగధనుల చరిత్ర భవిష్యత్ తరాలకు అందించటానికి నేటి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి బి యన్ కాంస్య విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని, నల్గొండ యూనివర్సిటీకి, యస్ ఆర్ యస్ పి రెండో దశకు బి యన్ పేరు పెట్టడం ద్వారా తెలంగాణ పోరాట వారసత్వాన్ని గౌరవించిన వార వుతారని రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న, కుసుంభ బాబురావు, డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా,సాహెబ్ పట్టణ నాయకులు బైరబోయిన నరసయ్య, గోనెల రతన్,శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలి

- ఏ డి ఏ. శ్రీలక్ష్మి



**చింతపల్లి, మే 9(నినాదం న్యూస్):** రానున్న ఖరీఫ్ సీజన్లో రైతులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను దుకాణం దారులు అందుబాటులో ఉంచాలని వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు శ్రీలక్ష్మి కోరారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం జరిగిన ఎరువుల దుకాణాల డీలర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు.రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను సకాలంలో అందుబాటులో ఉంచాలని సూచించారు. నాణ్యమైన విత్తనాలను అందించడంతోపాటు ఎరువులు , క్రిమిసంహారక మందులను ప్రభుత్వం నిర్ణయించిన ధరకే విక్రయించాలని ఆమె ఆదేశించారు.ఎమ్మార్పీ కి మించి అధిక ధరలకు విక్రయించినట్లు తమ దృష్టికి వచ్చిన వెంటనే దుకాణా దారులపై కఠిన చర్యలు తీసుకుంటామని, దుకాణాలను సైతం సీజ్ చేయడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. విత్తనాలు,ఎరువుల విక్రయ వివరాలను రోజువారి రికార్డుల్లో విధిగా పొందుపరచాలని ఆమె సూచించారు. అనంతరం మండల వ్యవసాయ శాఖాధికారి శ్రావణ కుమారి మాట్లాడుతూ ఎరువుల దుకాణం యజమానులు పత్తి విత్తనాల ఎమ్మార్పీ రేటును సూచించడంతోపాటు, వ్యవసాయ శాఖ అధికారి ఫోన్ నెంబర్ రాసిన ఫ్లెక్సీలను తమ తమ దుకాణాల ముందు ప్రదర్శించాలని తెలిపారు. ప్రతి రైతుకు రసీదులు విధిగా ఇవ్వాలన్నారు. నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.నకిలీ విత్తనాలను కొనుగోలు చేసి రైతులు మోసపోరాదని ఆమె తెలిపారు. లైసెన్సులు ఉన్న డీలర్ల వద్దనే ఎరువులు, విత్తనాలను, క్రిమిసంహారక మందులను కొనుగోలు చేయాలని రైతులకు తెలిపారు. వేసిన పంట కాలం పూర్తి అయ్యేవరకు రైతులు తాము కొనుగోలు చేసిన విత్తనాల వివరాల రసీదును భద్రపరచుకోవాలని ఆమె సూచించారు. దేవరకొండ ఏవో రవికుమార్ మాట్లాడుతూ ఎరువులు, విత్తనాలకు సంబంధించిన చట్టాలను సమగ్రంగా వివరించారు.ఈ కార్యక్రమంలో ఏఈవోలు మౌనిక, ప్రియాంక, డీలర్లు పూల యాదయ్య, శ్రీశైలం,వెంకటయ్య, ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### సూర్యాపేట జిల్లా బీసీ హక్కుల సాధన సమితి

## జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

- బీసీ నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి



**హుజూర్‌నగర్ ( గరిడేపల్లి ) మే 09 (నినాదం న్యూస్):** ఈనెల 13వ తేదీన కోదాడ మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ ఎల్ఐసి బిల్డింగ్స్ లో జరగనున్న బీసీ హక్కుల సాధన సమితి మూడవ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు. శుక్రవారం ఆయన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు దంతాల రాంబాబు తో కలిసి పాత్రికేయుల తో మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం జన గణనలో కుల గణన చేపడతామని ప్రకటించడం బీసీల విజయమని, కేవలం కుల గణన తోటే సరిపెట్టకుండా జనాభా దామాషా ప్రకారం 56% గా ఉన్న బీసీలకు విద్య ఉపాధి ఉద్యోగ రంగాలతో పాటు చట్టసభల్లోనూ అంతే దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే ప్రతి బడ్జెట్లోనూ జనాభా దామాషా ప్రకారం ఆయా కులాల అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని అలాగే కామారెడ్డి డిక్లరేషన్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న బీసీ విద్యార్థుల 4000 కోట్ల రూపాయల ఫీజు బకాయిలు చెల్లించాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల్లో గురుకుల పాఠశాలకు కళాశాలలకు సొంత భవనాలు నిర్మించాలని ఆయన విజ్ఞప్తి చేశారు బీసీల అభివృద్ధి కొరకు ఈ మహాసభలో చర్చించి పోరాట కార్యక్రమాలను రూపొందించనున్నట్లు ఆయన తెలిపారు.

## దైత అమ్మవారికి అభిషేకం



**మంగపేట, మే 09 (నినాదం న్యూస్):** రెండో యాదగిరి గుట్టగా ప్రసిద్ధి చెందిన ములుగు జిల్లా మంగపేట మండలంలోని శ్రీ హేమాచల (మల్లూరు) లక్ష్మీ నృసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండో రోజైన శుక్రవారం దైత అమ్మవారికి తిరుమంజనం ( అభిషేకం ), గరుడ పట లేఖనం, గరుడాధివాసం కార్యక్రమాలను నిర్వహించారు. బ్రహ్మోత్సవాల నిర్వాహక పూజారులు, భద్రాచలం సీతారామ చంద్రస్వామి ఆలయ అర్చకులు అమరవాది మురళీకృష్ణమాచార్యులు, వారి బృందం, శ్రీహేమాచల లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖర శర్మ, అర్చకులు కారంపూడి పవన కుమారాచార్యులు, యేడునూతల ఈశ్వర చందు శర్మ తదితరుల ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలోని యాగశాలలో శుక్రవారం ఉదయం ప్రత్యేక పూజలు, హోమం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ సమీపంలోని వన దైవత అయిన దైత అమ్మవారికి చందనం, కుంకుమ, పంచామృతాలతో పాటు జలాభిషేకం నిర్వహించారు. అనంతరం గరుడ పట లేఖనం కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం గరుడాధివాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వాహణాధికారి శ్రవణం సత్యనారాయణ, ఆలయ సిబ్బంది న్యాతాని సీతారాములు,శివరాజు శేషు,గోనె లక్ష్మీనారాయణ, గణేష్, నవీన్, నాగార్జున్, అజయ్, పుల్లయ్య, నర్సింగ రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో వసతులు

- మరిపెడ ఉన్నత పాఠశాలలో ప్రారంభమైన బడిబాట కార్యక్రమం
- ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బయగాని రామ్మోహన్




**డోర్నకల్/మరిపెడ మే 09(నినాదం న్యూస్):** ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో వసతులు ప్రభుత్వం కల్పిస్తుందని మరిపెడ ఉన్నంత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బయగాని రామ్మోహన్ అన్నారు.మరిపెడ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో తల్లిదండ్రులతో ఉపాధ్యాయుల సమావేశం ఏర్పరిచి బడిబాట కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. స్కూల్ ఎడ్యుకేషన్ సెక్రెటరీ ఆదేశానుసారం ఈ విద్యా సంవత్సరం గ్రామంలో ఉన్నటువంటి విద్యార్థినీ విద్యార్థులను పాఠశాలలో నమోదు చేయుటకు గాను ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ విధంగా మే నెలలో ప్రతి శుక్రవారం తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని మరియు బడిబాట కార్యక్రమం కూడా కొనసాగుతుందని,జూన్ 6 నుండి ప్రతిరోజు బడిబాట కార్యక్రమం ఉంటుందని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు.పాఠశాలలో విద్యార్థుల నమోదు సంఖ్యను పెంచడమే బడిబాట ప్రధాన ఉద్దేశం అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జనార్ధనా చారి, సురేష్,రాజకుమారి,తల్లిదండ్రులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పెద్దిని ఆహ్వానించిన ముదిరాజ్ కులస్తులు



**నర్సంపేట, మే 9(నినాదం):** నల్లబెల్లి మండలం నారక్కపేట గ్రామ ముదిరాజ్ కులస్తులు నూతనంగా నిర్మించిన శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ని ముదిరాజ్ కుల పెద్దలు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ అధ్యక్షులు సిద్ధ కృష్ణం రాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు తిప్పరపు రాంబాబు, మాజీ ఎంపీటీసీ ఓదెల రవి, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు కారుకురి శ్రీనివాస్ , ముత్నేని అశోక్ ముదిరాజ్ సంఘ సభ్యులు సిద్ధ రాంబాబు, కావటి శ్రీను, పెసరు కుమార స్వామి, సిద్ధ నటరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత సమ్మర్ క్యాంపులు ప్రారంభం

- ఎంఈఓ ఛత్రునాయక్




**హుజూర్ నగర్ (గరిడేపల్లి) మే 09 (నినాదం న్యూస్):** ఉచిత సమ్మర్ క్యాంపులను సూర్యాపేట జిల్లా గరిడేపల్లి, పొనుగోడు, కీతవారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో ప్రారంభించినట్లు ఎంఈఓ ఛత్రు నాయక్ తెలిపారు.ఈ 15 రోజులు ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు నిర్వహిస్తామని,ఈ సమ్మర్ క్యాంపులో వివిధ కీడా అంశాలలో (క్యారం,చెస్, స్కిప్పింగు, వాలీబాల్, డాన్స్, యోగ మొదలైన) శిక్షణ ఇస్తామని,పౌష్టికాహారము అందిస్తామని విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఇప్పటికీ 60 మంది విద్యార్థులు క్యాంప్లో ఉన్నట్టు తెలిపారు.ఈ క్యాంపులో ఇన్స్ట్రక్టర్ కే.ధనమ్మ, అంబేద్కర్, బాబు, సిఆర్పిలు రామకృష్ణ,అశోక్ కుమార్, వెంకటేశ్వర్లు, రాములు,ఉమా, పీఈటి రాంప్రసాద్ విద్యార్థులు పాల్గొన్నారు.

# కంప్యూటర్ ముందు పనిచేస్తున్నప్పుడు తలనొప్పి వస్తుందా?




**.రోజంతా కంప్యూటర్ ముందు పనిచేయడం వల్ల తలనొప్పి లేదా నొప్పి అనేది ఒక సాధారణ సమస్య. ఎక్కువసేపు స్క్రీన్ వైపు చూస్తూ ఉండటం, కంటి ఒత్తిడి, తప్పు భంగిమలో కూర్చోవడం లేదా మానసిక ఒత్తిడి వల్ల ఈ సమస్య వస్తుంది. తలనొప్పి నుండి ఉపశమనం పొందడానికి మీరు ఏమి చేయవచ్చు? సరైన భంగిమలో కూర్చోండి - కంప్యూటర్ ముందు కూర్చున్నప్పుడు మీ వీపును నిటారుగా ఉంచుకుని, కుర్చీ వెనుక భాగంలో మీకు మద్దతు ఇవ్వండి. మానిటర్ పైభాగం కంటి స్థాయిలో ఉండాలి.**

. ఎక్కువసేపు వంగి కూర్చోవడం వల్ల మెడ, తలపై ఒత్తిడి పెరుగుతుంది. ఇది తలనొప్పికి దారితీస్తుంది.క్రమం తప్పకుండా విరామం తీసుకోండి - ప్రతి 30-40 నిమిషాల పని తర్వాత 5-10 నిమిషాల విరామం తీసుకోండి. కళ్ళు మూసుకుని కాసేపు విశ్రాంతి తీసుకోండి లేదా కిటికీలోంచి బయటకు చూసి దూరంగా ఉన్నదాన్ని చూడటానికి ప్రయత్నించండి. ఇది కంటి ఒత్తిడిని తగ్గించి తలకు ఆహ్లాదాన్ని అందిస్తుంది.మీ కళ్ళను జాగ్రత్తగా చూసుకోండి - కంప్యూటర్ స్క్రీన్‌ను ఎక్కువసేపు చూడటం వల్ల మీ కళ్ళు ఎండిపోతాయి. కంటి అలసట తలనొప్పికి ఒక కారణం. కాబట్టి కంటికి సౌకర్యం కోసం ప్రతి 20 నిమిషాలకు 20 అడుగుల దూరంలో ఉన్న వస్తువును 20 సెకన్ల పాటు చూడటం అనే '20-20-20 నియమాన్ని పాటించండి.నీరు పుష్కలంగా తాగండి - శరీరంలో డీహైడ్రేషన్ లేదా నీరు లేకపోవడం వల్ల కూడా తలనొప్పి రావచ్చు. రోజంతా తగినంత నీరు త్రాగే అలవాటును పెంచుకోండి. మీరు రోజుకు కనీసం 8-10 గ్లాసుల నీరు తాగాలి.సహజ కాంతిని ఉపయోగించండి - గదిలో తక్కువ వెలుతురు లేదా స్క్రీన్‌పై అధిక ప్రకాశం కళ్ళకు ఒత్తిడిని కలిగిస్తుంది. మీ వర్క్‌స్పేస్‌లో సహజ కాంతిని ఉంచడానికి ప్రయత్నించండి. అవసరమైనంత వరకు స్క్రీన్ ప్రకాశాన్ని తగ్గించండి.తేలికపాటి వ్యాయామం - ఎక్కువసేపు ఒకే స్థితిలో కూర్చోవడం వల్ల మెడ, భుజం కండరాలపై ఒత్తిడి పెరుగుతుంది. అందువల్ల అప్పుడప్పుడు మెడను తిప్పడం, చేతులు, కాళ్ళను సాగదీయడం ద్వారా రక్త ప్రసరణను నిర్వహించాలి. ఇది తలనొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది.ఒత్తిడి - అధిక ఒత్తిడి, ఆందోళన వల్ల కూడా తలనొప్పి వస్తుంది. పని నుండి విరామ సమయంలో కాసేపు కళ్ళు మూసుకుని శ్వాస వ్యాయామాలు లేదా ధ్యానం చేసే అలవాటును పెంచుకోండి.

## ఉదయపు మీ ముఖం
# మీ మూత్రపిండాల ఆరోగ్యాన్ని తెలియజేస్తుంది

ఈ సంకేతాలు ఉంటే ప్రమాదమే!
ఉదయం కళ్ళు తెరిచిన వెంటనే అద్దంలో మిమ్మల్ని మీరు గుర్తించలేకపోవడం. మీ ముఖం వాపుగా అనిపిస్తే లేదా మీ నోటిలో వింత రుచిగా అనిపిస్తే, దానిని విస్మరించవద్దు.కొన్నిసార్లు ఈ సమస్య సాధారణమే కావచ్చు. కానీ ఇది పదే పదే సంభవిస్తే ఇది మూత్రపిండాల దెబ్బతినడానికి ముందస్తు హెచ్చరిక అని వైద్యులు అంటున్నారు.నిజానికి, మూత్రపిండాల ప్రధాన విధి శరీరం నుండి వ్యర్థాలను, అదనపు నీటిని తొలగించడం, కానీ మూత్రపిండాలు సరిగ్గా పనిచేయనప్పుడు, ఈ వ్యర్థాలు శరీరంలో పేరుకుపోవడం ప్రారంభమవుతుంది. దీని కారణంగా ముఖం వాపు, చెడు రుచి, అలసట



వంటి సమస్యలు పెరగడం ప్రారంభిస్తాయి. అటువంటి పరిస్థితిలో మీరు అలాంటి లక్షణాలను చూసినట్లయితే అప్రమత్తంగా ఉండండి. మరి ఎప్పుడు జాగ్రత్తగా ఉండాలో తెలుసుకుందాం.

1. ముఖం మీద వాపు

శరీరం నుండి వ్యర్థాలను, అదనపు నీటిని తొలగించడం మూత్రపిండాల పని. అది సరిగ్గా పనిచేయనప్పుడు శరీరంలో నీరు నిలిచిపోవడం ప్రారంభమవుతుంది. దీని ఫలితంగా ఉదయం నిద్రలేవగానే కళ్ళు, ముఖం వాపు రూపంలో కనిపిస్తుంది.

2. నోటి రుచి ఎందుకు దుర్వాసన వస్తుంది?

మూత్రపిండాలు వ్యర్థాలను ఫిల్టర్ చేయలేనప్పుడు రక్తంలో విషపదార్థాలు పెరగడం ప్రారంభిస్తాయి. ఇది నోటి రుచి, శ్వాసపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. ఉదయం నోటిలో చేదుగా అనిపిం చడం, దుర్వాసన రావడం చాలా సాధారణ లక్షణాలు.

3. అలసట, బలహీనత, కండరాల తిమ్మిరి

మీరు ఎటువంటి కారణం లేకుండా పదే పదే అలసిపోతుంటే, మీ కాళ్ళలో తిమ్మిరి ఉంటే ఏకాగ్రత పెట్టలేకపోతే, మీ మూత్రపిండాలు మందగిస్తున్నాయని అర్థం చేసుకోండి. ఈ లక్షణాలన్నీ కలిసి కనిపిస్తే ఆలస్యం చేయకుండా వెంటనే వైద్యుడిని సంప్రదించండి.

4. ఎప్పుడు పరీక్షించుకోవాలి

ఈ రకమైన వాపు, రుచిలో మార్పును తేలికగా తీసుకోవడం ఖరీదైనదని వైద్యులు అంటున్నారు. ఒక సాధారణ రక్తం, మూత్ర పరీక్ష మూత్రపిండాల పరిస్థితిని వెల్లడిస్తుంది. అందువల్ల మీరు ఎంత త్వరగా గుర్తిస్తే, అంత త్వరగా చికిత్స సాధ్యమవుతుంది.

ఏం చేయాలి? ఏం చేయకూడదు?

1. నీరు పుష్కలంగా తాగాలి. కానీ పరిమితంగా..
2. ఉప్పు, ప్రాసెస్ చేసిన ఆహారాలను తగ్గించండి.
3. రక్తపోటు, మధుమేహాన్ని అదుపులో ఉంచుకోండి.
4. ఆరు నెలలకు ఒకసారి మీ మూత్రపిండాలను తనిఖీ చేయించుకోండి.

### సైంటిస్టులనే ఆశ్చర్యపరిచిన
# రామ ఫలం..



కస్టర్డ్ యాపిల్ లేదా రామ్ సీతాఫలం అని పిలిచే ఈ పండు, దక్షిణ అమెరికా, కరీబియన్ ప్రాంతాల్లో పుట్టిన ఉష్ణమండల పండు. భారతదేశంలో అస్సాం, తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర, గుజరాత్, పశ్చిమ బెంగాల్ వంటి ప్రాంతాల్లో ఈ పండు సీజనల్‌గా లభిస్తుంది.ఈ పండు ఆకుపచ్చ, ముళ్లతో కూడిన బయటి తొక్క, తెల్లటి, గుజ్జు కలిగిన గుండు కలిగి ఉంటుంది. రుచిలో తీపి, పులుపు కలగలిపిన ఈ పండు ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉంటుంది.

పోషక విలువలు

రామ్ సీత ఫలం విటమిన్ సి, విటమిన్ ఎ, పొటాషియం, మెగ్నీషియం, ఫైబర్ వంటి పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడితే, విటమిన్ ఎ చర్మం, కళ్ల ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది. పొటాషియం, మెగ్నీషియం గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి, రక్తపోటును నియంత్రిస్తాయి. ఫైబర్ జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది, అజీర్ణ సమస్యలను తగ్గిస్తుంది.

క్యాన్సర్‌కు వ్యతిరేక గుణాలు

రామ్ సీత ఫలం, ముఖ్యంగా సౌర్‌సాప్ (ముళ్ల సీత ఫలం), క్యాన్సర్‌కు వ్యతిరేకంగా పోరాడే గుణాలను కలిగి ఉందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఈ పండులోని యాంటీఆక్సిడెంట్లు, ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి, క్యాన్సర్ కణాల పెరుగుదలను అడ్డుకుంటాయని చెబుతారు. ఆశ్చర్యకరంగా ఇందులోని కొన్ని సమ్మేళనాలు కీమోథెరపీ కంటే ఎక్కువ శక్తితో క్యాన్సర్ కణాలను నాశనం చేస్తాయని కొన్ని పరిశోధనలు పేర్కొంటున్నాయి.

రోగనిరోధక శక్తి పెంపు

ఈ పండులోని అధిక విటమిన్ సి స్థాయిలు రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఇది సీజనల్ అనారోగ్యాలు, జలుబు, జ్వరం వంటి సమస్యల నుంచి రక్షణ కల్పిస్తుంది. రామ్ సీత ఫలం యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని హానికర టాక్సిన్స్‌ను తొలగించి, మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఈ లక్షణం ముఖ్యంగా రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి ఉపయోగకరం.

గుండె ఆరోగ్యం, రక్తపోటు నియంత్రణ

రామ్ సీత ఫలంలోని పొటాషియం, మెగ్నీషియం గుండె ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఇవి రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి, గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఈ పండు రక్త ప్రసరణను మెరుగుపరచడం ద్వారా శరీరంలో ఒత్తిడిని తగ్గిస్తుంది, గుండెకు రక్షణ కల్పిస్తుంది.

చర్మం, కళ్ల ఆరోగ్యం

విటమిన్ ఎ సమృద్ధిగా ఉండే రామ్ సీత ఫలం చర్మం, జుట్టు, కళ్ల ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది. ఇది చర్మంపై మొటిమలు, వయసు ముదిరిన ఛాయలను తగ్గించడంలో సహాయపడుతుంది. కళ్లకు సంబంధించిన సమస్యలను నివారించడంలో కూడా ఈ పండు ప్రయోజనకరంగా ఉంటుంది.

జీర్ణవ్యవస్థ మెరుగుదల

ఫైబర్ అధికంగా ఉండే ఈ పండు జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యలను తగ్గించి, గట్ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. రామ్ సీత ఫలం తినడం వల్ల శరీరంలో పోషకాల శోషణ మెరుగుపడుతుంది.



# మార్కెట్

### పాత పన్ను విధానం నుంచి
## కొత్త విధానానికి మారాలా?




భారతదేశంలో ఆదాయపు పన్ను రిటర్న్ ఫారం డిఫాల్ట్‌గా కొత్త విధానానికి వర్తిస్తుంది. అయితే పన్ను చెల్లింపుదారుల సెక్షన్ 115 బీఏసీ ద్వారా మళ్లీ పాత విధానాన్ని ఎంచుకునే సౌలభ్యం ఉంటుంది.ఈ మేరకు ఆదాయపు పన్ను మార్గదర్శకాలు స్పష్టంగా పేర్కొంటున్నాయి. జీతం పొందే పన్ను చెల్లింపుదారులు తమ పన్ను రిటర్న్‌ను దాఖలు చేసేటప్పుడు పాత లేదా కొత్త పన్ను విధానాన్ని ఎంచుకోవచ్చు. ఒకవేళ మీ మీ యజమాని పాత పథకంపై పన్ను తగ్గించిన మీరు మీ రిటర్న్‌ను దాఖలు చేసే సమయంలో కొత్త విధానాన్ని పొందే అవకాశం మీకు ఉంటుంది. అలాగే పాత పథకం నుంచి పన్నును తగ్గించుకునే అవకాశం కూడా మీకు ఉంటుంది. కొత్త పన్ను విధానం నుంచి పాత పన్ను విధానంలోకి మారాలంటే మీరు కచ్చితంగా గడువు తేదీకి లేదా అంతకు ముందు మీ ఐటీఆర్ దాఖలు చేస్తేనే పాత పన్ను విధానాన్ని ఎంచుకోవచ్చు. మీరు గడువును కోల్పోయి ఆలస్యంగా రిటర్న్ దాఖలు చేస్తే, ఆదాయపు పన్ను పోర్టల్ పాత పన్ను విధానాన్ని ఎంచుకోవడానికి మిమ్మల్ని అనుమతించదు. అప్పుడు మీ ఐటీఆర్ డిఫాల్ట్ కొత్త పన్ను విధానం కింద ప్రాసెస్ చేయబడుతుంది. సెక్షన్ 115 బీఏసీ అనేది ఆదాయపు పన్ను చట్టంకొత్త పన్ను విధానం కింద పన్ను స్లాబ్లు, నిబంధనలతో వ్యవహరిస్తుంది. ఈ నిబంధన ద్వారా తక్కువ పన్ను రేట్లను అందిస్తుంది. కానీ చాలా తగ్గింపులు, మినహాయింపులను తీసివేస్తుంది.మీ ఆదాయపు పన్ను రిటర్న్ (ఐటీఆర్) దాఖలు చేసే తేదీ మీరు పన్ను చెల్లింపుదారుల రకాన్ని బట్టి మారుతుంది. ఆడిట్ చేయాల్సిన అవసరం లేని ఖాతాలు లేని సాధారణ వ్యక్తులు, హెచ్‌యూఎఫ్‌లు, ఏఓపీలు, బీఓఐల కోసం, ఐటీఆర్ దాఖలు చేయడానికి గడువు తేదీ జూలై 31గా ఉంది. ఖాతాలను ఆడిట్ చేయాల్సిన సంస్థలు, కంపెనీలు అక్టోబర్ 31 లోపు తమ ఐటీఆర్‌ను దాఖలు చేయాలి. సెక్షన్ 92ఈ కింద ఉన్నవారికి నవంబర్ 30 వరకు సమయం ఉంటుంది. మీరు ఈ గడువు తేదీలోపు ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేయకపోతే మీరు డిసెంబర్ 31 లోపు ఆలస్యమైన లేదా సవరించిన ఐటీఆర్ సమర్పించవచ్చు. అలాగే సంబంధిత అసెస్మెంట్ సంవత్సరం ముగిసినప్పటి నుంచి నాలుగో సంవత్సరం మార్చి 31 వరకు సవరించిన రిటర్న్‌ను సమర్పించవచ్చు.

### ఆ ఎఫ్‌డీ స్కీమ్‌లో
# పెట్టుబడితో నమ్మలేని రాబడి

**ఇక పెట్టుబడిదారులకు పండగే..!**

పొదుపు ఖాతాలు ఉన్న వినియోగదారులకు అధిక వడ్డీ కావాలని అనుకునేవారికి స్వీప్-ఇన్ ఎఫ్‌డీ మంచి ఎంపికగా ఉంటాయి. సాధారణ పొదుపు ఖాతా కంటే సాపేక్షంగా అధిక వడ్డీ రేటును పొందడానికి ఖాతాలో నిర్ణీత సొమ్ము ఉంటే ఆటోమెటిక్‌గా ఎఫ్‌డీ ఖాతాకు బదిలీ అవుతుంది.మీ పొదుపు ఖాతాను స్థిర డిపాజిట్ సౌకర్యంతో అనుసంధానించడం ఈ సౌకర్యం అందుబాటులో ఉంటుంది. అలాగే మీ ఖాతాలో నిర్ణీత సొమ్ము కంటే తక్కువ సొమ్ము ఉంటే మీ ఎఫ్‌డీ ఖాతా నుంచి స్వీప్-ఇన్ సౌకర్యం ద్వారా ఫిక్స్‌డ్ డిపాజిట్ నుంచి స్వయంచాలకంగా పొదుపు ఖాతాకు జమ అవుతాయి. ఈ సమయంలో మిగిలిన డిపాజిట్‌పై అధిక వడ్డీ రేట్లను పొందవచ్చు.

**స్వీప్-ఇన్ ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను ఎలా తెరవాలి?**

ఒక వ్యక్తి కొత్త పొదుపు ఖాతాను తెరిచే సమయంలో లేదా ఇంటర్నెట్ బ్యాంకింగ్, కస్టమర్ కేర్ లేదా బ్యాంక్ బ్రాంచ్ ద్వారా అభ్యర్థించడం ద్వారా స్వీప్-ఇన్ డిపాజిట్ ఖాతాను ఎంచుకోవచ్చు. స్వీప్-ఇన్ సౌకర్యాన్ని ఎంచుకునే ముందు తరచుగా జరిగే లావాదేవీలు లేదా ఉపయోగించని నిధులను నివా రించడానికి నిధులను స్థిర డిపాజిట్లలోకి పంపే థ్రెషోల్డ్




పరిమితిని జాగ్రత్తగా నిర్ణయించాలి. అయితే స్వీప్ ఇన్ ఎఫ్‌డీల విషయంలో ముందస్తు ఉపసంహరణ నియమాలు తెలుసుకోవడం కూడా చాలా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. అలాగే లింక్డ్ డిపాజిట్ల కాలపరిమితిని అర్థం చేసుకోవడం కూడా చాలా ముఖ్యం. అలాగే స్వీప్-ఇన్ సౌకర్యాన్ని ఉపయోగించుకున్నందుకు కొన్ని బ్యాంకులు ఛార్జీలు విధించవచ్చు. అలాగే కనీస బ్యాలెన్స్ అవసరాలను కలిగి ఉండవచ్చని డిపాజిటర్లు గమనించాలని నిపుణులు చెబుతున్నారు.

**ఖాతాదారుడికి లాభం ఇలా**

ఒక ఖాతాదారుడు తన పొదుపు ఖాతాలో రూ. 5 లక్షలు జమ చేస్తే కనీస సగటు బ్యాలెన్స్ రూ. 25,000 ఉందని అనుకుందాం. అతను తన పొదుపు ఖాతాపై సంవత్సరానికి 2.75% వడ్డీని పొందుతాడు. ఆటో-స్వీప్ ఫిక్స్‌డ్ డిపాజిట్ సౌకర్యం కోసం అందించే ఫిక్స్‌డ్ డిపాజిట్ రేటు 5.5 శాతంగా ఉంటుంది. ఆటో స్వీప్-ఇన్ సౌకర్యం లేకుండా సేవింగ్స్ ఖాతాపై వచ్చే వడ్డీని మనం లెక్కిస్తే వచ్చే వడ్డీ రూ. 13,750 అవుతుంది. అయితే ఖాతాదారుడు ఆటో స్వీప్-ఇన్ సౌకర్యాన్ని ఎంచుకున్నప్పుడు అతని పొదుపు ఖాతాలో రూ. 25,000 ఉంటుంది. అలాగే రూ. 4.75 లక్షలు స్వీప్-ఇన్ ఫిక్స్‌డ్ డిపాజిట్‌కు బదిలీ అవుతాయి. అప్పుడు ఖాతాదారుడికి పొదుపు ఖాతా ద్వారా రూ.687.50 వడ్డీ, అలాగే ఆటో స్వీప్-ఇన్ సౌకర్యంతో వచ్చిన మొత్తం ద్వారా వడ్డీ రూ. 26,812.50 వడ్డీ పొందవచ్చు.

### ఛార్జింగ్ లేకుండా
## 50 సంవత్సరాలు పని చేసే బ్యాటరీ




స్మార్ట్‌ఫోన్‌లు, డ్రోన్‌లు లేదా సెన్సార్‌లను ఉపయోగిస్తున్నప్పుడు మీకు అతిపెద్ద ఇబ్బందిగా అనిపించేది ఏమిటి? ఛార్జింగ్! నేటి కాలంలో తరచుగా ఛార్జ్ చేయాల్సిన బ్యాటరీలు ఒక సాధారణ సమస్యగా మారాయి.ానీ ఇప్పుడు చైనాలోని ఒక స్టార్టప్ ఈ సమస్యకు ఒక గొప్ప పరిష్కారాన్ని కనుగొంది. ఈ కంపెనీ ఛార్జింగ్ లేకుండా 50 సంవత్సరాలు పనిచేస్తుందని చెప్పుకునే బ్యాటరీని అభివృద్ధి చేసింది.

**ఈ గరిష్ట బ్యాటరీ ఎంత?**

ఈ బ్యాటరీని బీజింగ్‌కు చెందిన బీటావోల్ట్ అనే స్టార్టప్ సృష్టించింది. ఇది ఒక న్యూక్లియర్ బ్యాటరీ. "న్యూక్లియర్" అనే పదాన్ని వినగానే ఒక భారీ పరికరం గుర్తుకు రావచ్చు. కానీ ఈ బ్యాటరీ నాణెం అంత చిన్నది. ఇంత కాలం నిరంతర విద్యుత్తును అందించగల ప్రపంచంలోనే మొట్టమొదటి బ్యాటరీ ఇదేనని బీటావోల్ట్ అన్నారు. దీనికి ఎటువంటి నిర్వహణ లేదా తరచుగా ఛార్జింగ్ అవసరం లేదు. అందుకే ఇది చాలా మన్నికైనది, నమ్మదగినదిగా పరిగణిస్తారు.

**ఈ బ్యాటరీ ఎక్కడ ఉపయోగించబడుతుంది?**

ఈ బ్యాటరీని ప్రస్తుతం ప్రధానంగా ఏరోస్పేస్, పరికరాలు, వైద్య పరికరాలు, మైక్రో-రోబోట్‌లు, సెన్సార్‌లలో ఉపయోగించేందుకు పరిశీలిస్తున్నారు. పరికరాన్ని ఎక్కువసేపు ఆపరేట్ చేయడానికి నిరంతర విద్యుత్ సరఫరా అవసరమయ్యే అన్ని ప్రాంతాలలో ఈ బ్యాటరీ చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

## ఇంధనం,
# ఎల్‌పీజీ ధరలు స్థిరం

దేశవ్యాప్తంగా ఇంధనం, ఎల్‌పీజీ సరఫరాలు స్థిరంగా ఉన్నాయని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ శుక్రవారం ప్రజలకు తెలిపింది. ఇండియన్ ఆయిల్ దేశవ్యాప్తంగా తగినంత ఇంధన నిల్వలను కలిగి ఉందని, మా సరఫరా లైన్లు సజావుగా పనిచేస్తున్నాయని, భయపడాల్సిన అవసరం లేదని తెలిపింది.ఇంధనం, ఎల్‌పీజీ తమ అన్ని అవుట్‌లెట్లలో తక్షణమే అందుబాటులో ఉన్నాయని కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రజలు ప్రశాంతంగా ఉండాలని, అనవసరమైన భయాందోళనలకు గురికాకుండా ఉండాలని ప్రజలను కోరింది. అలా చేయడం వల్ల కంపెనీ సజావుగా సరఫరా కార్యకలాపాలను నిర్వహించడానికి, అందరికీ అంతరాయం లేకుండా ఇంధన లభ్యతను నిర్ధారించడంలో సహాయపడుతుందని నొక్కి చెప్పింది. ప్రశాంతంగా ఉండటం, అనవసరమైన రద్దీని నివారించడం ద్వారా మీ కు మెరుగ్గా సేవ చేయడంలో మాకు సహాయ పడండని తెలిపింది.

# ఆ పథకంలో పెట్టుబడిని ముందుగానే ఉపసంహరిస్తున్నారా?

దేశంలో చాలా మంది పదవీ విరమణ తర్వాత సౌకర్యంగా జీవించడానికి ముందు నుంచే పెట్టుబడి పథకాల్లో పెట్టుబడి పెడుతూ ఉంటారు. వ్యక్తులు తక్కువ రిస్క్ ఉన్న పథకాల్లో పెట్టుబడి పెట్టి వారి పదవీ విరమణ అవసరాలను తీర్చడానికి స్థిర వడ్డీ ఆదాయంపై ఆధారపడతారు.ప్రస్తుతం అన్ని చిన్న పొదుపు పథకాలో ఎస్‌సీఎస్‌ఎస్ సంవత్సరానికి అత్యధిక వడ్డీ రేటు 8.20% అందిస్తోంది. ఈ వడ్డీని త్రైమాసికానికి ఒకసారి ఏప్రిల్, జూలై, అక్టోబర్, జనవరి నెలల మొదటి పని దినాన నేరుగా పొదుపు ఖాతాలో జమ చేస్తారు. దీని వల్ల సీనియర్ సిటిజన్లు సౌకర్యంగా జీవించవచ్చు. అలాగే సీనియర్ సిటిజన్లకు ఎస్‌సీఎస్‌ఎస్ డిపాజిట్లపై వచ్చే వడ్డీ మొత్తం ఒక ఆర్థిక సంవత్సరంలో రూ. 50,000 కంటే ఎక్కువగా ఉంటే ఆదాయపు పన్ను చట్టం, 1961లోని సెక్షన్ 194ఏప్రకారం మూలం వద్ద పన్ను మినహాయింపు (టీడీఎస్) చేస్తారు. రూ.50,000 కంటే తక్కువ వడ్డీ సంపాదించే డిపాజిటర్లు/ఖాతాదారులు (సీనియర్ సిటిజన్లు) పైన పేర్కొన్న పరిమితి కంటే తక్కువ వడ్డీ పొందితే నివారించడానికి ఫారమ్ 15 జీ లేదా 15హెచ్ (సందర్భాన్ని బట్టి) బ్యాంకు/పోస్ట్ ఆఫీస్‌కు సమర్పించవచ్చు.ఆకర్షణీయమైన వడ్డీ రేటుతో పాటు పన్ను



ప్రయోజనం కాకుండా ఎస్‌సీఎస్‌ఎస్ ఖాతాదారులకు ఐదు సంవత్సరాల మెచ్యూరిటీ కాలానికి ముందు ఎప్పుడైనా ముందస్తుగా మూసివేసి ఉపసంహరించుకునే అవకాశాన్ని అందిస్తుంది. అయితే ఎస్‌సీఎస్‌ఎస్ ఖాతా నుంచి బహుళ ఉపసంహరణలు అనుమతించరు. ముందస్తుగా మూసివేయడానికి, ఉపసంహరించుకోవడానికి ఫారం-2ను పూరించి ఆధార్, పాన్, ఎస్‌సీఎస్‌ఎస్ పాస్‌బుక్ మొదలైన వాటితో మీరు ఖాతాను కలిగి ఉన్న బ్యాంకు లేదా పోస్టాఫీసుకు సమర్పించవచ్చు. అయితే ఎస్‌సీఎస్‌ఎస్ ఖాతాను ముందస్తుగా మూసివేసి, ఉపసంహరించుకునేటప్పుడు, జరిమానాకు సంబంధించిన షరతులను మీరు గుర్తుంచుకోవాలి.

**జరిమానా విషయంలో కీలక అంశాలు**

ఎస్‌సీఎస్‌ఎస్ ఖాతాను 1 సంవత్సరం ముందు మూసివేస్తే ఎటువంటి వడ్డీ చెల్లించరు. అలాగే డిపాజిట్‌పై ఏదైనా వడ్డీ చెల్లిస్తే అది అసలు మొత్తం నుంచి మినహాయించుకుని మిగిలిన సొమ్ము ఇస్తారు.ఎస్‌సీఎస్-ఎస్ ఖాతా తెరిచిన తేదీ నుండి 1 సంవత్సరం తర్వాత కానీ 2 సంవత్సరాల ముందు మూసివేస్తే 1.5 శాతానికి సమానమైన మొత్తం అసలు మొత్తం నుండి తీసివేస్తారు.ఎస్‌సీఎస్‌ఎస్ ఖాతా 2 సంవత్సరాల తర్వాత కానీ తెరిచిన తేదీ నుంచి 5 సంవత్స రాల ముందు మూసివేస్తే 1శాతానికి కు సమానమైన మొత్తం అసలు మొత్తం నుండి తీసివేస్తారు.ఎస్‌సీఎస్‌ఎస్ ఖాతా 5 సంవత్సరాల మెచ్యూరిటీ వ్యవధిని పూర్తి చేసి ఆపై ఖాతాను 3 సంవత్సరాల బ్లాక్‌కు పొడిగిస్తే పొడిగించిన ఎస్‌సీఎస్‌ఎస్ ఖాతాను ఖాతా పొడిగింపు తేదీ నుంచి ఒక సంవత్సరం గడువు ముగిసిన తర్వాత ఎటువంటి తగ్గింపు లేకుండా మూసివేయవచ్చు. ఎస్‌సీఎస్‌ఎస్ మీకు ముందస్తుగా మూసివేయడానికి, ఉపసంహరించుకోవడానికి వెసులుబాటును కల్పిస్తున్నప్పటికీ మీ ఆర్థిక శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని ఈ సదుపాయాన్ని వివేకవంతంగా ఉపయోగించాలని నిపుణులు సూచిస్తున్నారు.

## గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**-ఇంచార్జ్ ప్రిన్సిపాల్ టి.శ్రీలత**



**.మంథని మే 9 (నినాదం న్యూస్):** 2025- 26 విద్యా సంవత్సరానికి తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల (బాలికలు) లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇన్చార్జి ప్రిన్సిపాల్ టి. శ్రీలత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంథని పట్టణంలోని గిరిజన జూనియర్ కళాశాల (బాలికలు)లో ఎంపీసీ, బైపీసీ గ్రూపులలో మొదటి సంవత్సరానికి గిరిజన, గిరిజనేతర బాలికలు దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. స్పాట్ కౌన్సిలింగ్ ఈనెల 16న నిర్వహించడం జరుగుతుందని, పదవ తరగతి ఉత్తీర్ణులు అయిన బాలికలు అన్ని ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఒక సెట్ జిరాక్స్ తీసుకొని రాగలరని తెలిపారు. వివరాలకై 8333925362 ఫోన్ నెంబర్ కు సంప్రదించగలరని ఆమె అన్నారు.

## బడిబాట కార్యక్రమం




**.మంథని మే 9( నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మంథని పట్టణానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) సిబ్బంది బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు సుమలత, పాఠశాల సిబ్బంది ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలల ఉపయోగం గురించి వివరించారు. ప్రభుత్వ పాఠశాలలు కల్పించే వసతుల గురించి వారు అవగాహన చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు పోచయ్య, పిడి కొమురోజు శ్రీనివాస్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సజావుగా ధాన్యం కొనుగోలు

- అదనపు కలెక్టర్ డి.వేణు
- నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధరకు కొనుగోలు
- ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ



**.పెద్దపల్లి,మే09(నినాదం న్యూస్):** జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని,కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.శుక్రవారం అదనపు కలెక్టర్ డి.వేణు ఓదెల మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు వివరాలు, అందుబాటులో ఉన్న టార్ఫాలిన్ కవర్లు,గన్ని బ్యాగులు, కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు తరలింపు తదితర వివరాలను అదనపు కలెక్టర్ తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఓదెల మండలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలిస్తున్నామని,ప్రతిరోజు నాలుగు లారీల స్టాక్ మిల్లులకు పంపుతున్నామని,రవాణా నిమిత్తం లారీల కొరత ఎక్కడా లేదని అదనపు కలెక్టర్ తెలిపారు.రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని అన్నారు.కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం 17 తేమ శాతం రాగానే కాంటా వేసి మద్దతు ధరకు కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించాలని అన్నారు.ధాన్యానికి సంబంధించిన మద్దతు ధర,సన్న రకం ధాన్యానికి బోనస్ డబ్బులు రైతులకు సకాలంలో జమ అయ్యేలా చూడాలని అన్నారు. ధాన్యం రవాణా అంశంలో వాహనాల కొరత, హామాలీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రైతులకు అవసరమైన మేర టార్ఫాలిన్ కవర్లు సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ తనిఖీలలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల శాఖ,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ ఎత్తిపోతల పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల

- ఏడుపదుల వయసులో కూడా తగ్గని జోరు స్పీడు
- ద్విచక్ర వాహనంపై కలెక్టర్‌ను కూర్చోపెట్టుకొని

టన్నెల్ పనులు పరిశీలన



**దమ్మపేట, మే 9(నినాదం న్యూస్):** మండల పరిధిలోని గండగులపల్లి గ్రామంలో జరుగుతున్న సీతారామ ప్రాజెక్ట్ ఎత్తిపోతల పనులను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే ఆదినారాయణ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎత్తిపోతల పనులను త్వరితగతిన పూర్తిచేసి వ్యవసాయ సీజన్ కు నీరు అందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ములకలపల్లి మండలం మాదారం గ్రామంలో జరుగుతున్న లిఫ్ట్ ఇరిగేషన్ పనుల ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ క్రమంలోనే ప్యాకేజీ నైన్ కింద ఉన్నా అన్నపురెడ్డిపల్లి మండలం తొట్టి పంపు గ్రామంలో జరుగుతున్న సీతారామ లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్ట్ అభివృద్ధి పనుల ప్రగతిని కూడా సమీక్షించారు. ఇరిగేషన్ అధికారుల ద్వారా సమాచారాన్ని సేకరించి అనుకున్న సమయానికి రైతులకు మీరు అందించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

**ఏడుపదుల వయసులో అదే జోరు అదే స్పీడు**

అన్నపురెడ్డిపల్లి మండలం యాతాలకుంట గ్రామంలో సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా సొరంగా మార్గంలో రైతులకు నీళ్లు అందించే దిశగా ఏడుపదుల వయసులో కూడా యువకుడిలా కలెక్టర్ జీతేష్ వి పాటిల్ ను ద్విచక్ర వాహనం పై కూర్చోపెట్టుకొని సొరంగా మార్గంలో టన్నెల్ లోపలికి వెళ్లి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కూడా ద్విచక్ర వాహనంపై ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజ్మాయిల్ ఖాన్ ఎక్కించుకొని టన్నెల్ పనులు పరిశీలించారు. కార్యక్రమంలో వారి వెంట జిల్లా సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, కోయ్యల అచ్యుతరావు, కాసాని నాగ ప్రసాద్, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంటల మార్పిడితో అధిక లాభాలు

- కలెక్టర్ కుమార్ దీపక్



**.మంచిర్యాల ప్రతినిధి, మే 9(నినాదం న్యూస్ ):** రైతులు శాస్త్రీయ పంట సాగులే కాకుండా భూసారం సంరక్షించుకునే విధంగా వాణిజ్య, ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసి అధిక ఆదాయం పొందే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ అధికారి కల్పన, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అనిత, మ్యాట్రిక్స్ సి.ఈ.ఓ. ఉదయ్కుమార్ లతో కలిసి వ్యవసాయ డివిజనల్ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, మండలం వ్యవసాయ విస్తరణాధికారులు, ఉద్యానవన-పట్టు పరిశ్రమశాఖ అధికారులు, సూక్ష్మ నీటిపారుల శాఖ జిల్లా సమన్వయకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శాస్త్రీయ పంటలైన వరిధాన్యం వంటి పంటలను మార్పు లేకుండా సాగు చేయడం వలన భూసారం దెబ్బతింటుందని, పంట మార్పిడి విధానాన్ని అవలంభించడం వలన భూసారం పెంపొందించడంతో పాటు భూగర్భ జలాలను కాపాడుకోవచ్చని తెలిపారు. పప్పు ధాన్యాలు, మొక్కజొన్న, కూరగాయల సాగు, వాణిజ్య, ప్రత్యామ్నాయ పంటల సాగు ద్వారా అధిక దిగుబడితో ఆదాయం పొందడమే కాకుండా భూసారాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ప్రతి సంవత్సరం పంట సాగు ప్రారంభం ఆలస్యం కావడంతో అకాల వర్షాల కారణంగా నష్టం జరుగుతుందని, ముందస్తుగా పంట సాగు ప్రారంభించినట్లయితే ప్రకృతి వలన కలిగే నష్టాల నుండి బయట పడవచ్చని తెలిపారు. ఖరీఫ్లో సన్నరకం వడ్ల పంట సాగు చేసే విధంగా రైతులను ప్రోత్సహించాలని, రబీ సీజన్ లో పంట మార్పిడిని ప్రోత్సహించి అధిక ఆదాయం పొందేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారులు తమ పరిధిలో ఫెర్టిలైజర్, విత్తనాల నిల్వలను నిరంతరం పర్యవేక్షించాలని, ఆన్లైన్లో నమోదు చేసిన వివరాలు, ఆఫ్లైన్ నిల్వలను పరిశీలించాలని, మండలంలో కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వాణిజ్య, ప్రత్యామ్నాయ పంటల ద్వారా అధిక దిగుబడి సాధించి ఆదాయం పొందుతున్న రైతుల ద్వారా రైతువేదికలలో సమావేశాలు ఏర్పాటు చేసిన రైతులకు పంట సాగు మెళకువలు, దిగుబడి, మార్కెటింగ్, కనీస మద్దతు ధర ఇతర అంశాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. అటవీ జంతువుల నుండి పంట నష్టానికి అవకాశం ఉన్న ప్రాంతాలలో పామాయిల్ పంట సాగు చేసేలా రైతులకు వివరించాలని, గిరిజన ప్రాంతాలు, అటవీ, పోడు భూములలో వెదురు సాగు చేసేలా చర్యలు తీసుకోవాలని, మిగతా అనువైన ప్రాంతాలలో కూరగాయలు సాగు చేసేలా చూడాలని తెలిపారు. పప్పుధాన్యాలు పంట సాగులో దిగుబడి అంచనా వేసి అధిక మొత్తంలో ఉన్నట్లయితే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కనీస మద్దతు ధరతో కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అవకాశం ఉన్న రైతులు పామాయిల్ సాగు చేసే విధంగా ప్రోత్సహించాలని, ప్రతి రోజు పంట సాగు ప్రక్రియను పర్యవేక్షిస్తూ ప్రతి చర్యను ఆన్లైన్లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. పంట సాగులో సందేహాలు, అనుమానాలు ఉన్నా, క్షేత్రస్థాయిలో ఇబ్బందులు తలెత్తినా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### భారత ఆర్మీకి మద్దతుగా

## ఈజ్గాం శివమల్లన్న ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు





**.కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మే 09(నినాదం న్యూస్):**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోనీ కాగజ్నగర్ మండలం ఇస్గాం శివ మల్లన్న ఆలయంలో భారత ఆర్మీకి మద్దతుగా శుక్రవారం సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాదాయ మరియు ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం మధ్యాహ్నం భారత ఆర్మీకి సంఘీభావంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే స్వయంగా మృత్యుంజయ పఠనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో వ్యయ ప్రయాసాలకు ఓర్చి ఇండియన్ ఆర్మీ సరిహద్దులను కాపాడుతుందన్నారు. భారతీయులం దరూ వారికి కృతజ్ఞతా భావంతో ఉండాలని కోరారు. భగవంతుని కృప వలన పాకిస్తాన్ పై యుద్ధంలో భారతదేశం సంపూర్ణ విజయం సాధించేందుకు వారికి సంపూర్ణ శక్తిని దయచేయాలని ఆ భగవంతున్ని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, జిల్లా కోశాధికారి అరుణ్ లోయ, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అమిత్ బిశ్వాస్, శివ గౌడ్, పోలాడి హనుమంత్ రావు, చిలువేరు ప్రవీణ్, మాజీ ఎంపిటిసి బికాస్ ఘరమీ, రణ్వీర్ బిశ్వాస్, లోనారే రవీందర్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టిన వారసత్వ ఉద్యోగాలు పునరుద్ధరించిన టీబీజీకేఎస్

**-అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి**



**. మంచిర్యాల ప్రతినిధి, మే 9(నినాదం న్యూస్):** సింగరేణిలో పోగొట్టిన వారసత్వ ఉద్యోగాలు పునరుద్ధరించిన ఘనత టీబీజీకేఎస్ దక్కుతుందని యూనియన్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఎస్ఆర్పి 3, 3 ఏ గనిలో శ్రీరాంపూర్ ఏరియా బ్రాంచ్ ఉపాధ్యక్షులు పెట్టం లక్ష్మణ్ అధ్యక్షతన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ద్వారా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ సింగరేణిలో ఏ సంఘం సాధించలేనని హక్కులు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ద్వారా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి సహకారంతో యూనియన్ గౌరవాధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత గారి నాయకత్వంలో సాధించడం జరిగిందని తెలియజేసినారు. 20 సంవత్సరాల క్రితం జాతీయ సంఘాలతో పోగొట్టబడిన వారసత్వ ఉద్యోగాలను హైకోర్టు సుప్రీంకోర్టు కొట్టేసిన కారుణ్య నియామకాల పేరుతో తీసుకురావడం వలన 15,000 మంది యువ కార్మికులు సింగరేణిలో పనిచేస్తున్నారని ఎక్స్ టర్నల్ నోటిఫికేషన్ ద్వారా 5000 మంది వరకు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. కోల్ ఇండియాలో లేని ఎన్నో హక్కులు సాధించిన ఘనత యూనియన్ కు దక్కుతుందని పేర్కొన్నారు. మహిళలకు ఉద్యోగాలు కల్పించడం, ఉచిత ఏసి సౌకర్యాలు కల్పించడం ,10 లక్షల వరకు గృహ రుణం వడ్డీ రియంబర్స్మెంట్ తల్లిదండ్రులకు కార్పొరేట్ వైద్య సదుపాయం మరియు లాభాల వాటా 16% నుంచి 32% శాతం వరకు మొదలగు ఎన్నో హక్కులు సాధించామని తెలిపారు. ఈ నెల 20 న జరిగే ఒక రోజు టోకెన్ సమ్మెలో కార్మికులందరూ పాల్గొని సమ్మెను విజయవంతం చేసి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా చేయాలని కార్మికులను కోరారు. వివిధ యూనియన్ లో ఉన్న కార్మికులు 80 మంది టీబీజీకేఎస్ లో చేరగా వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ కేంద్ర ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, నాయకులు బండి రమేష్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలల పనితీరుపై అవగాహన



**.కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మే 09 (నినాదం న్యూస్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం పాఠశాలల పనితీరు, మౌలిక వసతులపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రతి శుక్రవారం విద్యార్థుల తల్లిదండ్రులకు నిర్వహించే సమావేశం లో భాగంగా శుక్రవారం ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సమావేశాలు నిర్వహించారు. బడిబాటలో భాగంగా ముందస్తుగా ప్రతి శు క్రవారం పేరెంట్స్ మీటింగ్ నిర్వహించి వారికి ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న మౌలిక వసతులు, విద్యార్థులకు బోధన విధానం, వివిధ కార్యక్రమాల పైన అవగాహన కల్పించారు. సమావేశం ఏర్పాటు చేసి, బడి బయట ఉన్న పిల్లలందరినీ పాఠశాలలో చేర్పించడానికి, తల్లిదండ్రులు బాధ్యత తీసుకునేందుకు వారిని ప్రేరేపించినట్లు ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ సంవత్సరం విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెంచేందుకు తల్లిదండ్రులు కృషి చేయాలని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల స్వయం సహాయక బృందాల మహిళలు, గ్రామ పెద్దలు, యువకులు, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు హాజరయ్యారు. కౌటాల మండలం ముత్తం పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించి టాపర్లుగా నిలిచిన సరిత, సుస్మిత, స్వాతి, రచిత్ లను, వారి తల్లిదండ్రులను మండల విద్యాధికారి జి. హనుమంతు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ధర్మయ్య, సునీల్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మౌనిక, పాల్గొన్నారు.

## బొల్లోనిపల్లి పొదుపు సంఘం రజతోత్సవ మహాసభ



**.భీమదేవరపల్లి మే 9 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లోని బొల్లోనిపల్లి శ్రీ రాజరాజేశ్వర పురుషుల పొదుపు సంఘం రజతోత్సవ మహాసభ శుక్రవారం రోజు సంఘ అధ్యక్షుడు భూక్య చంద్రు నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. పొదుపు సంఘం అకౌంటెంట్ ఎండి అంకుస్ వార్షిక నివేదికను చదివి సభ్యులకు వినిపించారు.సహ వికాస సౌజన్యంతో, ముల్కనూర్ సమితి సహకారంతో 2000 సంవత్సరంలో ప్రారంభమై నేడు 1 కోటి 44 లక్షల ఆస్తులతో ఈనాడు 25 సంవత్సరాల ఉత్సవం జరుపుకోవడం సభ్యుల సహకారంతోనే జరుగుతుందని అధ్యక్షుడు భూక్యచంద్ర నాయక్ అన్నారు. రాజరాజేశ్వర పురుషుల పొదుపు సంఘం రజతోత్సవ సభకు ముఖ్య అతిథులుగా హాజరైన సహవికాస ప్రతినిధి ఈశ్వర్, ముల్కనూర్ 2 సమితి అధ్యక్షులు గాజుల సతీష్, సమితి ఘనకులు గజ్జల రవీందర్ లు మాట్లాడుతూ సంగం ఎదిగిన తీరును గుర్తు చేస్తూ, సంఘం పాటించవలసిన నియమ నిబంధలు, కాలానుగుణంగా సంఘంలో తీసుకు రావాల్సిన మార్పులను గురించి వివరించారు. 25 సంవత్సరాల క్రితం వ్యవస్థాపక అధ్యక్షులు జక్కరాజు గోవిందరావు, గనకులు ఎం డి గోరెమియ లతో ప్రారంభమైంది. సంఘ స్థాపనకు నాటి ముల్కనూరు సమితి అధ్యక్షులు రాజిరెడ్డి కృషి చేసినట్టు గుర్తు చేసుకున్నారు. ఈ రజతోత్సవ మహాసభలో నాటి వ్యవస్థాపక అధ్యక్షులు గనకులు పాలకవర్గం సంగం ఈ స్థాయిలో ఎదగడానికి తోడ్పాటును అందించిన నాటి ప్రజా ప్రతినిధులు బొల్లోనిపల్లి మాజీ సర్పంచ్ గోనెల సంపత్, రాంనగర్ మాజీ సర్పంచ్ భూక్య కనకమ్మ-తావు నాయక్ లను శాలువాతో సంబంధించిన జరిగింది. అధ్యక్షులు చంద్రు నాయక్ పదవి కాలం ఈ మహాసభతో ముగియడంతో సభ పూర్తి అయిన వెంటనే నూతన అధ్యక్షులుగా పిట్టల ఐలయ్య, ఉపాధ్యక్షులుగా పొన్నం సమ్మయ్య ను ఎన్నుకున్నట్టు పాలకవర్గం తెలిపారు.

## వీరోచిత పోరాటం చేస్తున్న భారత జవానులకు మద్దతు పలుకుదాం

**-అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ పిలుపు**



**.వనపర్తి ప్రతినిధి, మే 9 (నినాదం న్యూస్) :** భారత దేశం పైకి దండేతిన పాకిస్తాన్ ముష్కరుల దాడులను విజ యవంతంగా తిప్పికొడుతున్న భారత జవానులకు మద్దతు పలుకుదామని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ అన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలో అఖిలపక్ష ఐక్యవేదిక నాయకుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం నేరుగా యుద్ధం చేయలేకపోయినా మన సైనికులకు వారి అవసరాల నిమిత్తం ఎన్డీఏఫ్ ఫండ్ ద్వారా ఎవరికి తోచిన విధంగా వారు డిడి ద్వారా సహాయం చేసి మన దేశభక్తిని నిరూపించుకుందామని అన్నారు. ఇది మన సైనికులకు సహకారం చేసేందుకు లభించిన సువర్ణ అవకాశమని, ఎన్నో సహాయాలు, దానాలు చేసే దానక ర్ణులు ఈ సహాయనిదికి పంపితే దేశానికి మేలు జరుగుతుందని చెప్పారు. మొదలు ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు తమ వేతనం ద్వారా పంపాలని, వ్యాపారస్తులు మిగతావారు తమకు తోచిన విధంగా పీఎం వెబ్సైట్లోని నేషనల్ డిఫెన్స్ ఫండ్ కు అకౌంట్ నెంబర్ 110 8423 9799 ఎస్బిఐ ఢిల్లీ బ్రాంచ్ కు పంపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, కొత్తగొల్ల శంకర్, గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, కురుమయ్య, కురుమూర్తి, రవి, శివకుమార్, మోహన్ తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ అభివృద్ధి పనులు కాంగ్రెస్ నేతలకు కనబడటంలేదా



**.మల్హార్ మే 09 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండల కేంద్రం గురువారం పెద్దతూండ్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో,మాట్లాడారు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఐదు సంవత్సరాలు ఎమ్మెల్యే గా మరియు జడ్పీ చైర్మన్ గా మండలంలో చేసిన అభివృద్ధి కండ్లకు కనబ డుత లేదా చేయలేదని ఆరోపించిన కాంగ్రెస్ నాయకుల వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.తమ నాయకుడు ఐదేళ్లలో ఖమ్మంపల్లి బ్రిడ్జి,భూపాలపల్లి రోడ్డు,శాత్రజ్ పల్లి, పెద్దతూండ్ల వాగులపై బ్రిడ్జిలు నిర్మాణం చేసినట్లుగా గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ మేనిపేస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.కిషన్ రావుపల్లి రోడ్డుకు అటవీశాఖ అనుమతులు తీసుకరాలేదనడం విచి త్రంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నారా రమేష్, మాజీ సర్పంచ్ విజ య. నాగేశ్వరావు,బీఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు గాధం సుధాకర్ జక్కుల లక్ష్మయ్య, బండారి సమ్మయ్య, తోట బాపు, బండారి శ్రీనివాస్, పర్సవేన సంపత్, పెండ్యాల రాజు, రఘువరన్ పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అల్పాహారం

**.నేరేడుచర్ల మే 09(నినాదం న్యూస్):** పీఎం శ్రీ జడ్.పి.హెచ్.ఎస్ నేరేడుచర్లలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిమ్మల పాండురంగారావు ఆర్థిక సహకారంతో శుక్రవారం అల్పాహార కార్యక్రమం నిర్వహిం చారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి మాట్లాడుతూ...ఈ వేసవి శిక్షణ శిబిరం విద్యార్థులకు శారీరకంగా,మానసికంగా వికాసం పొందే అరుదైన అవ కాశాన్ని కల్పిస్తోందన్నారు.జోన్ చైర్ పర్సన్ చల్లా ప్రభాకర్ రెడ్డి,డిస్ట్రిక్ చైర్ పర్సన్ బట్టు మధు,సత్యనారాయణ రెడ్డి,క్లబ్ ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం

## ఆర్డీవో శ్రీనివాసులు





**హుజూర్ నగర్ (గరిడేపల్లి) మే 9 (నినాదం న్యూస్) :** భూ సమస్యల పరిష్కారానికే భూభారతి చట్టం తీసుకొచ్చినట్లు ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు.రైతుల నుండి అర్జీలు స్వీకరిస్తున్న తీరును పరిశీలించారు. సదస్సులతో భేటీ అయ్యి, వారి సమస్యలను అడిగి తెలుసుకుని సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా భూభారతి విధివిధానాల గురించి, చట్టంలో పొందుపర్చిన అంశాలపై అవగాహన కల్పించారు. రెవెన్యూ అధికారులతో కూడిన బృందాలు అందుబాటులో ఉంటూ భూ సంబంధిత సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపిన మీదట నిర్ణీత గడువులోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు . ప్రస్తుతం సూర్యాపేట జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా గరిడేపల్లి మండలాన్ని ఎంపిక చేసిన నేపద్యంలో గురువారం మండలంలోని సర్వారం,పొనుగోడు గ్రామాలలో నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులను ఆయన పరిశీలించారు. రైతులు భూ సమస్యలపై ఆధారలతో సహా వివరిస్తూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు.పొనుగోడు లో 321, సర్వారం లో 120 రైతుల నుండి అర్జీలను స్వీకరించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, డిఏఓ రాజేందర్, తహసిల్దార్ బండ కవిత, డిప్యూటీ తాసిల్దార్ స్రవంతి, తబ్రేజ్, ఆర్ ఐ లు ప్రవీణ్, రాంబాబు, జాన్ కాన్ స్పెషల్ ఆఫీసర్ కొత్తపల్లి నాగరాజు, భీమపంగు సురేష్, గంగరాజు, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

## బీజేపీ జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ



**వనపర్తి ప్రతినిధి, మే 9 (నినాదం న్యూస్) :** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ అన్నారు. శుక్రవారం వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ అధ్వర్యంలో టౌన్ ఇన్చార్జి బి.శ్రీశైలం పర్యవేక్షణలో 4వ వార్డు పాత బజార్, కుమ్మరి వీధి, బాలనగర్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం విశ్వకర్మ ద్వారా కొంతమంది శిక్షణ తీసుకున్న వారికి లక్ష రూపాయల రుణం ఇవ్వకుండా బ్యాంకర్లు పెండింగులో పెట్టారని చెప్పారు. సంబంధిత అధికారులతో మాట్లాడి లోన్లు తొందరగా వచ్చే విధంగా కృషి చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. కాలనీలో చెత్తకుప్పలు, మురికి కాలువలు, దోమల బెడద నివారణ మందులను సకాలంలో వేయడం లేదని, అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సూగురు లక్ష్మి రాములు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు గోపీనాథ్ యాదవ్, వెంకటేష్ నాయుడు, సుబ్రహ్మణ్యం, బొడ్డుపల్లి కొండన్న, మురార్జీ నాయక్, సూర్యవంశం శ్రీను, నవీన్, ఉపేందర్ యాదవ్, శివ, నరేందర్, పవన్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# 'బీఆర్ఎస్ నాయకులు మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారు'

**మల్హార్ మే 9 (నినాదం న్యూస్) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండల కేంద్రం పెద్ద తుండ్ల టిఆర్ఎస్ నాయకులకు మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నట్టు ఉంది మీరు మీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఫారెస్ట్ క్లియరెన్స్ ఎందుకు ఇప్పియ్యలేదు అని చెప్పాము తప్ప మీరు ఏం చేయలేదు ఇది చేయలేదని మేము ఏనాడు కూడా చెప్పలేదు మా ప్రజా ప్రభుత్వంలో అనేకమంది పేద ప్రజానీకానికి ఈరోజు సన్న బియ్యం తింటుంటే ఓర్వలేక మీలాంటి దుర్మార్గమైన నీచమైన వ్యక్తిత్వ మనసులు మీరు ఏమి చేయలేదు మా ప్రభుత్వం అని మీరు పూటకో పార్టీ మారే మీ బతుకు తెరువు కోసం ఊసరవెల్లిల రంగులు మార్చే నీచమైన బుద్ధి గల మీరు మా పార్టీ గురించి మాట్లాడే వార మా ఈ ప్రజా ప్రభుత్వంలో అనేకమంది పేద ప్రజలకి అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీ అలాంటి కాంగ్రెస్ పార్టీని పట్టుకొని మీరు ఏమి చేయలేదు అని అంటే అసలు మీ జీవితాలే కాంగ్రెస్ లో మొదలైనయి మీరు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు అప్పుడు మినిస్టర్ గా ఉన్న శ్రీధర్ బాబు వర్కులు ఇస్తే చేసుకొని బ్రతికింది మీరు కాదా అసలు కాంగ్రెస్ పార్టీ మొట్టమొదటిగా ఈ పెద్ద తుండ్ల గ్రామపంచాయతీలో సర్పంచ్ గా ఒక బీసీ వ్యక్తిని చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది ఇది మరిచిపోయి మతి స్థిమితం కోల్పోయినట్టు మాట్లాడుతున్న మాజీ సర్పంచులకు మేము కాదు మెప్పులు పొందేది మీరు మీ ఉనికి ఏడ పోతుందో అని చిల్లర చిల్లరగా మాట్లాడుతున్నారు కానీ ఈ పెద్దతూండ్ల గ్రామ ప్రజలకు తెలుసు మేము కాంగ్రెస్ ప్రభుత్వంలో నలుగురు ఇండ్ల పేరుతోటి ఇల్లు కట్టుకున్న వారిమీ కాదు మిగులుగా ఉన్న గ్రామపంచాయతీ డబ్బులను వాడుకున్నోళ్ళము అంతకుమించి కాదు ప్రజలందరికి తెలుసు మీ స్థితి గతులు ఏంటో 16 నెలలు అవుతున్న మా ప్రజా ప్రభుత్వంలో జీవో తీసుకొచ్చి ఫారెస్ట్ క్లియరెన్స్ చేసిన ఘనత మా మంత్రి శ్రీధర్ బాబు గారిది కాంగ్రెస్ పార్టీది కానీ మీకు లాగా మేము చేసిన మని ఉనక దంచుడు మాటలు మాట్లాడే వారిమీ మేము కాదు ప్రజలు మాకు ఓట్లు వేసి గెలిపించారు మాకు చేయవలసిన బాధ్యత ఉన్నది మేము చేస్తాము కానీ అనవసరమైన మాటలు మాట్లాడుతూ మీరు ఏదో చేసిండ్లని అనవసరమైన మాటలు మాట్లాడుతూ ఫోటోలో ఫోజులు ఇచ్చే వారిని కాదు తస్మా జాగ్రత్త టీఆర్ఎస్ నాయకుల్లారా నాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు మీ వ్యక్తిగత లాభాల కోసం అప్పుడు పని చేసుకున్నారు మళ్ళీ టిఆర్ఎస్ ప్రభుత్వం రాగానే ఆ పార్టీ లోకి చేరి మీ సొంత లాభాల కోసమే మీరు బ్రతికినారు కానీ ఏనాడు మీరు ప్రజలకు చేసింది ఏమీ లేదు ఇది గమనించుకొని జాగ్రత్తగా మాట్లాడడం నేర్చుకుంటే మంచిదని టిఆర్ఎస్ పార్టీ వారికి హెచ్చరిస్తూ యొక్క ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది గ్రామ శాఖ అధ్యక్షులు జక్కుల వెంకట స్వామి గారి ఆధ్వర్యంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మంత్రి రాజసమయ్య రమణారెడ్డి సదయ్య పోలం రవి శేఖర్ వేణు సమ్మయ్య పింగిలి సారయ్య గోవర్ధన్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# సమాచారం దొరకలేదు..!

**సమాచార హక్కు చట్టం..**
**ఈ కార్యాలయానికి చుట్టమా..?**

**అధికారుల నిర్లక్ష్యం..**
**బోర్డు ఏర్పాటు చేయని వైనం**



**వనపర్తి ప్రతినిధి, మే 9 (నినాదం న్యూస్) :** ప్రభుత్వం నుండి అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేస్తున్న దాంట్లో ఖర్చు చేసిన నిధులు, మిగిలిన నిధులు, కాంట్రాక్టర్ల వివరాలు, నాణ్యత తదితర వివరాల్లో జవాబుదారీతనం, పారదర్శకత ఉండాలన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం సమాచార హక్కు చట్టం -2005 తీసుకొచ్చింది. ఈ వివరాలు ప్రజలు అడిగేందుకు ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజా సమాచార అధికారి, ప్రజా సహాయ సమాచార అధికారి, అప్పిలేట్ అధికారి పేర్లు, హోదా, సెల్ నెంబర్లతో కూడిన సహచట్టం బోర్డును ప్రజలకు కనపడే విధంగా ఏర్పాటు చేయాలనే నిబంధనలు ఉన్నాయి. కానీ వనపర్తి జిల్లా కేంద్రంలోని జెడ్పీ కార్యాలయం వెనక పంచాయతీరాజ్ పానగల్ సబ్ డివిజన్ కార్యాలయం ఉంది. ఈ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డును ఏర్పాటు చేయలేదు. ఈ కార్యాలయం నుండి ఖర్చు చేస్తున్న నిధుల వివరాలు తెలుసుకునేందుకు దరఖాస్తుదారులు ఎవరికి దరఖాస్తు చేయాలో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. ఈ కార్యాలయంలో జరిగే ప్రతి పని పారదర్శకంగా, జవాబు దారితనంగా ఉందో లేదో తెలుసుకునేందుకు ప్రజలకు హక్కు ఉంది. ఈ కార్యాలయంలో సమాచారం ఇచ్చే అధికారులు ఎవరో బోర్డును ఏర్పాటు చేస్తే ప్రజలు దరఖాస్తులు చేసుకునే వీలుంటుంది. కానీ ప్రభుత్వ నుండి ఈ సబ్ డివిజన్ కు నిధులు విడుదల, ఖర్చుల వివరాలు, నాణ్యత తదితర వివరాలు ప్రజలకు తెలవకూడదనే సహ చటం బోర్డు పెట్టలేదా..? లేక బోర్డు పెట్టకుంన్నా మమ్మల్ని ఎవరు అడగరనే ఉద్దేశమా.. అని పలువురు ప్రశ్నిస్తున్నారు. జిల్లా కేంద్రంలో అన్ని కార్యాలయాల మధ్య ఈ కార్యాలయం ఉన్న సహ చట్టం బోర్డు ఏర్పాటులో అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తుంది. ఈ కార్యాలయంలో సమాచార హక్కు చట్టాన్ని చుట్టంగా మార్చుకున్నారని విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి పంచాయతీరాజ్ పానగల్ సబ్ డివిజన్ కార్యాలయం బయట సమాచార హక్కు చట్టం బోర్డును ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

NINADAM CINEMA



# లక్కీ ఛాన్స్ కొట్టేసిన శ్రీలీల...



కిసిక్ అంటూ టీటౌన్‌లో కాదు బాలీవుడ్‌లోనూ క్రేజ్ తెచ్చుకుంది డ్యాన్సింగ్ క్వీన్ శ్రీలీల. ఒక్క పాటతో నార్త్ ఆడియన్స్‌ను ఫిదా చేసింది. అంతకు ముందు సుమారు డజన్ సినిమాలు చేసినా రాని ఐడెంటిటీ పుష్ప2 స్పెషల్ సాంగ్‌తో తెచ్చుకుంది. ఈ మధ్య కాలంలో సౌత్‌లో కాస్త క్లిక్ అయితే చాలు ఇక్కడి ముద్దుగుమ్మలకు నార్త్ వెంటనే రెడ్ కార్పెట్ వేస్తోంది. అలా శ్రీలీలకు ఛాన్స్ ఇచ్చింది. బాలీవుడ్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన నటిస్తోంది. దీనికి ఆషికి 3 అనే టైటిల్ పరిశీలనలో ఉంది. అనురాగ్ బసు దర్శకత్వంలో వస్తోన్న ఈ సినిమాని దీపావళికి రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమా రిజల్ట్ తేలకుండానే మరో ఛాన్స్ కొట్టేసిందట శ్రీలీల. యంగ్ హీరో సిద్దార్థ్ మల్హోత్రా సరసన జోడీ కడుతోంది. దర్శకుడు రాజ్ సాండియాలా నెక్ట్స్ ఫిల్మ్‌లో కమిటైనట్లు తెలుస్తోంది. ఆనంద్ ఎల్ రాయ్ సినిమాను నిర్మిస్తున్నట్లు- టాక్. త్వరలోనే ఈ ప్రాజెక్టు పట్టాలెక్కబోతుందని సమాచారం. బాలీవుడ్‌లో ఈ క్రేజీ ఆఫర్లు చూస్తుంటే మేడమ్ ఫేట్ ను వాళ్ళు ఏ మాత్రం పట్టించుకోనట్లే కనిపిస్తోంది. తెలుగులో ఇప్పటి వరకు తొమ్మిది సినిమాలు చేస్తే నాలుగు మాత్రమే సూపర్ హిట్స్. అందులో ఒకటి స్పెషల్ సాంగ్. మిగిలినవన్నీ ఫ్లాప్సే. అయినప్పటికీ ఇప్పటికీ ఆఫర్లు కొల్లగొడుతూనే ఉంది. మాస్ జాతర, లెనిన్ లైన్ లో ఉన్నాయి. చరణ్ పెద్దిలో స్పెషల్ సాంగ్ చేయబోతున్నట్లు టాక్. ఇవేకాదు తమిళంలో పరాశక్తితో ఎంట్రీ ఇవ్వబోతుంది. శ్రీ లీల కెరీర్ లో భయకంరమైన ఫ్లాప్స్ ఉన్నా బాలీవుడ్ పిలిచి మరి ఆఫర్స్ ఇస్తోంది.

# అట్లీ-బన్నీ మూవీలో మరో కొత్త పేరు

## శ్రీనిధిశెట్టి హీరోయిన్ అంటూ వార్తలు



తమిళ దర్శకుడు అట్లీతో అల్లు అర్జున్ 22వ చిత్రం లాక్ అయిన విషయం తెలిసిందే. సన్ పిక్చర్స్ నిర్మాణంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని, భారీ బడ్జెట్‌తో హై వీఎఫ్ఎక్స్ టెక్నాలజీని వాడుకుంటూ ఊహించని విధంగా తెరకెక్కించబోతున్నారు. అయితే ఇలాంటి సినిమాలో హీరోయిన్‌ని సెలక్ట్ చేయడం అంటే ఛాలెంజింగ్ అనే చెప్పాలి. అందుకే ఇప్పటి వరకు ఈ సినిమాలో ముగ్గురు హీరోయిన్లు ఉన్నారని ప్రచారం జరుగుతుంది. ఇందులో భాగంగా చాలా మంది బ్యూటీల పేర్లు తెరపైకి వచ్చాయి. దీపికా పదుకొనే, శ్రద్ధా కపూర్, జాన్వీ కపూర్, మృణాల్ ఠాకూర్, అనన్య పాండే, సమంత పేర్లు తెరపైకి రాగా. వీళ్లలో ముగ్గురు భామలు ఎవరు అవుతారన్నది ఆసక్తికరంగా మారింది. కానీ అందరూ ఎక్కువగా సామ్‌కే ఓటేశారు కానీ. తన 'శుభం' మూవీ ప్రమోషన్స్ దీని పై క్లారిటీ ఇచ్చింది. తాజాగా కన్నడ బ్యూటీ శ్రీనిధిశెట్టి పేరు తెరపైకి వస్తుంది. ఇందులో అల్లు అర్జుకి మెయిన్ లీడ్‌గా ఈ భామనే తీసుకుంటున్నారనే కొత్త వార్తలు వెలుగులోకి వచ్చాయి. అట్లీ రాసిన పాత్రకు శ్రీనిధి పర్ఫెక్ట్‌గా సెట్ అవుతుందని అందుకే తొలి అవకాశం ఆమెకే ఇస్తున్నట్లు కోలీవుడ్ టాక్. ఇక రీసెంట్ గా 'హిట్ 3'లో ఈ అమ్మడు యాక్టింగ్‌కు మంచి మార్కులు పడగా, గ్లామర్ పరంగా కూడా బాగానే ఆకట్టుకుంది. మరి బన్నీ మూవీలో ఈ శ్రీనిధి శెట్టి.. ఎంతవరకు నిజమో తెలియాల్సి ఉంది.

## థగ్‌లైఫ్ ఆడియో రిలీజ్ ప్రోగ్రాం రద్దు

కమల్‌హాసన్ హీరోగా మణిరత్నం దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'థగ్ లైఫ్' భారీ తారాగణంతో పాన్ ఇండియా స్థాయిలో సిద్ధమవుతోంది. జూన్‌లో సినిమా విడుదల కానున్న నేపథ్యంలో భారీస్థాయిలో ఆడియో విడుదల కార్యక్రమాన్ని నిర్వహించాలని టీమ్ భావించింది. ఈవెంట్ కోసం మే 16న ముహూర్తం కూడా ఫిక్స్ చేసింది. కానీ, ప్రస్తుతం దేశ సరిహద్దుల్లో పరిస్థితులను దృష్టిలో ఉంచుకున్న టీమ్ ఆడియో రిలీజ్‌ను క్యాన్సిల్ చేసింది. త్వరలోనే కొత్త ఆడియో రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామని తెలిపింది. దేశ సరిహద్దుల్లో ఏర్పడిన పరిస్థితుల రీత్యా 16న జరగనున్న 'థగ్ లైఫ్' ఆడియో రిలీజ్‌ను వాయిదా వేయాలని మేము భావిస్తున్నాం. మన మాతృభూమి పరిరక్షణలో సైనికులు ఎంతగానో పోరాడుతోన్న వేళ ఇది వేడుకలకు సమయం కాదనినమ్ముతున్నాం. సైనికులకు మా మద్దతు తెలియ జేస్తున్నాం. దేశ పౌరులుగా ఇది మా బాధ్యతని కమల్‌హాసన్ ప్రకటన విడుదల చేశారు. ఈవెంట్‌కు సంబంధించి కొత్త డేట్‌ను త్వరలోనే ప్రకటిస్తామని చెప్పారు.

# మా వారికి నేను హీరోయిన్ అని తెలీదు..!

## అసలు విషయం చెప్పిన నటి అమలాపాల్



కొంతమంది హీరోయిన్లు తక్కువ సినిమాలే చేసిన కూడా ప్రేక్షకుల్లో బాగా గుర్తుండి పోతారు. అందులో మలయాళం కుట్టి అమలాపాల్ ఒకరు. తెలుగులో అల్లు అర్జున్ తో 'ఇద్దరమ్మాయిలతో', రామ్‌చరణ్ 'నాయక్', నాగ చైతన్యతో 'బెజవాడ', నాని 'జెండాపై కపిరాజు' వంటి మంచి సినిమాలతో పేరు తెచ్చుకున్న ఈ అమ్మడు, ఎందుకనో ఆ తర్వాత సరైన అవకాశాలు లేక తెలుగుకు దూరమైంది. అప్పటివరకు డీసెంట్ చిత్రాలే చేసుకుంటూ వచ్చిన అమ్మడు ఆ తర్వాత తన స్టైల్‌ను పూర్తిగా మార్చేసి, బోల్డ్ సినిమాలు చేయడం ప్రారంభించింది. ఈ క్రమంలో 'ఆమె' అనే సినిమాలో నగ్నంగా కూడా నటించి అందరికీ షాక్ ఇచ్చింది. అదే వరుసలో వెబ్ సీరిస్‌లు చేస్తూ లిప్‌లాక్‌లతోనూ రెచ్చి పోయింది. ఇక కెరీర్ విషయం పక్కన పెడితే.. 2014లో తమిళ దర్శకుడు ఎల్. విజయ్‌ను ప్రేమించి వివాహం చేసుకున్న అమల పాల్ 2017లో విడాకులు తీసుకుని సింగిల్‌గానే ఉంది. తర్వాత చాలా కాలం ఒంటరిగా ఉన్న అమాలాపాల్ తన పుట్టినరోజు వేడుకలో, ఓ స్నేహితుడు ప్రఫోజ్ చేయగా ఆమె ఓకే చెబుతూ.. అతనిని ముద్దులతో ముంచేసింది. అది జరిగిన వారం రోజులలోపే వివాహం కూడా చేసుకుని ఒక్కటయ్యారు. వెంటనే గుడ్ న్యూస్ కూడా చెప్పిన ఈ అమ్మడు పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. అయితే తాజాగా ఒక అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న అమలాపాల్ తన భర్త కు సంబంధించిన విషయాలు మీడియాతో పంచుకుంది. ఆమె మాట్లాడుతూ.. ' మేము ఇద్దరం గోవాలో కలిశాం. జగత్ గుజరాతీ అయినప్పటికీ అక్కడే ఉంటున్నారు. నేను కేవలం కేరళకు చెందిన అమ్మాయినని మాత్రమే అని అతనికి చెప్పాను. అతను ఎక్కువగా దక్షిణాది సినిమాలు చూడడు. నేను నటినని కూడా అతనికి చెప్పలేదు. కేవలం నా వ్యక్తిగత ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను మాత్రమే అతనికి చూపించాను. నేను ప్రిగ్నెంట్ గా ఉన్న సమయంలో తనకు నేను హీరోయిన్ అని తెలిసింది. దీంతో నేను గర్భంతో ఇంట్లో ఉన్నప్పుడు, అతను ఒక్కొక్కటిగా నా సినిమాలు చూడటం ప్రారంభించాడు. అతనికి అవార్డుల కార్యక్రమాలు చూడటమంటే చాలా ఇష్టం. నేను అవార్డులు తీసుకోవడం, రెడ్ కార్పెట్‌పై నడవడం, స్టేజ్‌పై మాట్లాడటం చూసి చాలా ఆశ్చర్యపోయాడు' అంటూ చెప్పుకోచ్చింది అమలాపాల్.

# సరదా.. సరదాగా సాగిన ట్రయాంగిల్ లవ్ స్టోరీ.. సింగిల్

శ్రీవిష్ణు.. వరుస సినిమాలతో దూసుకెళ్తున్నాడు. గతేడాది ఓం భీమ్ బుష్, శ్వాగ్ చిత్రాలతో రెండు సూపర్ హిట్లను తన ఖాతాలో వేసుకున్న శ్రీవిష్ణు.. ఇప్పుడు సింగిల్' అంటూ ప్రేక్షకుల ముందకు వచ్చాడు. ఈ చిత్రంలో కేతిక శర్మ హీరోయిన్‌గా నటించగా, వెన్నెల కిషోర్ కీలక పాత్ర పోషించారు. అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మించిన ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ పాటలు సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి.దానికి తోడు ప్రమోషన్స్ కూడా గట్టిగా చేయడంతో 'సింగిల్'పై హైప్ క్రియేట్ అయింది. భారీ అంచనాల మధ్య శుక్రవారం ప్రేక్షకుల ముందకు వచ్చింది. ఇదొక ట్రయాంగిల్ లవ్‌స్టోరీ. విజయ్ ఓ బ్యాంక్‌లో పని చేస్తుంటాడు. 30 ఏళ్లు దాటినా సింగిల్‌గానే ఉంటాడు. తన జీవితంలోకి కూడా ఒక అమ్మాయి రావాలని ప్రతి రోజు ఆ దేవుడిని కోరుకుంటాడు. ఓ సారి మెట్రో ట్రైన్‌లో పూర్వ(కేతికా శర్మ)ను చూసి ప్రేమలో పడిపోతాడు. ఆమెను ఇంప్రెస్ చేయడానికి స్నేహితుడు అరవింద్(వెన్నెల కిశోర్)తో కలిసి రకరకాల ప్లాన్ వేస్తాడు. ఇదే సమయంలో విజయ్ లైఫ్‌లోకి హరిణి(ఇవానా) వస్తుంది. పూర్వని ప్రేమలో పడేయడానికి విజయ్ ఏంఏం పనులో చేస్తాడో.. హరిణి కూడా కూడా అలానే చేస్తుంది. అసలు హరిణి ఎవరు? విజయ్ ఛీ కొట్టినా అతని వెనకాలే ఎందుకు తిరిగింది? చివరకు విజయ్ ప్రేమను పూర్వ అంగీకరించిందా? లేదా హరిణి ప్రేమలో విజయ్ పడిపోయాడా? లేదంటే మళ్లీ విజయ్ సింగిల్‌గానే మిలిగిపోయాడా? అన్నదే కథ. హీరో ఒక హీరోయిన్‌ని ప్రేమించడం, మరో హీరోయిన్ అతన్ని ప్రేమించడం.. చివరకు ఈ విషయం ముగ్గురికి తెలిసి.. ఒకరు త్యాగం చేసి మరొకరు హీరోని పెళ్లి చేసుకోవడం.. ట్రయాంగిల్ లవ్‌స్టోరీలు అన్ని ఇలానే ఉంటాయి. దర్శకుడు కార్తీక్ రాజు రాసుకున్న స్టోరీ కూడా ఇలానే ఉంటుంది కానీ క్లైమాక్స్‌లో ఆయన ఇచ్చిన ట్విస్ట్ కొత్తగా ఉంటుంది. ముగింపు డిఫరెంట్‌గా ప్లాన్ చేశాడు. కథ పరంగా చూస్తే ఇదొక్కటే కొత్త పాయింట్. మిగతాదంతా రొటీన్, రెగ్యులర్ స్టోరీ. కానీ దర్శకుడు దానికి ఇచ్చిన ట్రీ-ట్‌మెంట్ , రాసుకున్న స్క్రీన్‌ప్లే సినిమాను కాపాడాయి. తెలిసిన కథే అయినా తెరపై శ్రీవిష్ణు వేసే పంచ్ డైలాగులకు, వెన్నెల కిశోర్ ఇచ్చే ఎక్స్‌ప్రెషన్స్ ఫుల్ ఎంటర్టైన్‌మెంట్‌ని అందిస్తాయి. ఎలాంటి సాగదీతలు లేకుండా సినిమా ప్రారంభంలోనే -ట్రైయాంగిల్ ప్రేమకథను మొదలు పెట్టాడు దర్శకుడు. పూర్వని పడేసేందుకు విజయ్ చేసే పనులన్నీ రొటీన్‌గానే ఉన్నా.. శ్రీవిష్ణు బాడీ లాంగ్వేజ్, వన్‌లైన్ పంచ్‌లు బాగా పెలడంతో బోర్ కొట్టదు. సెకండాఫ్‌లో కొన్ని సీన్లు సాగదీతగా అనిపిస్తాయి. అయితే మూర్తి(రాజేంద్ర ప్రసాద్) పాత్ర ఎంట్రీ తర్వాత కథనం కొంతమేర ఎమోషనల్‌గా సాగుతుంది. ఇక చివరి 20 నిమిషాలు డిఫరెంట్‌గా ప్లాన్ చేశాడు దర్శకుడు. ఓ యంగ్ హీరో తో పాటు- ఇద్దరు హీరోయిన్లు గెస్ట్ అప్పీయరెన్స్ ముగింపు మరింత కొత్తగా అనిపిస్తుంది. ముందుగా చెప్పినట్లు చెప్పుకోవడానికి పెద్ద కథ లేకపోయినా.. సినిమా చూస్తున్నంత సేపు నవ్వుతూనే ఉంటాం. ఎలాంటి అంచనాలు లేకుండా.. కొత్తదనం ఆశించకుండా సినిమాకు వెళితే మాత్రం కచ్చితంగా నచ్చుతుంది.



Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741